50
అర్థశతాబ్దం పూర్తిచేసుకుంది !
శతాబ్దం దిశగా పయనిస్తుంది !!
SRI VISWASANTHI
EDUCATIONAL INSTITUTIONS
SCHOOL & COLLEGE STATE CBSE

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

క్రమశిక్షణకి...
అంకితభావానికి...
నిరంతరకృషికి...
SRI VISWASANTHI
EDUCATIONAL INSTITUTIONS
SCHOOL & COLLEGE STATE CBSE

శనివారం | 22-2-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 325 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, బహుళపక్షం, తిథి: నవమి మ. 1.20 తదుపరి దశమి; నక్షత్రం: జ్యేష్ఠ సా. 5.40 తదుపరి మూల; వర్జ్యం: రా.2.01-3.41; దుర్ముహూర్తం: ఉ.6.41-8.14; అమృతఘడియలు: ఉ.8.13-9.56; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.41; సూర్యాస్తమయం: 6.15 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

అదే క్రమశిక్షణతో... అదే అంకితభావంతో... అదే నిరంతర కృషితో...

మరో యాభైయేళ్ల దిశగా... శ్రీవిశ్వశాంతి.

50 సంవత్సరాల శ్రీవిశ్వశాంతి సుదీర్ఘ ప్రయాణంలో... లక్షలాది మంది విద్యార్థులు మా వద్ద చదువుకుని...
వేలాది మంది విద్యార్థులు దేశ, విదేశాలలో స్థిరపడి, అత్యున్నత స్థాయిలో ఉండటం మా విద్యాసంస్థకు ఎంతో గర్వకారణం.



మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు
Founder & Managing Director

GOLDEN JUBILEE
50
SRI VISWASANTHI EDUCATIONAL INSTITUTIONS
EDUCATION - DISCIPLINE
ESTD : 1975. VUYYURU
SRI VISWASANTHI
EDUCATIONAL INSTITUTIONS
VUYYURU - Krishna Dt.



మాదల ప్రమీలారాణి
Founder

22-02-1975
నాడు శ్రీకారం
విద్యాసేవలో 50 వసంతాలు

22-02-2025
ఈనాడు స్వర్ణోత్సవం
విజయసాధనకు పునరంకితం

నాడు | మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు & మాదల ప్రమీలా రాణి గార్లు స్కూల్ స్థాపించాలి అనే సంకల్పానికి...
పేద, మధ్యతరగతి పిల్లలు కూడా ఉన్నతంగా ఎదగాలంటే... మంచి విద్యాబుద్ధులు నేర్పించాలి అనే ఆశయానికి...

ఈనాడు | గోల్డెన్ జూబ్లీ జరుపుకునే స్థాయికి...
గర్వకారణంగా నిలవడానికి...

గత 50 సంవత్సరములుగా మా పై... విద్యాసంస్థపై నమ్మకముంచి మమ్ములను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు... ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి... శ్రేయోభిలాషులకు & బంధుమిత్రులకు మా విద్యాసంస్థ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ...

designed by : Thilak - 984 836 3105

...The Best Residential Institution in India...

...Your Child's Bright Future Starts Here...



VUYYURU (Near Vijayawada), Krishna Dt., A.P, Cell : 994 898 4444, 913 331 8502, 924 745 6148, 991 277 5666, 833 300 0899.


SRI VISWASANTHI EDUCATIONAL INSTITUTIONS
EDUCATION - DISCIPLINE
ESTD : 1975. VUYYURU
విద్యారంగంలో అర్ధ శతాబ్దం ! విజయసాధనలో స్వర్ణోత్సవం !!
50 Golden Jubilee
ESTD : 1975
• LKG to Intermediate - State Syllabus • LKG to +1 & +2 CBSE Syllabus • Co-education • Residential School & College
SRI VISWASANTHI
EDUCATIONAL INSTITUTIONS
• Recognised by Govt. of A.P.
• Affiliated to B.I.E., A.P.
STATE & CBSE
• Affiliated to CBSE, Delhi.
LKG to 10th, Inter (MPC & BiPC)
LKG to X & XI, XII (PCM & PCB)
IIT & Medical Foundation from VI to X Classes
Dr. M. RAJASEKHAR
M.B.B.S., M.S. (Ortho)
Director
Dr. M. NEELIMA
M.B.B.S.,
Director
Dr. M. SURYASEKHAR
M.B.B.S., M.B.A.,
Chief Executive Director
M. SUSHMA
MSIS., M.B.A.,
Executive Director
Separate Sections & Hostel for...BOYS & GIRLS
A.C. CAMPUS
NCC "A" & "B" Certificates
VUYYURU (Near Vijayawada), Krishna Dt., ANDHRA PRADESH.
Cell : 994 898 4444, 913 331 8502, 924 745 6148, 991 277 5666, 833 300 0899.
Web Site : www.sriviswasanthischools.in
E - mail Id : director.sriviswasanthi@gmail.com
ADMISSIONS ARE IN PROGRESS
SINGLE CAMPUS with Limited Strength
పచ్చని చక్కటి గ్రామీణ వాతావరణంలో, 80 ఎకరాల స్థలములో, విశాలమైన భవనాలు, 20 ఎకరాల ఆటస్థలము, అత్యంత అర్హత, అనుభవము, అంకిత భావముగల అధ్యాపక బృందముతో ఎక్కడా బ్రాంచీలు లేకుండా, మేనేజ్‌మెంట్ 50 సం॥ల నుండి క్యాంపస్‌లోనే ఉంటూ... అతి సాధారణ విద్యార్థిని కూడా అసాధారణ విద్యార్థిగా తీర్చిదిద్దుతూ, రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో 50 సం॥లుగా అద్భుత ఫలితాలు సాధిస్తున్నది "శ్రీ విశ్వశాంతి"
శ్రీ విశ్వశాంతి రెసిడెన్షియల్ స్కూల్ - స్టేట్ సిలబస్
భవిష్యత్తులో ఎటువంటి పోటీ పరీక్షనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలనే లక్ష్యంతో...
6వ తరగతి నుండి 10వ తరగతి వరకు రెగ్యులర్ సిలబస్‌తోపాటు IIT & NEET Foundationలో...
Special Teachersచే Selected Studentsకి ప్రత్యేక శిక్షణ. ప్రతి విద్యార్థి మీద వ్యక్తిగత శ్రద్ధ.
♦ State Levelలో టాప్ ర్యాంక్స్ సాధిస్తున్న విద్యాసంస్థ శ్రీ విశ్వశాంతి.
శ్రీ విశ్వశాంతి CBSE రెసిడెన్షియల్ స్కూల్
LKG నుండి 10వ తరగతి వరకు ఆంధ్ర, తెలంగాణ నుండే కాకుండా భారతదేశములోని
16 రాష్ట్రాల నుండి విద్యార్థులు. రెగ్యులర్ CBSE సిలబస్‌తోపాటు 6th నుండి 10th వరకు
Selected Studentsకి IIT & NEET Foundationలో ప్రత్యేక టీచర్స్‌తో ప్రత్యేకశిక్షణ.
♦ All India Levelలో Top Ranks సాధిస్తున్న స్కూల్ "శ్రీ విశ్వశాంతి".
శ్రీ విశ్వశాంతి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
MPC, BiPCలలో IIT-JEE Main, Advanced, Eamcet, NEETలలో IPEతో పాటు అత్యంత
అనుభవముగల సూపర్ సీనియర్ లెక్చరర్స్‌చే Limited Studentsతో Personal Supervisionతో
ప్రత్యేక శిక్షణ ఇస్తూ... State Level & All India Levelలో టాప్ ర్యాంక్స్ సాధిస్తున్నాము.
♦ అత్యంత ప్రతిభగల విద్యార్థులకు ఇంటర్‌లో చేరుటకు మెరిట్ స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము.
శ్రీ విశ్వశాంతి CBSE సీనియర్ సెకండరీ రెసిడెన్షియల్ స్కూల్
XI & XII Classes (+1, +2) PCM, PCBలలో రెగ్యులర్ సిలబస్‌తోపాటు
Day 1 నుంచి IIT-JEE Main, Advanced & NEETలలో Super Senior Lecturersచే
ప్రత్యేక కోచింగ్ ఇస్తూ... All India Levelలో Top Ranks సాధిస్తున్నాము.
♦ CBSE +1లో చేరుటకు మెరిట్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ ఇస్తున్నాము.
నోట్: సొంత డైరీఫామ్ కలిగి విద్యార్థినీ విద్యార్థులకు పుష్టికరమైన ఆహారము అందిస్తూ, ఆరోగ్యము మీద ప్రత్యేక శ్రద్ధ. Sports, Games & Other Activitiesకు అత్యంత ప్రాధాన్యత. Karate, Yoga, Skating, Scouts, NCC, Cricket, Hand Ball, Basket Ball, Volley Ball, Ball Badminton, Kho-Kho, Kabaddi, Athletics etc... అధునాతన కంప్యూటర్ ల్యాబ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ ల్యాబ్స్, లైబ్రరీ కలిగియున్న సంస్థ.
మా విద్యార్థులు ఇప్పటివరకు స్టేట్‌లెవెల్‌లో, ఆల్ ఇండియా లెవెల్‌లో సాధించిన అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులు
STATE BOARD EXAM 10th CLASS TOPPERS
588 K. THYAGARAJA KASYAP SARMA
587 M. SHAMSHI BALA SATYA SARATH
587 B. VAMSI NAGA KRISHNA REDDY
STATE BOARD EXAM Sr. Inter M.P.C TOPPERS
988 PARUPUDI PARDHU SRI
988 CHAGANTI YASWITHA REDDY
988 MATURI MEENAMRUTHA
STATE BOARD EXAM Sr. Inter Bi.P.C TOPPERS
987 BOGGARAPU NAVYA SRI
986 V Y C SAI GUPTA
984 KAZA HIMAJA
STATE BOARD EXAM Jr. Inter M.P.C TOPPERS
466 CHAGANTI YASWITHA REDDY
465 AKUNURI YAMINI MUKUNDA
465 SURA HARSHA VARDHAN YADAV
465 RAYAVARAPU SAI NAGA ALEKHYA
465 PARUPUDI PARDHU SRI
465 MATURI MEENAMRUTHA
STATE BOARD EXAM Jr. Inter Bi.P.C TOPPERS
434 B. NAVYA SRI
432 P. ESHWAR REDDY
432 CHAVALA PRANITHA
A GOLDEN FEATHER IN OUR CAP
L S BHARATH REDDY
SECURED ALL INDIA 2nd RANK IN... IIT
ALL INDIA 2 RANK
CBSE BOARD 10th TOPPERS
ALL INDIA RANK 9 491 MUTTATH ASHISH SIMON
ALL INDIA RANK 10 490 MADALA SUHASINI
488 PRABHAT KUMAR
CBSE BOARD XIIth PCM TOPPERS
487 MADALA SUHASINI
481 MUTTATH ASHISH SIMON
480 M. BHAVYA SRI
CBSE BOARD XIIth PCB TOPPERS
478 INAPAKURTHI BHUMIKA
475 AKHIL M THOMAS
474 CH. DHANUSH PRASAD
ALL INDIA IIT - JEE MAIN TOPPERS
ALL INDIA RANK 8 99.93 T HARIKA
ALL INDIA RANK 9 99.92 S RAGHURAM REDDY
99.87 SYED ABDUL GAFOOR
99.75 B Y V SAI CHARAN
99.71 MADALA SUHASINI
99.68 S KESAV RADHA KRISHNA
99.54 MADASU AASHRITH SAI
99.43 BAPATLA RAMCHARAN
99.33 R G V AYYAPPA
నీట్‌కు హాజరైన 250 మంది విద్యార్థులలో 78 మంది విద్యార్థులు గవర్నమెంట్ మెడికల్ కాలేజీలలో ఉచిత సీట్లు సాధించారు.
designed by : Thilak - 984 836 3105

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

శనివారం | 22-2-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) :22 సంచిక (Issue) : 325 | Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | వరంగల్


498.. వరకట్నం సెక్షన్ మాత్రమే కాదు!

అన్ని రకాల వేధింపులకు వర్తిస్తుంది

భర్తపై క్రూరత్వ అభియోగాల నమోదుకు కట్నం డిమాండ్‌ను ప్రత్యేకంగా చేర్చక్కర్లేదు

సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

ఏపీ హైకోర్టు తీర్పు కొట్టివేత



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: భర్త, అత్తింటి వారి నుంచి వివాహితలకు రక్షణ ఛత్రంగా తీసుకువచ్చిన ఐపీసీ 'సెక్షన్ 498'లో అన్ని రకాల వేధింపులను ఇమిడ్చారని సుప్రీంకోర్టు పేర్కొంది. భర్తలపై క్రూరత్వ అభియోగాలు మోపడానికి 'వరకట్నం డిమాండ్' అవసరం లేదని పేర్కొంది. ఐపీసీ సెక్షన్ 498ఏ కింద వరకట్నం డిమాండ్ చేయడాన్ని

మిగతా 10వ పేజీలో...

పర్యాటకానికి అందం

మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ బ్రాండ్‌కు ఊతం





మే 7 నుంచి 31 వరకు హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా..

140 దేశాల నుంచి యువతులు.. 3వేల మీడియా ప్రతినిధులు

వారిని రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్తాం

ఇప్పటికే థీమ్ సిద్ధం.. దేశాలన్నీ రాష్ట్రం వైపు చూసేలా ప్రణాళిక

'ఆంధ్రజ్యోతి'తో పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): త్వరలో హైదరాబాద్ వేదికగా జరగనున్న మిస్ వరల్డ్ పోటీల ద్వారా తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవేదిక మీద చాటాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్నప్పుడు నిర్వాహక రాష్ట్రంవైపు సహజంగానే ప్రపంచ దేశాలన్నీ చూస్తాయి. దీన్నే అవకాశంగా మలచుకోవాలని తెలంగాణ సర్కారు భావిస్తోంది. విభిన్న రంగాల్లో తెలంగాణకు ఉన్న ప్రాముఖ్యాన్ని ప్రపంచం ముందు ఆవిష్కరించేందుకు, రాష్ట్ర పర్యాటక రంగానికి ఊపు తెచ్చేందుకు మిస్ వరల్డ్ పోటీలను ఉపయోగించుకోవాలని భావిస్తోంది.. మే 7 నుంచి 31 వరకు అంటే 28 రోజుల పాటు భాగ్యనగరంలో మిస్‌వరల్డ్ పోటీలు జరుగుతాయి. పోటీల్లో 140 దేశాల నుంచి సుందరీమణులు పాల్గొంటారు. వివిధ దేశాల నుంచి 3వేల మంది మీడియా ప్రతినిధులు పాల్గొంటారు. పోటీలు జరిగే రోజులు వినహా మిగతా రోజుల్లో పోటీదారులు సహా ఆయా దేశాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులను రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి చూపించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ మేరకు విభిన్న రంగాల్లో తెలంగాణకు ఉన్న ప్రాముఖ్యాన్ని

మిగతా 11వ పేజీలో...

నారాయణపేటలో జరిగిన ప్రజా పాలన ప్రగతి సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి; సభకు హాజరైన ప్రజానీకం





చంద్రబాబుతో పంచాయితీ
కేసీఆర్ వల్లే..

పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేయనందునే..

ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులు కనిపించడం లేదా?

స్థానిక ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళ్లున్న గ్రామాల్లో మేం పోటీ చేస్తాం

మీరు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించిన గ్రామాల్లోనే పోటీ చేస్తారా?

నారాయణపేట జిల్లాలో ప్రజాపాలన ప్రగతి సభలో సీఎం రేవంత్

అప్పక్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం భూమి పూజ

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

తొలుత జిల్లాకో పెట్రోల్ బంకు.. తర్వాత నియోజకవర్గానికొకటి..

మహిళా సంఘాలకు ఏడాదికి రెండు చీరలు: రేవంత్‌రెడ్డి

మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన నిర్వాకం వల్లే ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణకు పంచాయితీ వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తిచేసి ఉంటే ప్రస్తుతం చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదన్నారు. నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే.. నిధులు కేసీఆర్ తీసుకుపోయి పాలమూరుకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో జూరాల నుంచి రూ.16 వేల కోట్లతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును మంజూరు చేసి రూ.35 వేల కోట్లకు టెండర్లు పిలిస్తే.. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో శ్రీశైలం నుంచి తీసుకున్నారని, ఇప్పుడు అదే పాలమూరుకు శాపంగా మారిందని తెలిపారు. రూ.35 వేల కోట్ల ప్రాజెక్టును రూ.55 వేల కోట్లకు పెంచారని అన్నారు. పాలమూరుకు కేసీఆర్‌ను ఎంపీ చేయడం, గత ఎన్నికల్లో పాలమూరులో 13 సీట్లు గెలిపించడమే తాము చేసిన పాపమా? అని ప్రశ్నించారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, మెడికల్, పారా మెడికల్, నర్సింగ్ కాలేజీలకు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి సభలో సీఎం మాట్లాడుతూ.. పదేళ్ల అధికారంలో ఉండి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై, పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు

మిగతా 2వ పేజీలో...

నేడు బీసీ నేతలతో సీఎం రేవంత్ భేటీ

'స్థానికం'లో బీసీ కోటాపై చర్చ

ప్రజాభవన్‌లో సమావేశం

పాల్గొననున్న టీపీసీసీ చీఫ్

టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం వాయిదా

2



క్రమబద్ధీకరణ పేరుతో
కొత్త దుకాణం

50 వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ స్కెచ్

ఉచిత ఎల్ఆర్ఎస్ హామీ ఏమైంది?

3

కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకత

ముస్లింలతో కూడిన బీసీ బిల్లును కేంద్రానికి పంపిస్తే వెనక్కి పంపుతాం: బండి సంజయ్

కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే నిండా ముంచారు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాలా తీసింది

కేసీఆర్ దోపిడీ పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఎల్ఆర్ఎస్ ఫీజు నిర్ధారణ!



ప్రభుత్వ భూమి, జలవనరుల సమీపంలోనివి కాకుండా మిగిలిన దరఖాస్తులన్నింటికీ 'ఆటోమేటిక్ ఫీ జనరేషన్'

రుసుము సమాచారం నేరుగా దరఖాస్తుదారులకే!

ఒకట్రెండు రోజుల్లో అందుబాటులోకి ప్రత్యేక సాఫ్ట్‌వేర్

నేడు మార్గదర్శకాలు జారీ చేయనున్న సర్కారు

ఫీజు వసూళ్లపై సబ్‌రిజిస్ట్రార్లకు సర్క్యులర్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం) దరఖాస్తుల పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా మరింత సులభతర విధానాలను అమలు చేయడానికి సర్కారు సిద్ధమైంది. ఇప్పటికే దరఖాస్తుదారులకు ఊరట కల్పించేలా ఉత్తర్వులను సవరించి, ఫీజు రాయితీని ప్రకటించిన ప్రభుత్వం.. దరఖాస్తుల పరిశీలననూ సులభతరం చేసేందుకు సన్నద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ భూములు, జలవనరులకు ఆనుకొని ఉన్న సర్వే నంబర్లకు సంబంధించిన దరఖాస్తులను మినహాయించి.. మిగిలిన వాటన్నింటికీ ఒకేసారి రుసుమును నిర్ధారించనుంది. ఇందుకోసం ఒకట్రెండు రోజుల్లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది. దీనిపై మరింత స్పష్టత ఇస్తూ శనివారం మార్గదర్శకాలు విడుదల చేయనుంది. ఎల్ఆర్ఎస్‌పై కొన్ని సవరణలు చేస్తూ ప్రభుత్వం గురువారం రాత్రి ఉత్తర్వులిచ్చింది. వాటికి అనుబంధంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను సులభతరం చేస్తూ మార్గదర్శకాలను జారీ చేయనుంది. ముఖ్యంగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌కు 200 మీటర్ల దూరంలో ఉండే ప్లాట్ల విషయంలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మునిసిపల్ సంయుక్త విచారణ నుంచి మినహాయింపు ఇవ్వడం; ప్రభుత్వ భూములను ఆనుకొని లేని సర్వే నంబర్లలో వేసిన లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు పెట్టిన దరఖాస్తుల విషయంలో కూడా సంయుక్త విచారణ అవసరం లేకుండా మార్పులు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 25.68 లక్షల దరఖాస్తుల్లో జలవనరులు, ప్రభుత్వ భూముల సమీపంలో ఉండే వాటిని మినహాయించి మిగిలిన అన్ని

మిగతా 3వ పేజీలో...

హౌసింగ్ బోర్డు భూముల్లోనే టౌన్‌షిప్‌లు!

2

2వ దశలో భూ సేకరణ, నిర్మాణాలు

పీపీపీ విధానం లేదా రుణాల ద్వారా

వివిధ వర్గాల ప్రజలకు తక్కువ ధరల్లో ఇళ్లు ఇవ్వడమే లక్ష్యం



10

అదొక కిక్‌బ్యాక్ స్కీమ్!

నిధులను ఖర్చు పెట్టుకుంటారు.. వాటిని పంపినవారి లబ్ధికి పని చేస్తారు

భారత్‌కే ఆ నిధులు పోతున్నాయా?

యూఎస్ఎయిడ్ నిధులపై ట్రంప్ మళ్లీ ఫైర్

రాహుల్‌గాంధీ ఓ దేశద్రోహి: బీజేపీ

ఆ నిధులు బంగ్లాదేశ్‌కు వెళ్లాయి: కాంగ్రెస్



10

నన్ను తేలిగ్గా తీసుకోవద్దు

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే

మహాయుతిలో అంతర్యుద్ధం వార్తల నేపథ్యంలో సంచలన వ్యాఖ్య

సీఎం ఫడణవీస్‌తో అంతా బాగుంది అన్న మూడురోజులకే మాటల్లో మార్పు



10

కొవిడ్ తరహాలో కొత్త వైరస్!

గుర్తించిన చైనా శాస్త్రవేత్తలు

'హెచ్‌కేయూ5-కోవ్-2'గా నామకరణం

గబ్బిలాల ద్వారా వ్యాప్తి

మనుషులకు ప్రమాదం తక్కువే



బీటెక్.. హైటెక్!

'కోర్' ఇంజనీరింగ్ విద్యార్థులకు ఏఐ, డేటా సైన్స్ వంటి ఎమర్జింగ్ టెక్నాలజీ కోర్సులు

20 క్రెడిట్స్‌తో కొత్తగా మైనర్ డిగ్రీ, ఆనర్స్ డిగ్రీ

నాలుగేళ్ల 160 క్రెడిట్స్.. 3 ఏళ్లలోనే పూర్తి

7, 8 సెమిస్టర్లంతా ఫుల్‌టైం ఇంటర్న్‌షిప్‌కు చాన్స్

ఇకపై 2 ఇంటర్న్‌షిప్స్, 4 పారిశ్రామిక సందర్శనలు

'ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్'గా ఐటీ నిపుణులు

ప్రతీ విద్యార్థికి ఉద్యోగావకాశాలే లక్ష్యంగా ఇంజనీరింగ్ విద్యలో కీలక మార్పులు

నిపుణుల కమిటీ సిఫారసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకే పరిమితమైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి కోర్సులు.. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్ విద్యార్థులు కూడా చేయొచ్చు.. అలాగే సీఎస్ఈ విద్యార్థులూ ఇతర కోర్ ఇంజనీరింగ్ సబ్జెక్టులను ఎంచుకోవచ్చు.. నాలుగేళ్లలో పూర్తి చేయాల్సిన 160 క్రెడిట్స్ మూడేళ్లలోనే పూర్తి చేసేసి చివరి సంవత్సరం కాలేజీకి రాకుండా పూర్తిగా ఇంటర్న్‌షిప్ ఉద్యోగం చేసుకోవచ్చు. ఐటీ నిపుణులు కూడా

మిగతా 12వ పేజీలో...

రూ.3 వేల కోట్లతో..
ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు

సంక్షేమం కోసం ఎన్ని నిధులైనా వెచ్చిస్తాం

వివిధ సంక్షేమ శాఖల బడ్జెట్ ప్రతిపాదనల భేటీలో డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ యువతకు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రూ.3 వేల కోట్లతో స్వయం ఉపాధి పథకాలను అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల బడ్జెట్ ముందస్తు సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను భట్టి

మిగతా 2వ పేజీలో...



నీలోఫర్ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంకులో చోరీ దృశ్యం

బ్లడ్ బ్యాంకుల్లో దొంగలు!

- నీలోఫర్‌లో రక్తం బ్యాగుల చోరీ.. సిబ్బందే సూత్రధారులు
- సీసీ కెమెరాల్లో రికార్డు.. వెనకేసుకొస్తున్న ఉన్నతాధికారులు
- రాష్ట్రంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులపై పర్యవేక్షణ కరవు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లోని రక్త నిధి కేంద్రాలపై పర్యవేక్షణ కరువైంది. కొందరు సిబ్బంది.. యథేచ్ఛగా రక్తాన్ని అమ్మేసుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంకులో అర్ధరాత్రి వేళ అక్కడ పనిచేసే ఓ ఉద్యోగే బ్లడ్ బ్యాగులను దోపిడీ చేశారు. బాలింతలు, చిన్నారులకు అత్యవసర సమయంలో వినియోగించాల్సిన రక్తాన్ని ఇలా బయటకు పంపి.. సొమ్ము చేసుకుంటున్నారు. ఆ విషయం సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. ఆ ఫుటేజీ తాజాగా 'ఆంధ్రజ్యోతి' చేతికి చిక్కింది. అయితే, రక్తం ప్యాకెట్ల దొంగతనం ఇదే మొదటిసారి కాదని, బ్లడ్ బ్యాంకులో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని అక్కడి సిబ్బందే చెబుతున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా.. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కింది నుంచి పైస్థాయి వరకు ఎవరికి అందాల్సిన

మిగతా 11వ పేజీలో...

రాష్ట్రంలోని ముఖ్య ఆలయాలకు
ప్రత్యేక పాలకమండళ్లు

చట్ట సవరణకు న్యాయశాఖ ఆమోదం

రూ.100 కోట్లకుపైగా వార్షిక ఆదాయం ఉన్న ఆలయాలకు బోర్డుల ఏర్పాటు!



11

బాబుతో పంచాయితీ కేసీఆర్ వల్లే

(మొదటిపేజీ తరువాయి)

కోల్పోయి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు లేని దిక్కుమాలిన పార్టీని నడుపుతున్న కేసీఆర్ కళ్లకు పసిరికలు వచ్చాయని విమర్శించారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 12 నెలల్లోనే చేసిన అభివృద్ధి పనులు కనిపించడం లేదన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రూ.21 వేల కోట్ల రుణ మాఫీ.. ఇవన్నీ కనిపించడం లేదన్నారు.

ఆ గ్రామాల్లో పోటీ చేసే దమ్ముందా?

రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో.. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లోనే కాంగ్రెస్ అభ్యర్థులను పోటీలో ఉంచుతుందని, దమ్ముంటే బీఆర్ఎస్ కూడా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్న గ్రామాల్లోనే అభ్యర్థులను పోటీలో నిలపాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని తెలిపారు. కానీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి డబుల్ బెడ్‌రూంల పేరుతో ఆశ చూపి మోసం చేసిందని, ఇందుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 3500 ఇళ్ల చొప్పున మంజూరు చేసుకున్నామని, ఏటా ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు అందజేస్తామని చెప్పారు. అవసరమైతే నియోజకవర్గానికి 5వేల ఇళ్లు కేటాయిస్తామన్నారు. అభివృద్ధిపై చెబుతామంటే అసెంబ్లీకి రాని కేసీఆర్.. గట్టిగా కొడతానంటున్నారని, కానీ.. కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోవని సీఎం రేవంత్ హెచ్చరించారు. 'గట్టిగా కొట్టాలంటే ఫుల్ లేదా హాఫ్ కొట్టాలి' అని వ్యాఖ్యానించారు.



నారాయణపేట మండలం అప్పక్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న సీఎం



మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రులు పొంగులేటి, జూపల్లి, సీతక్క, ఎంపీ డీకే అరుణ తదితరులు

ఫామ్‌హౌస్‌లలో డ్రగ్స్ పార్టీలు నడుపుతున్న కేటీఆర్‌ను, ఢిల్లీలో లిక్కర్ దందా చేసి తెలంగాణ పరువు తీసిన కవితను, కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డ హరీశ్‌రావును గట్టిగా కొట్టాలని, అప్పుడైనా వారికి బుద్ధి వస్తుందని అన్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణానది ప్రవహిస్తున్నా ఇక్కడి ప్రజలకు కష్టాలు, వలసలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు ఆశీర్వదిస్తే పదేళ్లు సీఎంగా ఉండి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని విమర్శించారు. 70 ఏళ్ల తర్వాత ఈ ప్రాంత వ్యక్తిగా తనకు సీఎం పదవి వస్తే.. చేసే ప్రతి పనికీ కేసీఆర్ అడ్డుపడుతూ పాలమూరుపై పగ బట్టారని ఆరోపించారు. పరిశ్రమలు రాకుండా, ప్రాజెక్టులు కట్టకుండా అడ్డుపుల్లలు వేస్తున్నారన్నారు.

అప్పుడు తండ్రికి, తర్వాత కొడుక్కి సహకారం..

ఆనాడు వైఎస్ఆర్ ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడును 4వేల క్యూసెక్కుల నుంచి 40 వేల క్యూసెక్కులకు పెంచుతుంటే హరీశ్‌రావు మంత్రిగా ఉండి రాజశేఖర్‌రెడ్డికి ఊడిగం చేశారని, కృష్ణా జలాలను రాయలసీమకు తరలించడానికి కేసీఆర్ అనుమతించారని ఆరోపించారు. తర్వాత ఆయన కొడుకు జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అధికారిక ప్రగతి భవన్‌కు పిలిచి రాయలసీమ లిఫ్టునకు పథకం రచించింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడుకు హారతి పట్టించి, ముచ్చుమర్రి నిర్మిస్తే ఒక్కరోజు అడ్డుకోకుండా వీర తిలకం దిద్ది పంచభక్ష్యాలు పెట్టింది కేసీఆర్ అని ధ్వజమెత్తారు. తొందర్లోనే రాయలసీమ లిఫ్టు పూర్తయితే రోజుకు 10 టీఎంసీల చొప్పున నెలరోజుల్లోనే 300 టీఎంసీలు తరలించుకుపోయేందుకు పునాదులు వేసింది కేసీఆరేనన్నారు. దీని వల్ల పాలమూరు ఎడారిగా మారిందని, ఇక్కడి ప్రాజెక్టులను పడావు పెట్టి అన్యాయం చేశారని మండిపడ్డారు. లగచర్లలో పరిశ్రమలు పెడతామంటే కలెక్టర్‌ను చంపే ప్రయత్నం చేశారని తెలిపారు. పదేళ్లు తనపై కక్షతో నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టకుండా.. ఇప్పుడు తాము పనులు చేపడితే సర్వేను అడ్డుకుంటున్నారని, సొంత పేపర్‌లో, టీవీలో రాసుకుంటున్నారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షల కోట్లు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో పెట్టి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు ఇచ్చి కమీషన్లు మింగారని ఆరోపించారు. లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే కుప్పకూలిన దిక్కుమాలిన నిర్మాణం అదేనని అన్నారు.

పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధం..

కేసీఆర్ పదేళ్ల పాలనపై, నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనపై, ప్రజా ప్రభుత్వ 14 నెలల పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ సవాల్ విసిరారు. నల్లధనం తెస్తానని, ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, కానీ.. ఆయన దోస్తులు బ్యాంకులను రూ.16 లక్షల కోట్లకు కొల్లగొట్టి విదేశాలకు వెళ్లారని అన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రకటన ప్రకారం తెలంగాణలోనే కోటి ఉద్యోగాలు రావాలని, మరి ఎక్కడ వచ్చాయని ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెస్తే 16 నెలలు రైతులు ఢిల్లీని దిగ్బంధించడంతో జాతికి క్షమాపణ చెప్పుకోవాల్సి వచ్చిందన్నారు. వందేళ్ల నుంచి కులగణన జరగలేదని, తాను సీఎం అయ్యాక కులగణన చేసి ఎవరి వాటా ఎంతో తేల్చామని, 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ పీటముడిని పరిష్కరించామని చెప్పారు. కాగా, మెడికల్ కళాశాలకు దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతికుమారికి సూచించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలవుతోందని, చెప్పిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ నాలుగేళ్లే కాదు.. వచ్చే ఐదేళ్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. కులాల సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడానికి కులగణన చేశామన్నారు.



నారాయణపేటలో జరిగిన బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

ఎల్లమ్మను దర్శించుకున్న సీఎం

కొడంగల్: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని పోలెపల్లిలో ఎల్లమ్మ తల్లిని సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లి జాతర జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి శుక్రవారం నారాయణపేట పర్యటనకు వెళ్తూ అమ్మవారిని దర్శించుకొని, పట్టువస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, మల్టీ జోన్-2 ఐజీపీ సత్యనారాయణ, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ సత్యనారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తదితరులు సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి, సీతక్క, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, శ్రీహరి, వీర్లపల్లి శంకర్, వంశీకృష్ణ, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.



కొడంగల్ నియోజకవర్గం పోలెపల్లిలోని ఎల్లమ్మ తల్లికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

నేడు బీసీ నేతలతో సీఎం రేవంత్ భేటీ

స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పన కోసం బిల్లులను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం పార్టీ బీసీ నేతలతో సీఎం రేవంత్ భేటీ కానున్నారు. ఉదయం 11గంటలకు ప్రజాభవన్‌లో జరిగే సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తో పాటు బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నేతలు పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్‌ను 42శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం లభించాక 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చే కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం. కాగా, ఆదివారం జరగాల్సిన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడింది.

మహిళలతోనే ఆరోగ్య సమాజం

మహిళలతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పనిచేస్తోందని చెప్పారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ప్రారంభించిన అనంతరం మహిళలతో ముఖాముఖిలో సీఎం మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను పెట్టుకున్నామన్నారు. త్వరలో మొదటి దశలో జిల్లాకో పెట్రోల్ బంకు, తర్వాత నియోజకవర్గానికి ఒకటి నిర్మించాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక పావలా వడ్డీ, జీరో వడ్డీ రుణాలు, వ్యాపార నైపుణ్యాలు పెంపొందిస్తున్నామని చెప్పారు. గతంలో పెద్ద సంస్థలు బస్సులు కొని ఆర్టీసీకి కిరాయికి ఇచ్చేవని, ఇప్పుడు మహిళా సంఘాలు 600 బస్సులను ఆర్టీసీలో నడిపిస్తున్నాయని వెల్లడించారు. మహిళా సంఘాలకు ఏడాదికి రెండు నాణ్యమైన చీరలు రూ.వెయ్యి కోట్లతో అందిస్తామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు నిధులు ఇస్తానని, నిర్వహణ చూసుకోవాలని సూచించారు.

పదేళ్లలో కృష్ణా బేసిన్‌లో.. ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలే

- 100 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయాం
- కృష్ణా జలాల్లో వాటా సాధనలోనూ విఫలం
- కేసీఆర్, హరీశ్‌లే దీనికి కారణం: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పదేళ్లలో కృష్ణా బేసిన్‌లో ఒక్క ప్రాజెక్టును కూడా బీఆర్ఎస్ సర్కారు పూర్తి చేయలేదని, దీని వల్ల 100 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్టులను దక్షిణ తెలంగాణ కోల్పోయిందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. ప్రజలను తాకట్టుపెట్టి, రూ.1.81లక్షల కోట్ల అప్పులు తెచ్చినా.. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా సాధించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయమే చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో పని చేసిన మంత్రులు, నేతలకు కృష్ణా ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల నిర్లక్ష్యం ఫలితంగా ఏటా 100 టీఎంసీల నీటిని నిల్వ చేసే సామర్థ్యాన్ని దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులు కోల్పోయాయని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులే ఇందుకు కారణమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న మూడేళ్లలో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తుందని ఉత్తమ్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

పశువైద్య విశ్వవిద్యాలయ వీసీగా జ్ఞానప్రకాశ్

హైదరాబాద్, రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్(వీసీ)గా డాక్టర్ మంతని జ్ఞాన ప్రకాశ్ నియమితులయ్యారు ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సబ్యసాచి ఘోష్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీసీగా ప్రకాశ్ మూడేళ్ల పాటు కొనసాగనున్నారు.

డేటా ఇంజనీరింగ్‌లో 90 రోజుల ఉచిత శిక్షణ

- దరఖాస్తుకు మార్చి 1 దాకా చాన్స్: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ పట్టభద్రులకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), శ్రీ సత్యసాయి సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డేటా ఇంజనీర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఉచిత శిక్షణ ఇస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. డేటా ఇంజనీరింగ్ టూల్స్, క్లౌడ్ టెక్నాలజీస్, డేటా విజువలైజేషన్ తదితర అంశాలపై పట్టభద్రులకు 90రోజులపాటు శిక్షణ ఉంటుందని శుక్రవారం ఓ ప్రకటనలో చెప్పారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు నియామకాలు కల్పిస్తారని వివరించారు. 2021 నుంచి 2024 మధ్యలో బీఎస్సీ, ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ ఉత్తీర్ణులైన పట్టభద్రులు మార్చి1 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఆ ముగ్గురినీ 24 గంటల్లో రిలీవ్ చేయండి

- రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర హోం శాఖ ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను 24 గంటల్లోపు రిలీవ్ చేయాలని కేంద్ర హోంశాఖ తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వారిని వెంటనే ఏపీకి పంపించాలని స్పష్టం చేసింది. వీరిలో గతంలో రాష్ట్ర డీజీపీగా పనిచేసిన అంజనీకుమార్‌తోపాటు అభిలాష బిష్త్, అభిషేక్ మహంతి ఉన్నారు. వీరిని ఏపీ క్యాడర్‌కు కేటాయించగా.. తెలంగాణలో కొనసాగుతున్నారు. గతంలోనూ ఏపీ క్యాడర్‌కు చెంది తెలంగాణలో కొనసాగుతున్న ఐఏఎస్‌లు సొంత రాష్ట్రానికి వెళ్లిన విషయం తెలిసిందే. వీరిలో జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పనిచేసిన ఆమ్రపాలి, ఇతర అధికారులు ఉన్నారు.

3 వేల కోట్లతో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి

(మొదటిపేజీ తరువాయి)

సమీక్షించారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలకు ఎన్ని నిధులైనా వెచ్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేయలేదన్నారు. ఈ దృష్ట్యా కాంగ్రెస్ సర్కారు హయాంలో ఈ పథకాలను తేవాల్సి ఉందని.. వాటికి సంబంధించిన ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అద్దెలు, డైట్ చార్జీలను ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను అధికారులు ఆర్థికశాఖ నుంచి ఎప్పటికప్పుడు క్లియర్ చేయించుకోవాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలను మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ అధికారులు నిరంతరం తనిఖీ చేసేలా సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కేంద్ర పథకాల యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించి, నిధులు రాబట్టడంలో వేగం పెంచాలని పేర్కొన్నారు.



హెచ్‌యూజే డైరీ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

జర్నలిస్టులకు ఆరోగ్య, జీవిత బీమా: భట్టి

జర్నలిస్టులకు ఆరోగ్య బీమా కల్పించడంతోపాటు జీవిత బీమా కల్పించే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయిస్తామని చెప్పారు. జర్నలిస్టుల ఇండ్ల సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున.. దానిపై ఎలా ముందుకు వెళ్లాలన్నదీ ఆలోచిస్తున్నామని తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్‌యూజే)-2025 డైరీని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను యూనియన్ ప్రతినిధులు భట్టి దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని జర్నలిస్టులకు భట్టి హామీ ఇచ్చారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.అరుణ్, జగదీష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నేతలు దండా రామకృష్ణ తదితరులుపాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు భూముల్లోనే టౌన్‌షిప్‌లు!

- రెండో దశలో భూ సేకరణ చేపట్టి.. నిర్మాణాలు
- పీపీపీ విధానం లేదా రుణాలు తీసుకునే యోచన
- వివిధ వర్గాలకు తక్కువ ధరల్లో ఇళ్లు ఇవ్వడమే లక్ష్యం



హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): అల్పాదాయ, మధ్య తరగతి, అధిక ఆదాయం ఉన్న వర్గాల వారికీ అందుబాటు ధరల్లో ఉండేలా ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం నూతన పాలసీ తీసుకురావాలని భావిస్తున్న సర్కార్.. రూపకల్పన కోసం కంపెనీలను సైతం ఆహ్వానించింది. పాలసీ సిద్ధమైన తరువాత ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్)- రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) మధ్య శాటిలైట్ టౌన్ షిప్‌లు, కొత్త కాలనీలను నిర్మించనుంది. ఈ నిర్మాణాలకు ఎంత భూమి అవసరమవుతుంది? ఎన్ని నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది? అనే దానిపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆయా వర్గాల ఆదాయాలను బట్టి వారికి అందుబాటు ధరల్లో ఉండేలా ఇళ్లను నిర్మించాలని నిర్ణయించింది. అయితే, ఈ నిర్మాణాలను పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్‌షిప్ (పీపీపీ) చేపట్టాలా? లేక ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రుణాలు తీసుకుని నిర్మించాలా? లబ్ధిదారులను భాగస్వామ్యం చేయాలా? అనే అంశాలపై కసరత్తు జరుగుతోంది. అందుబాటులో ఉన్న స్థలాలను బట్టి కొన్ని చోట్ల అపార్ట్‌మెంట్లు, కొన్ని ప్రాంతాల్లో ఇళ్లను నిర్మించనున్నట్టు సమాచారం. తొలి దశలో హౌసింగ్ బోర్డు, దిల్ పరిధిలో ఉన్న భూముల్లో టౌన్‌షిప్‌లు, కాలనీలను ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిసింది. తద్వారా ఖర్చు తగ్గుతుందని, ఆయా వర్గాలకు తక్కువ ధరలో ఇళ్లను అందించే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు ప్రస్తుతం బోర్డు, దిల్ పరిధిలో ఎక్కడెక్కడ, ఏయే ప్రాంతాల్లో ఎన్ని ఎకరాల భూమి ఉంది? నిర్మాణాలకు అనువుగా ఉన్నాయా? లేదా? ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ఫ్యూచర్ సిటీకి దగ్గర్లో ఎన్ని ఎకరాల భూమి ఉంది? వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఇక, రెండో దశలో భూ సేకరణ చేసి నిర్మాణాలు చేపట్టనున్నట్టు తెలిసింది. అవసరమైన దాని కంటే అధికంగా భూములను సేకరించాలని, అక్కడ కొత్త గ్రామాలను సృష్టించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

బోర్డు కింద 598, దిల్ కింద 1821 ఎకరాలు

హౌసింగ్ బోర్డు, దిల్ పరిధిలో ఉన్న భూముల వివరాలను అధికారులు ప్రభుత్వానికి నివేదించనున్నారు. ప్రస్తుతం హౌసింగ్ బోర్డు పరిధిలో 598 ఎకరాలు, దిల్ పరిధిలో 1,821 ఎకరాల భూమి ఉంది. వీటిలో దిల్ పరిధిలోని వెయ్యి ఎకరాలకుపైగా భూమి ఆక్రమణల్లో ఉన్నట్టు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఇవి ఆకకుండా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కొత్వాలగూడ దగ్గర 215 ఎకరాలు, హయత్‌నగర్ మండలం కోహెడ దగ్గర 239 ఎకరాలు, మొయినాబాద్ సమీపంలోని అజీజ్‌నగర్ వద్ద 126ఎకరాలు, మహేశ్వరం, కొంగరకలాన్ దగ్గర 100 ఎకరాల చొప్పున భూములు ఉన్నాయి. ఇక, బోర్డు పరిధిలో హైదరాబాద్‌కు నాలుగు వైపులా భూములున్నాయి. వీటిలో ఓఆర్ఆర్ వైపు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల దగ్గర 70ఎకరాలు, వట్టినాగులపల్లిలో 56 ఎకరాలతోపాటు చాలా ప్రాంతాల్లో భూములున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలను చేపట్టేందుకు ఉన్న అవకాశాలపై పరిశీలిస్తున్నారు.

ఉమ్మడి ఏపీలో 81వేల ఇళ్ల నిర్మాణం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ వర్గాలకు ఇళ్ల నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి తెలంగాణ ఏర్పాటు వరకు 81,058 ఇళ్లు/ఫ్లాట్లను నిర్మించారు. వీటిలో అల్పాదాయ వర్గాల కోసమే 27,410, ఎంఐజీ కింద 15,072, హెచ్ఐజీ కింద 4,320 ఇళ్లు/ఫ్లాట్లను నిర్మించారు. ఇవి కాకుండా రాజీవ్ గృహకల్ప కింద కూడా ఎల్ఐజీ వర్గాల కోసం 27,652 ఇళ్లు/ఫ్లాట్లను నిర్మించారు. తెలంగాణ ఏర్పాటైన పదేళ్ల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఆయా వర్గాల కోసం ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టబోతుంది.

అవసరానికి తగిన విధంగా ఎరువుల సరఫరా

రైతులెవరూ ఆందోళన చెందొద్దు: తుమ్మల



హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతుల అవసరానికి తగిన విధంగానే ఎరువుల సరఫరా ఉందని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సచివాలయంలో యాసంగి సీజన్ ఎరువుల లభ్యత, సరఫరాపై శాఖ డైరెక్టర్ బి.గోపితో చర్చించారు. గడిచిన ఐదేండ్లలో 2022-23 యాసంగి సీజన్‌లో 9.80లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉందని, దానిని ప్రామాణికంగా తీసుకుని ఈ సీజన్‌లో అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేలా ప్రణాళిక సిద్ధం చేసినట్టు మంత్రికి ఈ సందర్భంగా డైరెక్టర్ తెలిపారు. గతేడాది అక్టోబరు 1 నుంచి ఇప్పటివరకు కేంద్రం నుంచి 6.73లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా అయిందని వివరించారు. ఈ ఫిబ్రవరి నెలలోనే 45వేల మెట్రిక్ టన్నులు తక్కువగా వచ్చిందన్నారు. అయినప్పటికీ ఎరువులను జాగ్రత్తగా సరఫరా చేస్తున్నామని వివరించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో రాష్ట్రానికి రావాల్సిన యూరియాను వెంటనే ఇతర కంపెనీల ద్వారా సరఫరా చేయడానికి కేంద్ర మంత్రికి లేఖ రాసినట్టు తెలిపారు. ఈ విషయమై ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు అవసరం మేరకే ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు.

లోకం తీరు



ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు నిర్ధారణ!

(మొదటి పేజీ తరువాయి)



దరఖాస్తులకు ఒకేసారి రుసుము ఖరారు చేసేలా 'ఆటో మేటిక్ ఫీ జనరేషన్' విధానాన్ని అందుబాటులోకి తెస్తున్నారు. రుసుమును నిర్ధారించి, నేరుగా దరఖాస్తుదారునికి సమాచారం పంపేలా సాఫ్ట్‌వేర్‌ను వినియోగించనున్నారు. రుసుము చెల్లించే సమయంలో అవసరమైన పత్రాలను పరిశీలించి, తదుపరి చర్యలు తీసుకునేలా మార్పులు చేశారు.

13,300 అనధికారిక లేఅవుట్లు

ఎల్‌ఆర్‌ఎస్ కోసం వచ్చిన దరఖాస్తుల్లో సుమారు 13,300 అనధికారిక లేఅవుట్లు ఉన్నాయని, వీటిలో 6 లక్షలకు పైగా అమ్ముడవని ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అనధికారిక ప్లాట్లు కలిగి, క్రమబద్ధీకరణకు వ్యక్తిగత దరఖాస్తులు పెట్టిన వారు కూడా లక్షల్లో ఉన్నారు. ఇక జగిత్యాల, అచ్చంపేట, నారాయణపేట, కొల్లాపూర్, కల్వకుర్తి, అనపర్తి, మంచిర్యాల, సిద్ధిపేట వంటి ప్రాంతాల్లో లేఅవుట్లు వేసినా 90 శాతం మంది ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు చేసుకోలేదని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇలా మారుమూల ప్రాంతాల్లోని లేఅవుట్లలో కొనుగోలు చేసిన వారు.. ఆ స్థలాన్ని ఒక పెట్టుబడిగా చూసుకుంటారని, వివిధ అవసరాల కోసం దాన్ని వినియోగించుకునేవారే ఎక్కువ మంది ఉన్నారని పురపాలక అధికారులు చెబుతున్నారు. రుసుములు చెల్లించి లేఅవుట్ క్రమబద్ధీకరణ పొందాలనే ఆలోచన చాలా మందికి ఉండదంటున్నారు. అవసరమైనప్పుడు ఫీజు చెల్లించవచ్చని లేదా అమ్మేస్తే కొనుక్కున్నవాళ్లు చూసుకుంటారన్న ఆలోచనతో ఎక్కువమంది ఉంటారని అంటున్నారు. కాగా, తాజా ఉత్తర్వుల నేపథ్యంలో రిజిస్ట్రేషన్లు పెరుగుతాయని, క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారులు స్పందిస్తారని ప్రభుత్వం ఆశిస్తోంది.

ఫీజు వసూళ్లపై సబ్‌రిజిస్ట్రార్లకు సర్క్యులర్

ప్రభుత్వం ఇచ్చిన జీవో 28 ద్వారా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులు నేరుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లి ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు, ఓపెన్ సైట్ ఫీజు రాయితీ ద్వారా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకునే వెసులుబాటు ఉంది. ఈ నేపథ్యంలో దరఖాస్తుల నుంచి ఎంత రుసుము వసూలు చేయాలి? ఏ ఫీజులో రాయితీ ఇవ్వాలి? వంటి అంశాలపై స్పష్టతనిస్తూ శనివారం ఎస్‌ఆర్‌వోలకు సర్క్యులర్ జారీ చేయనున్నట్లు తెలిసింది.

ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో కొత్త దుకాణం

50 వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ స్కెచ్.. ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ హామీ ఏమైంది?

- కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకత
- కేంద్ర బడ్జెట్‌పై చర్చకు సిద్ధమా?: బండి సంజయ్



పెద్దపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్‌ఆర్‌ఎస్) పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.50 వేల కోట్లు దండుకునేందుకు స్కెచ్ వేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఎల్‌ఆర్‌ఎస్ పేరిట పైసలు ఎవరూ చెల్లించొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని గత ఎన్నికల్లో హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు డబ్బులు ఎందుకు దండుకోవాలనుకుంటున్నారని నిలదీశారు. ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేయాల్సిందేనని, లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లికి వచ్చిన సందర్భంగా సంజయ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్, సీతక్క తదితరులు మాట్లాడిందేంటి?.. ఇప్పుడు చేస్తున్నదేంటి అని నిలదీశారు. ముస్లింలతో కూడిన బీసీ బిల్లును కేంద్రానికి పంపిస్తే.. తిరిగి వెనక్కి పంపుతామని, ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్ కోసం బిల్లు పంపితేనే మీరు, మేము కలిసి కేంద్రాన్ని ఒప్పిద్దాం అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 3.95 కోట్ల మందికి ఆధార్ కార్డులున్నాయని, మరో 20 నుంచి 25 లక్షల మందికి జారీ చేయాల్సి ఉందని తెలిపారు. అలాంటిది కులగణన సర్వేలో జనాభా 3.70 కోట్లకు ఎలా తగ్గిందని, ఇంకా 60 లక్షల మంది ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 14 నెలలైనా ఉద్యోగులకు పీఆర్‌సీ వేయలేదని, కేంద్ర ప్రభుత్వం ఐదు డీఏలు ఇస్తే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క డీఏ కూడా ఇవ్వలేదని విమర్శించారు. పదవీ విరమణ పొందిన వారికి డబ్బులు ఇచ్చేందుకు 15 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఉద్యోగులకు నెలకు రూ.1000 కోట్ల బిల్లులు ఇవ్వాల్సి ఉండగా.. ప్రభుత్వం రూ.300 కోట్లకు సీలింగ్ విధించిందని, మిగిలినవి ఎవరిస్తారని ప్రశ్నించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. నిరుద్యోగ భృతికి దిక్కే లేదని, ఒక్కో నిరుద్యోగికి రూ.56 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8,500 కోట్లు పెండింగులో ఉన్నాయని, 15% కమీషన్లు ఇస్తేనే ఆరోగ్యశ్రీ బిల్లులు ఇస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లపై కాంగ్రెస్ నేతలు బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ చేశారు.

ఎల్‌ఆర్‌ఎస్‌పై జీవో లోపభూయిష్టం: పాల్వాయి

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో లోపభూయిష్టంగా ఉందని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు ఆరోపించారు. ఇందిరమ్మ పాలన అంటే అక్రమ లేఅవుట్‌లను సక్రమం చేయడమేనా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. శుక్రవారం హరీశ్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించి గతంలో కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన జీవోను తీవ్రంగా విమర్శించిన కాంగ్రెస్ నాయకులు.. ఇప్పుడు అంతకంటే దారుణంగా అక్రమార్కులకు కొమ్ముగాస్తున్నారని మండిపడ్డారు. నో ఎల్‌ఆర్‌ఎస్, నో బీఆర్‌ఎస్ అని నాడు కాంగ్రెస్ నాయకులు అన్నారని.. ఇప్పుడు రాష్ట్ర ప్రజలు నో ఎల్‌ఆర్‌ఎస్, నో కాంగ్రెస్ అంటున్నారన్నారు. అడ్డగోలు వసూళ్ల కోసమే తాజా జీవో అని హరీశ్ ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోపైనే సుప్రీంకోర్టులో కేసు నడుస్తోందని, కొత్త జీవో సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమన్నారు.

రేవంత్ మాటలు కోటలు దాటుతున్నాయి

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసింది
- కేసీఆర్ దోపిడీ పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన
- తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి: కిషన్‌రెడ్డి



మెదక్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయని, ఆచరణలో మాత్రం కాలు కదలడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం మెదక్‌లో బీజేపీ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు కొమురయ్య, అంజిరెడ్డిలకు మద్దతుగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లేస్తే.. ప్రజల ఆశలను అడియాశలు చేశారని, నిండా ముంచారని విమర్శించారు. రాష్ట్ర మంత్రుల్లో సఖ్యతే లేదన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోపిడీ చేస్తే.. దానిని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఆరోపించారు. నాడు కేసీఆర్ రూ.9 లక్షల కోట్ల అప్పు చేస్తే.. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వ ఆస్తులను అమ్మడానికి యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. 14 నెలల రేవంత్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అనేక హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్.. తెలంగాణ ప్రజలను దగా చేసిందని మండిపడ్డారు. రైతులకు సహకారం అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ బెనిఫిట్స్ చెల్లించడం లేదని ఆక్షేపించారు. తెలంగాణలో మంచి పాలనకు డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కొత్త ఒరవడి సృష్టిస్తామని ఆయన చెప్పారు. మెదక్ ఎంపీ రఘునందన్ మాట్లాడుతూ.. కొన్ని ఉమ్మడి జిల్లాలలో పార్లమెంట్ సభ్యులంతా బీజేపీకి చెందిన వారే ప్రాతినిధ్యం వహిస్తున్నందున ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు చాలా సులువని చెప్పారు. ప్రతీ బూత్ పరిధిలో 25 మంది పార్టీ శ్రేణులు ఓటర్లను ఎంపిక చేసి ఓట్లు వేయించాలని ఆయన సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, హనుమకొండ
నం.బి2/142/2025 సంక్షిప్త టెండరు ప్రకటన తేది: 21.02.2025
హనుమకొండ జిల్లాలో MPTCs మరియు ZPTCs సాధారణ ఎన్నికలు-2025తో సంబంధం కలిగిన బ్యాలట్ పేపర్ల ప్రింటింగ్ కొరకు స్థానిక ప్రింటింగ్ ప్రెస్ అనుభవం కలిగిన మరియు అధీకృత యజమానుల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి. 1. టెండరు ప్రకటన: 22.02.2025, 2. టెండరు దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేది: 25.02.2025. 3. టెండరు షెడ్యూల్ల జారీ: 28.02.2025 నుండి. 4. సీల్డ్ టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది: 03.03.2025న సా.5.00 గం.వరకు. 5. టెండర్లు తెరచుట: 04.03.2025న మ.3.00 గం.లకు. తదుపరి వివరాల కొరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయమును పని వేళల్లో సంప్రదించగలరు.
సం/- అడిషనల్ కలెక్టర్ & చైర్మన్, D.P.C., హనుమకొండ.
DIPR RO.No.10510-PP/CL/ADVT/1/2024-25, Dt: 21.02.2025

అటవీ భూముల వ్యవహారంలో

భూపాలపల్లి మాజీ కలెక్టర్‌పై చర్యలేవీ?

- సుప్రీంకోర్టు ఆదేశించినా ప్రారంభం కాని విచారణ
- గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన ఆ ఐఏఎస్‌కు.. కాంగ్రెస్ సర్కార్‌లోనూ కీలక పోస్టు
- అధికార దన్నుతో విచారణను అడ్డుకుంటున్నట్టు ఆరోపణలు



అటవీ శాఖకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భూమి



అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

భూపాలపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): అటవీ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయాలని ప్రయత్నించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ కలెక్టర్ భవేశ్ మిశ్రాపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? సుప్రీంకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు విచారణ ప్రారంభించడం లేదు? ఈ విషయంలో అన్నీ అనుమానాలే తలెత్తుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి.. వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ఆయన.. గత ఏడాది బదిలీ అయ్యారు. అదే అధికారి రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న ఓ మంత్రి శాఖలో పోస్టింగ్ దక్కించుకొని మళ్లీ చక్రం తిప్పుతున్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొంపల్లి శివారు సర్వే నెం.171లో రిజర్వ్ ఫారెస్టుకు చెందిన 777.24 ఎకరాల భూమి ఉండగా.. ఇందులో దాదాపు రూ.400 కోట్ల విలువైన 106.34 ఎకరాల భూమి అటవీ శాఖ, ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదంలో ఉంది. దీనిపై ఎప్పటి నుంచో సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. కేసు విచారణలో ఉండగానే అప్పటి కలెక్టర్ భవేశ్‌మిశ్రా ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా అఫిడవిట్ ఇచ్చారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక కోరడంతో సీఎస్ శాంతికుమారి.. భవేశ్‌మిశ్రా ఇచ్చిన అఫిడవిట్‌ను వెనక్కి తీసుకున్నారు. దీంతో 106.34 ఎకరాల భూమి అటవీశాఖకు చెందినదే అని సుప్రీంకోర్టు గత ఏడాది ఏప్రిల్ 18వ తేదీన తీర్పు వెలువరించింది. సదరు కలెక్టర్‌తో పాటు అప్పుడు భూపాలపల్లి ఆర్డీవోగా పనిచేసిన శ్రీనివాస్, సర్వే ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ ఏడీ సుదర్శన్, భూపాలపల్లి తహసీల్దార్‌గా పనిచేసిన ఇక్బాల్ కూడా భూ వ్యవహారంలో పాత్రధారులుగా ఉన్నారు. వీరందరికీ సుప్రీంకోర్టు తలో రూ.5లక్షల చొప్పున జరిమానా విధించింది. ప్రైవేట్ వ్యక్తుల నుంచి భవేశ్‌మిశ్రాకు పెద్దమొత్తంలో లబ్ధి చేకూరినట్లు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. మంజూర్‌నగర్‌లోని గోరంట్ల కుంట శిఖం సర్వే నెం.209లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా ఆయన చూసీచూడనట్లు వ్యవహరించినట్లూ ఆరోపణలున్నాయి. శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు అనుమతి ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులు కోరినప్పటికీ.. భవేశ్ మిశ్రా పట్టించుకోకపోడంతో.. అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. ఆ కేసు విచారణలో ఉంది. డీఎంఎఫ్‌టీ నిధులనూ భవేశ్‌మిశ్రా దుర్వినియోగం చేసినట్లు ఇటీవల హత్యకు గురైన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి దాఖలు చేసిన ఆర్టీఐ ద్వారా తేటతెల్లం అయ్యింది. గత ప్రభుత్వ హయాంలో మండలి చీఫ్ విప్ సహకారంతో చక్రం తిప్పిన భవేశ్ మిశ్రా.. ఇప్పటి ప్రభుత్వంలోనూ ముఖ్యమైన శాఖలో విధులు నిర్వర్తిస్తూ.. అధికారాన్ని ఉపయోగించి తనపై విచారణ జరగకుండా చూసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా విచారణకు ఆదేశించాలన్న వాదనలు వినిపిస్తున్నాయి.

సీఎం దృష్టికి తీసుకువెళ్తా..

అటవీ భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేలా వ్యవహరించిన అధికారులపై విచారణ వ్యవహారాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తా. ఇప్పటికే ఈ భూముల వ్యవహారం సీఎం దృష్టిలో ఉంది. విచారణ వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన్ను కోరతా.

- గండ్ర సత్యనారాయణరావు, భూపాలపల్లి ఎమ్మెల్యే



పదో తరగతి విద్యార్థులను చితకబాదిన సీనియర్లు

- రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో ఘటన



గాయాలైనవిద్యార్థి

చొప్పదండి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాలలో గురువారం రాత్రి విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. పదో తరగతి విద్యార్థులపై ఇంటర్మీడియట్ విద్యార్థులు దాడి చేసి గాయపరిచారు. విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి కొంతమంది ఇంటర్ విద్యార్థులు నలుగురు పదో తరగతి విద్యార్థులపై దాడి చేసి గాయపరిచారు. కర్రలతో దాడి చేయడంతో పదో తరగతి విద్యార్థుల కాళ్లకు, వీపుపై గాయాలు అయ్యాయి. ఒక విద్యార్థి కంటికి గాయం అయ్యింది. దీంతో పదో తరగతి విద్యార్థులు రాత్రి డ్యూటీలో ఉన్న ఇన్‌స్ట్రక్టర్లకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినందుకు మరోసారి దాడి చేయడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించారు. ఉపాధ్యాయులు గాయపడ్డ విద్యార్థులను రాత్రి కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. గాయపడ్డ విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం పాఠశాలకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. తమ పిల్లలపై దాడికి పాల్పడ్డ విద్యార్థులను సస్పెండ్ చేయాలన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు జరుగకుండా చూస్తామని, దాడికి పాల్పడ్డ విద్యార్థులపై చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ తెలుపగా.. అదే విషయాన్ని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. అనంతరం ఆందోళన విరమించారు. దాడులకు పాల్పడవద్దని, భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఎస్‌ఐ అనూష విద్యార్థులకు కౌన్సెలింగ్ చేశారు.

ఖమ్మంలో ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న డేగల యోగ నందిని(16) అదే కళాశాల హాస్టల్ గదిలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఆమెది ఏపీలోని అల్లూరిసీతారామరాజు జిల్లా యటపాక మండలం చింతలగూడెం. రోజూలాగే ఉదయం 5.30 గంటలకు జరిగే తరగతులకు శుక్రవారం హాజరైన నందిని వ్యక్తిగత అవసరం నిమిత్తం హాస్టల్‌లోని తన గదికి వెళ్లి తిరిగి రాలేదు. ఆ తర్వాత ఆమెతోపాటు హాస్టల్ గదిలో ఉండే తోటి విద్యార్థినులు రాగా గదిలో ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకున్న నందిని కనిపించింది. విద్యార్థినులు వెంటనే కళాశాల సిబ్బందికి సమాచారమివ్వగా వారు నగరంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు ఆమెను పరిశీలించి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. ఈ విషయాన్ని కళాశాల యాజమాన్యం విద్యార్థిని తల్లిదండ్రులకు తెలియజేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు ఆస్పత్రి, కళాశాల వద్ద ఆందోళనకు దిగారు.

ఏపీకే లింక్ పంపి..

రూ. 7.4 లక్షలు స్వాహా

- మహిళా ఉద్యోగికి సైబర్ నేరగాళ్ల టోపీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): బ్యాంకు పేరుతో ఏపీకే ఫైల్ లింకు పంపిన సైబర్ నేరగాళ్లు.. నగరానికి చెందిన మహిళ బ్యాంకు ఖాతా నుంచి రూ.7.44 లక్షలు కొట్టేశారు. బాధితురాలు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఓ ఉద్యోగినికి(34) నాలుగు రోజుల క్రితం ఇండస్ ఇండ్ బ్యాంకు పేరుతో ఒక మెసేజ్ లింకు వచ్చింది. తనకు ఆ బ్యాంకులో ఖాతా ఉండటంతో బ్యాంకు అధికారులు పంపించి ఉంటారని భావించిన బాధితురాలు దాన్ని ఓపెన్ చేసింది. అందులో బ్యాంకు ఖాతా, వ్యక్తిగత వివరాలు నమోదు చేయాలని ఉండటంతో వాటిని నమోదు చేయలేదు. రెండు రోజులకు ఖాతా నుంచి డబ్బులు డెబిట్ అవుతున్నట్లు మెసేజ్‌లు వచ్చాయి. సేవింగ్స్‌తో పాటు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లు సైతం డెబిట్ అయ్యాయి. దీంతో బాధితురాలు వెంటనే బ్యాంకు అధికారులను సంప్రదించి అకౌంట్‌ను బ్లాక్ చేయించింది. సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

చిరుతపులి దాడిలో

రెండు దూడల మృతి

- నిజామాబాద్ జిల్లాలో ఘటన

నవీపేట, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లాలో చిరుతపులి దాడిలో రెండు దూడలు మృత్యువాత పడ్డాయి. నవీపేట మండలంలోని అబ్బాపూర్(ఎం) గ్రామానికి చెందిన బెల్లి అబ్బయ్య అనే రైతు తన ఇంటి సమీపంలో ఉన్న పశువుల కొట్టంలో మూడు ఆవులు, రెండు ఎద్దులతో పాటు రెండు దూడలను కట్టివేశాడు. గురువారం అర్ధరాత్రి సమీపంలోని గుట్ట ప్రాంతం నుంచి ఓ చిరుతపులి వచ్చి రెండు దూడలపై దాడి చేసి చంపేసింది. శుక్రవారం సంఘటనా స్థలాన్ని నిజామాబాద్ నార్త్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా సంజయ్ గౌడ్ మాట్లాడుతూ.. చిరుత పులిని బంధించడానికి త్వరలో బోను ఏర్పాటు చేస్తామని తెలిపారు.



ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

ఢిల్లీలో కొత్త ఆరంభం

ముడుసార్లు కౌన్సిలర్‌గా పనిచేసి, తొలిసారి ఎమ్మెల్యే అయిన ఒక మహిళ నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించడం విశేషమే. దేశరాజధాని నగరాన్ని స్వాధీనం చేసుకోవడానికి ఓ యుద్ధమే చేసిన భారతీయ జనతాపార్టీ, ఆ విలువైన స్థానాన్ని రాజకీయాల్లో కాకలు తేరిన పురుష పుంగవులకు కాకుండా అక్షరాలు దిద్దుతున్న రేఖాగుప్తాకు అప్పగించడం విచిత్రమే. ముఖ్యమంత్రుల ఎంపికలో కొత్తదనాన్ని చూపుతూ వస్తున్న బీజేపీ, ఆప్ అధినేతనే ఓడించిన మాజీ ముఖ్యమంత్రి తనయుడిని సైతం పక్కనబెట్టింది. ముమ్మారు నెగ్గిన వ్యక్తిని స్పీకర్ పదవిలో కూచోబెట్టింది. బీజేపీకి ఉన్న పద్నాలుగుమంది ముఖ్యమంత్రుల్లో ఏకైక మహిళ రేఖ. పరివార్ మూలాలతో ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకురాలిగా ఎదిగివచ్చిన ఆమె సమర్థత విషయంలో అనుమానాలు లేకున్నా పాలనానుభవం లేనిమాట నిజం.

ఢిల్లీ ఓటర్లలో మహిళలు ఎక్కువ, బీజేపీ ఓటర్లలోనూ పైచేయి వారిదే కనుక రేఖను సీఎం చేశారని ఓ విశ్లేషణ. ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉన్న వ్యాపారవర్గాన్ని సంతృప్తిపరచే ఉద్దేశమూ ఉన్నదట. ఇప్పటివరకూ ఉన్న ఏకైక మహిళా ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి అన్నివిధాలా పోటీపెట్టడాని కేనని కొందరంటారు. మహిళా ఓటుబ్యాంకును బీజేపీ నమ్ముకుందని, పలు పథకాలు, హామీలతో దానిని విస్తరించుకున్నదని కొందరు గుర్తుచేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీవాసులకు పరిచయం ఉన్న, పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోటీచేసిన నాయకులకంటే, పెద్దగా ప్రచారంలో లేని, చెడ్డపేరుకు అవకాశమేలేని ఓ కొత్తమొఖం ఉత్తమమని పార్టీ పెద్దలు అనుకొని వుంటారు. ఒక మహిళ ఉన్నతస్థానంలోకి వస్తే దానికదే చర్చనీయాంశం కనుక, రేఖ రాకమీద మరికొంతకాలం విశ్లేషణలు సాగవచ్చు. అన్ని సామాజికవర్గాలకు సముచిత ప్రాతినిధ్యంతో మంత్రివర్గం ఏర్పాటు, ఆయుష్మాన్ భారత్‌లోకి ఢిల్లీని తీసుకురావడం ఇత్యాది నిర్ణయాలతో రేఖ పాలన మొదలైంది.

ఆప్ సుదీర్ఘపాలనమీద విరక్తిచెందారో, ఆ పార్టీ ఉన్నంతకాలం బీజేపీతో నిత్యఘర్షణలవల్ల తమకు అన్యాయం జరుగుతుందనుకున్నారో తెలియదు కానీ ఊహించనంత ఘనంగా బీజేపీకి ఢిల్లీ ప్రజలు అధికారం కట్టబెట్టారు. కేజ్రీవాల్ నిర్ణయాలకు లెఫ్టినెంట్ గవర్నర్ మోకాలడ్డటం, సీఎంగా ఉంటూ కూడా ఈయన దీక్షలు, ధర్నాలు చేయడం, ఎల్‌జీ అధికారాలు, పరిధులు, పరిమితులమీద న్యాయస్థానాల్లో సుదీర్ఘపోరాటాలు సాగడం ఢిల్లీ వాసులకు విరక్తి కలిగించివుంటాయి. సుప్రీంకోర్టు పలుమార్లు జోక్యం చేసుకున్నా, ఇద్దరి మధ్యా హద్దులు గీసినా తెగని ఆ పంచాయితీ చూసి డబుల్ ఇంజన్ సర్కార్ పరిష్కారమని అనుకొని ఉంటారు. ఇకపై ఏ సమస్యా ఉండదు. ఎవరి అధికారాలు ఏమిటో ఎవరూ చెప్పనక్కరలేదు, ఒకరిమీద ఒకరు దుమ్మెత్తిపోసుకోవడాలు ఉండవు. ఎవరిమాట వినాలో, ఎవరి ఆదేశాలు బేఖాతరు చేయాలో తెలియని గందరగోళస్థితి అధికారులకు సైతం ఉండదు. పాలనకూ, ప్రభుత్వానికి సంబంధించి కిందనుంచి పై వరకూ సమస్త వ్యవస్థలూ బీజేపీ చేతుల్లోకి వచ్చేసినందున ఏలుబడి సవ్యంగా, నల్లేరుమీద నడకవుతుందని ఆశించాలి. అధిష్ఠానం ఆశీస్సులు దండిగా ఉన్న కొత్త ముఖ్యమంత్రి వారి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటూ రాజ్యం చేయవచ్చు. తమపార్టీ ప్రభుత్వాలే ఉన్న హర్యానా, యూపీల సహాయసహకారాలను పొందవచ్చు. కేజ్రీవాల్‌ను కూల్చడం ఇప్పుడు కాకుంటే ఇప్పట్లో కాదన్నరీతిలో బీజేపీ ఎన్నికల యుద్ధం చేసింది. ఆయనను అవినీతిపరుడిగా చిత్రించేందుకు వ్యవస్థలన్నింటినీ దింపి, జైలుకు సైతం పంపింది. మోదీ పరిభాషలో చెప్పాలంటే మిగతా పార్టీల కంటే ఎక్కువగా రేవడీలను ప్రకటించి, రెండున్నర దశాబ్దాల తరువాత రాజ్యాన్ని గెలుచుకుంది. ఆప్ ఆరంభించిన పథకాలన్నింటినీ ఏ లోటుపాట్లు లేకుండా కొనసాగించడంతో పాటు, భారీ నగదు బదిలీలతో సహా, అన్ని ఎన్నికల హామీలను అమలు చేయడం కొత్త ప్రభుత్వం విధి. వాయు, జల కాలుష్యాలతోనూ, ట్రాఫిక్ సమస్యలతోనూ సతమతమవుతున్న ఢిల్లీవాసులను నిర్దిష్టమైన ప్రణాళికలతో ఒడ్డునపడవేయడం కొత్తప్రభుత్వం విధి. సభలో మూడింట రెండువంతుల సంఖ్యాబలం ఉన్న కొత్తముఖ్యమంత్రి ఢిల్లీని ఎక్కడికో తీసుకుపోతాననీ, ఏదేదో చేసేస్తాననీ చెప్పడం వల్ల ప్రయోజనం లేదు. వీధిపోరాటాల్లో ఆరితేరిన ఆప్ ప్రభుత్వాన్ని కనిబెడుతూనే ఉంటుందని, ప్రశ్నిస్తూనే ఉంటుందని రేఖాగుప్తా గుర్తుపెట్టుకోవాలి.

పేదలు లేనేలేరా నిర్మలమ్మా?!

ఒక ప్రభుత్వం యథోచితంగా ఇచ్చే హామీలను నేను సాధారణంగా సంశయిస్తాను; చేసిన వాగ్దానాలను అమలుపరిచేందుకు, అంతిమంగా అవి ఎలాంటి ఫలితాలనిచ్చాయో పార్లమెంటుకు నివేదించేందుకు ఒక నిర్దిష్ట గడువును సూచిస్తూ ఇచ్చే హామీలకు మాత్రమే నేను ప్రాధాన్యమిస్తాను. నరేంద్ర మోదీ, ఆయన ప్రభుత్వం 2014 నుంచి ఇచ్చిన హామీలలో మచ్చుకు కొన్నిటిని పేర్కొంటాను. ఇవేవీ నిర్దేశిత లక్ష్యాల పరిపూర్తితో ప్రజల శ్రేయస్సుకు దోహదం చేసినవి కావని మరి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇవిగో ఆ హామీలు: 2022 సంవత్సరం నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ రెట్టింపు అయి 5 ట్రిలియన్ డాలర్ల విలువ సంతరించుకుంటుంది: మోదీ (సెప్టెంబర్ 20, 2014); 2022లో దేశంలోని ప్రతి గృహానికి ప్రతి రోజూ రేయింబవళ్లు పూర్తిగా విద్యుత్ సరఫరా జరుగుతుంది : మోదీ (సెప్టెంబర్ 4, 2015); 2022 నాటికి ప్రతి భారతీయుడికీ గృహవసతి సమకూరుతుంది: మోదీ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఉటంకింపు); 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది: మోదీ (జూన్ 20, 2018); 2022లోగా ఇండియా బుల్లెట్ ట్రైన్‌లు ఒక వాస్తవంగా ప్రజలకు సేవలు అందిస్తాయి: (ఒమాన్‌లో ప్రవాస భారతీయుల సమావేశంలో మోదీ ఉవాచ). ఇంతకూ 2022 మన జీవన గమనంలో గడిచిపోయిన సంవత్సరమా లేక రాబోయే సంవత్సరమా?



▪ పి. చిదంబరం

'పళని' పలుకు

2025–26 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌లో 7 పథకాలు, 8 లక్ష్యసాధన సంఘాలు (మిషన్స్), 4 నిధులు (ఫండ్స్)తో సహా అనేక హామీలు ఉన్నాయి. అయితే ఈ పథకాలు, లక్ష్య సాధన సంఘాలలో చాలా వాటికి డబ్బు కేటాయించనే లేదు. సహజంగానే బడ్జెట్‌పై చర్చలో బడ్జెట్‌లో అంకెల గురించి పలువురు ఎంపీలు గౌరవనీయ ఆర్థికమంత్రిని ప్రశ్నించారు. బడ్జెట్ అనేది డబ్బు గురించి కదా. కేటాయించిన డబ్బు, ఖర్చు చేసిన డబ్బును సమగ్ర అంకెలలో తెలుపుతారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు రూ.1,00,000 కోట్ల మేరకు తాను తగ్గించిన మొత్తంలో సంపన్నుల (వార్షికాదాయం రూ.1 కోటికి పైగా ఉన్నవారు)కు, మహా సంపన్నుల (వార్షికాదాయం రూ.100 కోట్లు ఉన్నవారు)కు, కుబేర సమానుల (వార్షికాదాయం రూ.500 కోట్లు ఉన్నవారు)కు ఇచ్చిన పన్ను మినహాయింపులు కూడా ఉన్నాయని ఆర్థికమంత్రి అంగీకరించారు. అయినా తాను ధనవంతులకు చాలా స్వల్పస్థాయిలో మాత్రమే పన్ను మినహాయింపు నిచ్చానని ఆమె వివరించారు! 'రూ.1 కోటి నుంచి రూ.500 కోట్ల దాకా వార్షికాదాయం ఉన్నవారు పన్ను తగ్గింపునకు అసలు ఎలా అర్హులు అవుతారు అన్న ప్రశ్నకు ఆర్థికమంత్రి సమాధానమివ్వలేదు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ప్రతి నిర్ణయంలోనూ సమానహక్కు, నైతికత (ఈక్విటీ, మొరాలిటీ) సూత్రం అంతర్భూతంగా ఉంటుంది. మోదీ ప్రభుత్వం ఈ సూత్రాన్ని చాలా కాలం క్రితమే త్యజించింది. ఆర్థికమంత్రి 'పన్ను మినహాయింపుల' నివ్వడంలో తమ నాయకుడిని అనుసరించారు.



రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చకు ఆర్థికమంత్రి సమాధానంలో పెరుగుతున్న నిరుద్యోగిత లేదా కుదించుకుపోతున్న వస్తూత్పత్తి రంగం గురించి ఒక్కమాట లేదు. దేశ జనాభాలో ఆర్థికంగా దిగువన ఉన్న 50 శాతం మంది గురించి ప్రస్తావించనే లేదు. యుఎన్‌డిపి ప్రకారం దేశంలోని పేదలలో నిరుపేదలు అయిన 21 కోట్ల మంది గురించి ఆమె పూర్తిగా విస్మరించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దృష్టిలో మన దేశంలో పేదలు లేనే లేరు!

మూలధన వ్యయాలలో 'కోత'లను వివరించడంలో కూడా ఆర్థికమంత్రి అదే పద్ధతిని అనుసరించారు. 2024–25లో కేంద్ర ప్రభుత్వ మూలధనవ్యయంలో రూ.92,682 కోట్ల మేరకు కోత పెట్టారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలకు మూలధన వ్యయానికి మంజూరు చేసిన మొత్తాలలో రూ.90,887 కోట్లు కోత పెట్టారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో మూల ధన వ్యయానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలు గత ఆర్థిక సంవత్సరంలో కంటే అధిక మొత్తంలో ఉన్నాయని ఆమె అన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆ అంచనా వ్యయాలలో కోత పెట్టరనే భరోసా ఏమున్నది?

ఈ కోతల పర్యవసానాలు ఎలా ఉన్నాయి? 2024–25లో మూలధన వ్యయం, రెవెన్యూ వ్యయంలో కోతలు ఆయా రంగాలలో ఈ విధంగా ఉన్నాయి: (అంకెలు అన్నీ కోట్ల రూపాయాలలో)– ఆరోగ్యం: 1,225; విద్య: 11,584; సాంఘిక సంక్షేమం: 10,019; వ్యవసాయం: 10,992; గ్రామీణాభివృద్ధి: 75,133; పట్టణాభివృద్ధి: 18,907; ఉపాధి కల్పన: 8,283. వ్యయాలలో కోతల వల్ల ఎక్కువగా నష్టపోయింది ఎవరు? పేదలు. ఆర్థికమంత్రి ఉదారంగా ఇచ్చిన ఆదాయపు పన్ను మినహాయింపు వల్ల లబ్ధి పొందింది ఎవరు? పేదలు ఎంత మాత్రం కాదు.

సమానహక్కు, నైతికత సూత్రానికి ఆర్థికమంత్రి నిబద్ధమయి ఉంటే వస్తు సేవల పన్ను రేట్లు లేదా పెట్రోల్, డీజిల్‌పై పన్నులలో కోత ద్వారా పన్ను తగ్గింపు చేసి వుండేవారు. లేదూ గ్రామీణ ఉపాధి హామీ పథకం లబ్ధిదారుల దినసరి వేతనాల పెంపుదల, అలాగే అన్నిరకాల ఉద్యోగితలోను చట్టబద్ధమైన కనీస వేతనాలను పెంచడం ద్వారా ప్రజల చేతుల్లో భారీ మొత్తంలో డబ్బు ఉంచేవారు.

రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చకు ఆర్థికమంత్రి తన సమాధానాన్ని సాయంత్రం 4 గంటలకు ప్రారంభించారు. ఆమె వాదనా ధోరణి ఎంపీలకు బాగా తెలుసు కనుక, ఆమె సమాధానం తీరు వారినేమీ నిరుత్సాహపరచలేదు. 5.20 గంటలకు మన్మోహన్ సింగ్‌పై ఆమె ఒక విసురు విసిరారు. ఆయన 1991 దార్శనికత, వివేకాన్ని ఆమె పరిహసించారు, ప్రధానమంత్రిగా ఆయన పదేళ్ల హయాంలో సంస్కరణలు 'స్తంభించి' పోయాయని ఆమె అన్నారు. 5.30 గంటలకు పేదలను ఆమె అపహసించారు. 'మీరందరూ పేదవాళ్లే, నేనూ పేదవ్యక్తినే' అని ఆమె వ్యాఖ్యానించారు కొద్ది నిమిషాల అనంతరం రాఘవ్ ఛద్దా (ఆప్ సభ్యుడు)ను ఉద్దేశించి 'మీరు ఒక చార్టర్డ్ అకౌంటెంట్ అని భావించడంలో నేను సరిగానే ఉన్నానా?' అని హేళన చేశారు. 6 గంటల తరువాత 1 నిమిషానికి ఆమె తన సమాధానాన్ని ముగించారు.

ఆర్థికమంత్రి సమాధానంలో పెరుగుతున్న నిరుద్యోగిత లేదా కుదించుకుపోతున్న వస్తూత్పత్తి రంగం గురించి ఒక్కమాట లేదు. ద్రవ్యోల్బణం, వేతనాల స్తంభన, పెరుగుతున్న కుటుంబ రుణభారం గురించీ ఒక్క మాటంటే ఒక్క మాట లేదు. విద్య ఆరోగ్య భద్రతా రంగాలకు బడ్జెట్ కేటాయింపులలో ఖర్చుచేయని నిధుల గురించి ఆమె పెదవి విప్పనేలేదు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల స్థితిగతులపై మౌనమే ఆమె ప్రతిస్పందన. దేశ జనాభాలో ఆర్థికంగా దిగువన ఉన్న 50 శాతం మంది గురించి ప్రస్తావించనే లేదు. యుఎన్‌డిపి (ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం) ప్రకారం దేశంలోని పేదలలో నిరుపేదలు అయిన (దేశ జనాభాలో) 14.96 శాతం (21 కోట్లు) మంది గురించి ఆమె పూర్తిగా విస్మరించారు. ఇంతెందుకు, ఒక్క మాటలో చెప్పాలంటే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దృష్టిలో మన దేశంలో పేదలు లేనే లేరు! ఈ భారత భాగ్య విధాతలను అభాగ్య భారత జన కోటి క్షమించుగాక!!

(వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు)

సామాజిక న్యాయంతో సుస్థిరాభివృద్ధి

'పర్యావరణ విధానాలకు ముఖ్య మద్దతు ధనిక దేశాలు, సుఖజీవనులు అయిన సంపన్నులు, మధ్య తరగతి ప్రజల నుంచి రావడం యాదృచ్ఛికమేమీ కాదు. అధికమవుతున్న, ఉద్యోగ, ఉపాధి రాహిత్యంతో కునారిల్లుతున్న పేదలు అధికస్థాయిలో ఆకాంక్షిస్తున్నారు' అని ప్రముఖ మార్క్సిస్టు చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్ బామ్ తన 'The Age of Extremes' (1994)లో రాశారు. పేదలు ఎక్కువగా ఆరాటపడుతున్నది ఏమిటి? మరిన్ని వినియోగ సరుకులు, విలాస వస్తువులు, మరింత ఆర్థికాభివృద్ధిని కోరుతున్నట్టు ఆ చరిత్రకారుడు భావించాడు. పేదలు ఆశిస్తున్నవి సిద్ధించడానికి పర్యావరణ రాజకీయాలు అవరోధంగా, ప్రతిబంధకంగా ఉన్నాయని హాబ్స్ బామ్ ముక్తాయించాడు.



మన పర్యావరణ సంక్షోభాలు తీవ్రమవనున్నాయి. వాటి ప్రతికూల పర్యవసానాలు పేద ప్రజల ఆరోగ్యం, జీవనాధారాలపై విషమ ప్రభావాన్ని చూపుతాయి. బహుశా, వివేచనాశీలురు అయిన యువ భారతీయులు అంతిమంగా తమ మేధో, కార్యాచరణ సామర్థ్యాలను సమీకరించుకుని, అర్ధ శతాబ్ది క్రితం పర్యావరణ సుస్థిరతకు చిప్కో ఉద్యమ నిర్మాతలు సాహసోపేతంగా నిర్దేశించిన బాటలో దేశాన్ని ముందుకు తీసుకువెళతారు. అభివృద్ధిని సామాజిక న్యాయంతో సమ్మిళితం చేసేందుకు ప్రయత్నించిన మార్గమది.

నేను ఈ మాటలను మొదటిసారి చదివిననాటికే, రెండు దశాబ్దాలుగా పేద ప్రజల పర్యావరణ ఉద్యమాలను అధ్యయనం చేస్తున్నాను. చిప్కోగా సుప్రసిద్ధమైన హిమాలయ ప్రాంతాల రైతుల నిరసనోద్యమంపై నా డాక్టోరల్ థీసిస్‌ను రాశాను. సామాజిక న్యాయానికి ప్రాధాన్యమిస్తూ ధ్వంసమైన అడవుల పునరుద్ధరణకు జరిగిన పర్యావరణ పరిరక్షణ మహోద్యమమది. 1973లో ప్రారంభమైన ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా అటువంటి ఉద్యమాలు వెల్లువెత్తడానికి స్ఫూర్తిగా నిలిచింది. అడవులు, జలవనరులు, పచ్చిక భూములపై ప్రజల ఉమ్మడి హక్కుల సంరక్షణకు సాగిన ఉద్యమాలవి.

చిప్కో ఉద్యమం ప్రభావంతో భారత్ ఒక ప్రత్యామ్నాయ, మరింత పర్యావరణ హితకరమైన అభివృద్ధి నమూనాను అనుసరించాల్సిన అవసరమున్నదా అనే విషయమై తీవ్ర చర్చ జరిగింది. వైజ్ఞానికులు, సామాజిక శాస్త్రవేత్తలు, పాత్రికేయులు, ప్రజా ఉద్యమాల క్రియాశీలురు అందరూ ఈ చర్చలో పాల్గొన్నారు. ఉన్నత స్థాయి సైద్ధాంతిక వాదోపవాదాలుగా కాకుండా రంగాల వారీ నిర్దిష్ట ప్రశ్నలపై ఈ చర్చ జరిగింది. అడవులపై రాజ్య వ్యవస్థ యాజమాన్య నమూనా కంటే స్థానిక జన సముదాయాల ఉమ్మడి నియంత్రణ శ్రేయోదాయక, సామాజిక న్యాయసమ్మతమైన ఫలితాలను ఇస్తుందా? హైవేలు, డ్యామ్‌లు మొదలైన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుల ఫలితంగా నిర్వాసితులు అయిన రైతులు, గిరిజనులకు ఆర్థిక నష్ట పరిహారం చెల్లిస్తే సరిపోతుందా? లేక వారికి ప్రత్యామ్నాయ జీవనాధారాలు, ఉపాధి ఉద్యోగాలను సమకూర్చాలా? పట్టణీకరణ ప్రక్రియలు గ్రామీణ ప్రాంతాల వనరులను నగరాలు మితిమీరిన స్థాయిలో ఉపయోగించుకునేందుకు దారి తీస్తున్నాయా? వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాలు పులుల, ఏనుగుల జనాభాను కాపాడడానికే ప్రాధాన్యమిస్తూ మాగాణి భూములు, తుప్పలు, పొదలను, ప్రమాదంలో పడిన సహజావాసాలను పరిరక్షించడాన్ని ఉపేక్షిస్తున్నాయా?

ఇవీ, ఇంకా ఇటువంటి ఎన్నో ప్రశ్నలను వైజ్ఞానిక జర్నల్స్, వెబ్‌సైట్‌లు, ఉద్యమ వేదికలపై చురుగ్గా చర్చించడం జరిగింది. అయితే ఇదే సమయంలో 'భారత్ పేద దేశమని, పర్యావరణాన్ని హరితంగా ఉంచుకోగలగడం సాధ్యంకాని విషయమని, అది అభిలషణీయం కూడా కాదు' అన్న అభిప్రాయం ఒకటి మన అధికార, ప్రభావశీలవర్గాలలో బలంగా ఉన్నది.

భారతదేశ విద్యావంతుల మాటా మంతీలోగానీ, సామాన్యుల పిచ్చాపాటీలో గానీ పర్యావరణ విషయాలు ఏవైనా ప్రస్తావనకు వస్తే అవి వాతావరణ మార్పుకు సంబంధించినవి మాత్రమే అవుతాయి. ఇక్కడ సైతం వాతావరణ మార్పు పర్యవసానాల తీవ్రతను యథాలాపంగా త్రోసిపుచ్చడం జరుగుతుంది మనం శిలాజ ఇంధనాలపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని, పూర్తిగా స్వచ్ఛఇంధన వినియోగానికి త్వరితగతిన పరివర్తన చెందాలని పాశ్చాత్య సంపన్న దేశాలు మనకు ఉపదేశాలు చేయడాన్ని తీవ్రంగా ప్రశ్నించడం జరుగుతోంది.

వర్తమాన భారతదేశం ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లలో వాతావరణ మార్పు ఒకటి మాత్రమే. బహుశా అది అంత ప్రధానమైనది కూడా కాదు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారతావని నగరాలలోని వాయు కాలుష్యం స్థాయి ప్రపంచంలో మరెక్కడ కంటే అధికంగా ఉంటోంది. మన మాతృభూమిని పావనం చేస్తున్న నదులలో చాలా భాగం జైవికంగా మరణించినవే. వాటిలో పారుతున్న నీరు నిర్మలమైనది కాదు. మనుషులుగానీ, పశువులు గానీ ఆ నీటిని తాగలేకున్నాయి. భూగర్భ జలాలు అంతకంతకూ ఇంకి పోతున్నాయి. భారతదేశ ధాన్యాగారంగా ప్రసిద్ధి పొందిన పంజాబ్‌లో కూడా భూగర్భ జలాలు ఆందోళనకరంగా అడుగంటిపోయాయి. పంటభూముల్లో రసాయన కాలుష్యం పరిమితులను మించిపోతోంది. సహజ అరణ్యాలను పరసీమల కలుపు మొక్కలు ఆక్రమిస్తున్నాయి. ఫలితంగా జీవ వైవిధ్యం నానాటికీ తరిగిపోతోంది.



▪ రామచంద్ర గుహ

గతానుగతం

మన దేశంలో సంభవిస్తోన్న పర్యావరణ దుర్వినియోగం, ధ్వంసాన్ని అర్థం చేసుకునేందుకు నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. మొదటిది– పర్యావరణ వినాశనాలలో వేటికీ వాతావరణ మార్పుతో సంబంధం లేదు. అసంబద్ధంగా రూపొందించి, అమలుపరుస్తున్న ఆర్థిక విధానాల ఫలితాలే ఆ విధ్వంసాలు. కార్పొరేట్ కంపెనీల పేరాశ, ప్రభుత్వాధికారుల ధన దాహం అందుకు అధిక భాగం దోహదం చేస్తున్నాయి; రెండోది– పర్యావరణ నష్టాలు స్వతంత్రంగా సంభవిస్తున్నప్పటికీ వాతావరణ మార్పు ఆ సమస్యలు మరింతగా విషమించేందుకు కారణమవుతోంది. విలువైన జలవనరులు, అపార జీవ వైవిధ్యం ఉన్న పశ్చిమ కనుమలలోను, హిమాలయ ప్రాంతాలలో తరచు చోటుచేసుకుంటున్న భూపాతాలు మొదలైన ప్రాకృతిక విపత్తులే అందుకు నిదర్శనాలు. అనియంత్రిత మైనింగ్ కార్యకలాపాలు, విచక్షణారహితంగా పర్యాటక కేంద్రాల పెరుగుదల, అధ్వాన్న రహదారులు తరచు కొండచరియలు విరిగి పడడానికి కారణమవుతున్నాయి. అకాల వర్షాలు మొదలైన వాతావరణ వైపరీత్యాలు ఆ విపత్తుల ప్రభావాలను మరింత తీవ్రం చేస్తున్నాయి. మూడోది– కాలుష్యం, పర్యావరణ ధ్వంసం కారణంగా కష్టనష్టాలను ప్రధానంగా ఎదుర్కొంటున్నది పేద ప్రజలే. ఢిల్లీలో కులీన వర్గాలవారు హైటెక్ ఎయిర్ ప్యూరిఫైయర్స్‌తో వాయు కాలుష్యం నుంచి తమను తాము కాపాడుకుంటుండగా విష వాయువును పీల్చి అనారోగ్యం పాలవుతున్నది మురికివాడల వాసులే. ఓపెన్ కాస్ట్ మైనింగ్‌తో గనుల పొరుగున ఉన్న పంట భూములు చవుడు పట్టిపోతున్నాయి. సంపన్నులు రక్షిత మంచినీటిని సమకూర్చుకుంటుండగా పేదలకు కలుషితమైన నదీ జలాలు, చెరువులు, బావుల్లో నీరు మాత్రమే అగత్యమవుతున్నది. కలుపు మొక్కల విస్తరణతో అడవులు శిథిలమవుతుండడం వల్ల పశువులకు ఆహారకొరత పెరిగిపోతోంది. చేతి వృత్తుల వారికి ముడిపదార్థాలు అలభ్యమైపోతున్నాయి. ఫలితంగా వేలాది పేద కుటుంబాలు జీవనాధారాలు కోల్పోయి అల్లాడుతున్నాయి.

పర్యావరణ విధ్వంసకర అభివృద్ధి మూలంగా పేద ప్రజల ఆరోగ్యం, జీవన సంక్షేమానికి జరుగుతోన్న నష్టాలను నివారించేందుకు అవసరమైన వైజ్ఞానిక, సామాజిక శాస్త్రాల సంబంధమైన ప్రతిభా పాటవాలు మన దేశంలో అపారంగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలలో ప్రతిభావంతులు అయిన పర్యావరణవేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, జల వాతావరణ శాస్త్రవేత్తలు, పట్టణ ప్రణాళికా కర్తలు, రవాణా, ఇంధన నిపుణులు ఎంతో మంది ఉన్నారు. ప్రశస్త వృత్తి నైపుణ్యంతో పాటు భారతదేశ సామాజిక, పర్యావరణ పరిస్థితులపై సమగ్ర అవగాహన ఉన్న వారిని ప్రభుత్వాలు సరిగా వినియోగించుకోవడం లేదు. ఇది గర్హనీయం. రాజకీయవేత్తలు ఈ నిపుణులను సంప్రదించడమే అరుదు. ఒకవేళ సంప్రదించినా వారి సూచనలను పాటించడం అనేది జరగదు. ఈ శోచనీయ ధోరణి అన్ని రాజకీయ పార్టీల నాయకులలోను ప్రబలంగా ఉన్నది. అజ్ఞానానికి తోడు కపటబుద్ధి వల్లే రాజకీయ నాయకులు అలా వ్యవహరిస్తున్నారని చెప్పక తప్పదు. శాస్త్రవేత్తలను ఇలా ఉపేక్షిస్తున్న, అనాదరిస్తున్న రాజకీయ నాయకులు గనుల యజమానులు, మౌలిక సదుపాయాల నిర్మాణ కాంట్రాక్టర్లు, ఫ్యాక్టరీ యజమానులకు కృతజ్ఞతాబద్ధులై ఉంటున్నారు. ఎన్నికల ప్రచారానికి, ఇతర వ్యయాలకు అవసరమైన నిధులు సమకూర్చేది ఆ సంపన్నులే కదా. సామాన్యులకు సంక్షేమాన్ని ఇచ్చినా ఇవ్వకపోయినా అవిరామంగా జరుగుతున్న ఆర్థికాభివృద్ధి, అంతకంతకూ పెచ్చరిల్లుతున్న వినియోగదారీ సంస్కృతి మధ్యతరగతి ప్రజలను బాగా ఆకట్టుకుంటున్నాయి. వారి దృక్పథంలో పర్యావరణవేత్తలు ఇతరుల వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నవారుగా కన్పిస్తున్నారు. భారత్‌ను అభివృద్ధి చెందని దేశంగా ఉంచడానికి పాశ్చాత్య దేశాల తరఫున వ్యవహరిస్తున్నవారుగా పర్యావరణవేత్తలను పరిగణిస్తున్నారు.

వైజ్ఞానిక ప్రతిభాపాటవాలను రాజకీయవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగా ఎలా ఉపేక్షిస్తున్నదీ 'పర్యావరణం–అభివృద్ధి' అన్న అంశంపై సుప్రసిద్ధ జర్నల్ 'ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ' ఇటీవల (11 జనవరి, 2025) వెలువరించిన ఒక ప్రత్యేక సంచికలో ప్రముఖ నిపుణులు రాసిన వ్యాసాలు విశదం చేశాయి. దేశ పర్యావరణం, లక్షలాది పేద కుటుంబాల జీవనాధారాల భద్రతను అధికార వర్గాలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆ ప్రత్యేక సంచిక ఎడిటర్లు శరత్ చంద్ర లెలె, గీతాంజోయ్ సాహు నిరసించారు.


సమీప భవిష్యత్తులో మన దేశంలో పర్యావరణ సంక్షోభాలు అనివార్యంగా తీవ్రమవుతాయి. వాటి ప్రతికూల పర్యవసానాలు పేద ప్రజల ఆరోగ్యం, జీవనాధారాలపై విషమ ప్రభావాన్ని తప్పక చూపుతాయి. బహుశా, చారిత్రక దురభిప్రాయాలు, అపోహల భారం లేని వివేచనాశీలురు అయిన యువ భారతీయులు అంతిమంగా తమ మేధో, కార్యాచరణ సామర్థ్యాలను సమీకరించుకుని, అర్ధ శతాబ్ది క్రితం పర్యావరణ సుస్థిరతకు చిప్కో ఉద్యమ నిర్మాతలు సాహసోపేతంగా నిర్దేశించిన బాటలో తమ దేశాన్ని ముందుకు తీసుకువెళతారు. అభివృద్ధిని సామాజిక న్యాయంతో సమ్మిళితం చేసేందుకు ప్రయత్నించిన మార్గమది.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

స్వచ్ఛభారత్ స్ఫూర్తికి మూలపురుషుడు

మోదీ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చేపట్టిన మంచి పనుల్లో 'స్వచ్ఛభారత్' ఒకటి. అది కొత్తదేమీ కాదు, దశాబ్దాలుగా 'సెంట్రల్ రూరల్ శానిటేషన్ ప్రోగ్రామ్' పేరుతో ఉన్న స్కీమ్, 2012లో 'నిర్మల్ భారత్ అభియాన్'గా, మోదీ వచ్చాక స్వచ్ఛభారత్‌గా మారింది. దీనికి బ్రాండ్ అంబాసిడర్లుగా క్రీడా సినీ తారలను పెట్టుకుని, గాడ్గే మహరాజ్ లాంటి వారిని విస్మరించారని కాలమిస్ట్ సుధీంద్ర కులకర్ణి లాంటి మేధావులు అప్పట్లోనే అన్నారు.

2001 నుంచి కేంద్ర పథకానికి అనుబంధంగా, మహారాష్ట్ర సర్కారు 'సంత్ గాడ్గే బాబా స్వచ్ఛతా అభియాన్'ను ప్రారంభించి, ప్రజలను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛ గ్రామాలకి బహుమతులను ఇచ్చింది. తర్వాతి కాలంలో, స్వచ్ఛ భారత్‌ను గాంధీకి లింక్ చేశారు కానీ, గాడ్గేను పట్టించుకోలేదు.



భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ప్రభవించిన ఎందరో సాధువులు, గురువులు బాహ్య స్వచ్ఛతనే కాకుండా అంతరంగ స్వచ్ఛతను కూడా ప్రచారం చేశారు. అటువంటివారిలో గాడ్గే మహరాజ్ కూడా ఒకరు. మహారాష్ట్రలో ఒక రజక కుటుంబంలో 1876 ఫిబ్రవరి 23న పుట్టిన ఆయన 1956 డిసెంబర్ 20న కన్నుమూశాడు. జీవితాంతం ఓ వైపు కీర్తనలతో మనసుల్ని, మరోవైపు చీపురుతో వీధుల్ని పరిశుభ్రం చేశాడు. 1905లో తన 29వ ఏట భార్యనీ పిల్లల్నీ వదిలి సిద్ధార్థుడిలాగా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆనాటి నుంచి చనిపోయేవరకూ, చీపురు చేతబట్టి పరిశుభ్రతను ప్రచారం చేశాడు. ఆయనకు ఉన్న ఆస్తి ఒక మట్టిమూకుడు మాత్రమే. దాన్ని మరాఠీలో గాడ్గే అంటారు. అసలు పేరు దేబూజీ అయినా, నెత్తిమీద పెట్టుకునే మూకుడు కారణంగా గాడ్గే మహరాజ్ అని పిలవటం మొదలు పెట్టారు జనం. కులం అడిగితే అంటరానివాడినని చెప్పి, తద్వారా అంటరానివారు ఎదుర్కొంటున్న అవమానాలను స్వయంగా అనుభవిస్తూ అర్థం చేసుకోగలిగాడు గాడ్గే. కుల వివక్షపై అలుపెరగని పోరాటాన్ని చేశాడు. భగవంతుడు మానవాళికి తండ్రయితే, కొన్ని కులాలపైనే ఎందుకు మమకారం చూపిస్తాడు? మరికొన్ని కులాలపై ఎందుకు కటువుగా వుంటాడు? అని ప్రశ్నించాడు.

గాడ్గేబాబా పండరిపూర్‌లో అంటరానివారికి ధర్మశాల కట్టించి, అంబేడ్కర్‌కి అప్పగించాడు. దేశంలోనే అంటరానివారి కోసం నిర్మించిన తొలి ధర్మశాల అది. మెహెర్ బాబాతో కలిసి కుష్టు రోగులకి సేవ చేశాడు. జీవితాంతం మూఢనమ్మకాలపై చీపురు తిరగేశాడు. జంతుబలుల్ని నిరసించాడు. 'గోపాల గోపాల దేవకీ నందన్ గోపాల' అని దేవుడిని కీర్తిస్తూనే, దేవుడి పేరుతో జరిగే కర్మకాండలను, మోసాలను వ్యతిరేకించాడు. దీనుల సేవను మించిన దైవసేవ లేదన్నాడు. ఆకలికి అన్నం, దప్పికకి నీరు, దేహానికి దుస్తులు, గూడు లేనివారికి నీడ, రోగుల పట్ల శ్రద్ధ, పేదపిల్లలకి చదువు, జంతువులు పక్షుల మీద ప్రేమ, నిస్సహాయస్థితిలో వున్నవారికి ఆలంబన.. ఇవీ ఆయన సూత్రాలు. అదే ఆయన నమ్మిన ధర్మం.

గాడ్గే బాబా నిరక్షరాస్యుడు. అందరికీ చదువుకునే అవకాశం, ఆలోచన లేని ఆ రోజుల్లో, ఆయన బడుగు వర్గాల పిల్లల చదువు గురించి తపన పడ్డాడు. పేదరికం నుంచి, నిస్సహాయత నుంచి బయటపడాలంటే చదువొక్కటే మార్గమని చెప్పేవాడు. అంబేడ్కర్ అడుగు జాడల్లోనే విముక్తి ఉందన్నాడు. కొన్ని పాఠశాలలు కూడా కట్టించాడు. 1918లో తమకి కూడా శాసనసభలోకి వెళ్లే అవకాశమివ్వాలని శూద్రులూ, వెనకబడిన కులాలూ చేస్తున్న డిమాండ్‌ను బాల గంగాధర్ తిలక్ వ్యతిరేకించారు. దానికి గాడ్గే మహరాజ్ నిమ్నకులాలన్నీ చట్టసభల్లోకి వెళ్లడానికి సహకరించాలని, లేదా అందరినీ బ్రాహ్మణులుగా మార్చాలని తిలక్‌ను కోరాడు. ఆయనకి గాంధీజీతోనూ పరిచయం ఉంది. మహాత్ముడిని దైవదూతగా అభివర్ణించేవాడు. హేతువాదీ, పాత్రికేయుడూ అయిన ప్రబోధాంకర్ థాక్రే తొలిసారి గాడ్గే జీవిత చరిత్ర రాస్తే, కొడుకు బాల్ థాక్రే దానికి ముఖ చిత్రం గీశాడు. మరాఠీలో ఆయనపై రెండు సినిమాలు కూడా వచ్చాయి. అమరావతి యూనివర్సిటీకి గాడ్గే పేరు పెట్టారు.

గాడ్గే బాబా 'ఫాదర్ ఆఫ్ ది క్లీన్లీనెస్' మాత్రమే కాదు. సంస్కర్తగా, పర్యావరణవాదిగా, జంతు ప్రేమికుడిగా, కుల వివక్షపై పోరాడిన సామాజిక న్యాయయోధుడిగా, సమాజసేవకుడిగా ఆయనలో భిన్న కోణాలున్నాయి. ఆయన జీవిత చరిత్రను పిల్లల పాఠ్యాంశాలలో పెట్టాలి. స్వచ్ఛత గురించి ఆయన బోధించేనాటికి, అవి ప్రభుత్వం తప్పనిసరిగా చేయాల్సిన పనులన్న భావన కానీ, ఐక్యరాజ్యసమితి కార్యక్రమంగా గానీ రూపొందలేదన్న విషయాన్ని మనం గమనించాలి. ఆయన భారత రత్న పురస్కారానికి పూర్తిగా అర్హుడు. ఆయన జీవితం, ఆచరణ ఎప్పటికీ ఆదర్శప్రాయమే.

– నూతలపాటి నూతన్, జర్నలిస్ట్

(ఫిబ్రవరి 23: గాడ్గే మహరాజ్ జయంతి)

నేతకానీలకు ప్రత్యేక గ్రూపు కేటాయించాలి

పాలకుల్లారా!

మా 'నేతకానీ' జాతి మొత్తంగా అస్పృశ్యులం, నోయిలేనోళ్లం, ఫలానాది మాకు కావాలి అని అడగడం కూడా రాని అజ్ఞానులం. వందల ఏళ్లుగా ఎన్నో అవమానాలకు గురైన వాళ్లం. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో 'నేతకానీ' కుల సమూహం ఉందనే గుర్తింపుకీ నోచుకోనివాళ్లం. చదువులు, ఉద్యోగాలు, రాజకీయ వాటాలు దరిచేరని అభాగ్యులం. ఆదిమ తెగలతో గోదావరీనదీ పరివాహక ప్రాంతంలో వందల ఏళ్లుగా జీవిస్తున్నా అభివృద్ధికి నోచుకోనివాళ్లం. ఎన్నో అవాంతరాలు ఎదుర్కొని పేదరికాన్ని అధిగమించి అరుదుగా విద్యను, జ్ఞానాన్ని పొందిన మా మేధావులు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు మా జాతిని మేల్కొలుపుతున్నారు. ఇప్పుడిప్పుడే మాది ఫలానా కులం, ఫలానా వృత్తిదారులం, రాజకీయ వాటా కావాలని అడిగే తెలివి నేర్చుకునే దశలో హఠాత్తుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అశాస్త్రీయంగా మా 'నేతకానీ'లను 3వ గ్రూపులో చేర్చడం వల్ల మేం ఇంకా వెనక్కి నెట్టబడే ప్రమాదం ఉంది. మీరు నియమించిన ఏకసభ్య కమిషన్ రిపోర్టు ఆధారంగా చూసినా, 2011 జనాభా లెక్కల ప్రకారంగా చూసినా కూడా 3వ అతిపెద్ద కులం మాది. అటువంటి మాకు ప్రత్యేకంగా గ్రూపు కేటాయించకపోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు.

సామాజిక వెనుకబాటు ఆధారంగానే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి. అదికూడా సుప్రీంకోర్టు తీర్పుననుసరించి శాస్త్రీయంగా చేయాలి; ఎస్సీ వర్గీకరణలో 1, 2, 3 గ్రూపులుగా పేర్కొనడం కాకుండా ఇదివరకే ఉన్న ఎ, బి, సి, డిలుగా విభజించాలి; సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అత్యంత వెనుకబడిన మా నేతకానీ, తదితర కులాలను గ్రూపు–1లో చేర్చాలి; ఎస్సీ వర్గీకరణలో మూడవ అతిపెద్ద కులమైన మాకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించాలి; రాష్ట్రంలో ఉన్న ప్రతి నేతకానీ కుటుంబానికి మూడు ఎకరాల భూమితో పాటు 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలి; ఈ డిమాండ్లు పరిష్కరించలేకపోతే అనాదిగా ఆదివాసీ తెగలతో సహజీవనం చేస్తున్న మా నేతకానీలను ఎస్టీ జాబితాలోనైనా చేర్చాలి.


– నేతకానీ హక్కుల పోరాట సమితి, తెలంగాణ రాష్ట్ర కమిటీ

రేపు ఎఐఎఫ్‌టియు రాష్ట్ర స్థాయి సమావేశం

భారత ప్రజల సంపూర్ణ విముక్తికి కార్మిక–కర్షక ఐక్యత సాధిస్తూ, నూతన ప్రజాస్వామిక విప్లవమే శరణ్యమని మరోసారి చాటిచెబుదాం. రైతాంగ జనబాహుళ్యమే ప్రధానంగా ఉన్న మన దేశంలో దున్నేవారికే భూమి లభించి, విదేశీ సామ్రాజ్యవాద దోపిడిని అరికట్టి, వారి మోచేతి నీళ్లు తాగే దళారీ పెట్టుబడిదారుల స్థానంలో స్వతంత్ర పారిశ్రామిక విధానంతో నిజమైన దేశభక్తియుత ప్రజాస్వామ్య విప్లవ కార్మికోద్యమ లక్ష్యంగా ఎఐఎఫ్‌టియు పోరాడుతుంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 23న గోదావరిఖని పట్టణం, రాజ్యలక్ష్మి గార్డెన్స్, మార్కండేయ కాలనీ (కామ్రేడ్ కొమురన్న ప్రాంగణం)లో ఎఐఎఫ్‌టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జరుగుతున్నది. ఉదయం 10 గంటలకు మెయిన్ చౌరస్తా తెలంగాణ అమరుల స్తూపం నుండి సభా ప్రాంగణం వరకు ర్యాలీ జరుగుతుంది. అనంతరం జరిగే సభలో సామ అనసూయ, మాతంగి రాయమల్లు, కె.లక్ష్మీనారాయణ, విమలక్క పాల్గొంటారు. తరువాత మల్లేశం అధ్యక్షతన జరిగే సభలో... కార్పొరేటీకరణ–కాంట్రాక్టీకరణల దోపిడీ–కర్తవ్యాలు అంశంపై అంబటి నాగయ్య ప్రసంగిస్తారు. పోచమల్లు అధ్యక్షతన జరిగే సభలో... 44 కార్మిక చట్టాల రద్దు– నాలుగు కోడ్‌లు–పర్యవసానాలు అంశంపై ఆచార్య కట్టా భగవంతరెడ్డి ప్రసంగిస్తారు. పట్లోల్ల నాగిరెడ్డి, వెల్తురు సదానందం, అరుణ, ఎస్.లావణ్య, అల్లూరి విజయ్, బాబూరావు తదితరులు ప్రసంగిస్తారు.

– అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య (ఎఐఎఫ్‌టియు), తెలంగాణ







ఓరుగల్లుపై రక్తపు మరకలు

ఇటీవల పెరిగిపోయిన ప్రతీకార దాడులు

- కత్తులు, రాడ్లతో దుండగుల స్వైరవిహారం
- కుటుంబ తగాదాలు, ఆస్తి, వివాహేతర సంబంధాలు, భూ సమస్యలతో ఘటనలు
- గంజాయి, మద్యం మత్తులో విచ్చలవిడిగా దాడులు
- నిలువరించడంలో పోలీసుశాఖ ఉదాసీనత
- సరిహద్దుల పేరిట నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన

పగలు.. ప్రతీకారాన్ని కాంక్షిస్తున్నాయి.. కోపాలు కత్తి పట్టిస్తున్నాయి.. కుటుంబ సమస్యలు, ఆస్తి తగాదాలు, వివాహేతర సంబంధాలు దాడులకు ప్రేరేపిస్తున్నాయి. మానవత్వాన్ని మరచి.. మనిషి అంతమే లక్ష్యంగా దుండగులు దాడులకు దిగుతున్నారు. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న దాడులు భయాందోళన కలిగిస్తున్నాయి. జనగామలో ఓ వ్యక్తిని బండరాయితో మోదీ మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టడం కలకలం రేగగా, హనుమకొండ నడిబొడ్డున వివాహేతర సంబంధం విషయంలో ఓ ఆటో డ్రైవర్ మరో ఆటోడ్రైవర్‌పై కత్తితో దాడి చేయగా మృతిచెందడం భయాందోళన కలిగించింది. భూపాలపల్లిలో సామాజిక కార్యకర్తపై కొందరు రాత్రివేళ కత్తులతో దాడిచేసి చంపగా రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఇక గురువారం ఒక్కరోజే.. హనుమకొండ జిల్లా పరిధిలో జరిగిన మూడు ఘటనలు కలకలం సృష్టించాయి. హసన్‌పర్తి మండలం మడిపల్లిలో ఆస్తి విషయంలో చెలరేగిన గొడవ.. నలుగురి వ్యక్తులపై దాడికి కారణమైంది. పోచమ్మమైదాన్‌లో కుటుంబ కలహాలతో భార్య, అత్తామామలపై కత్తితో ఓ వ్యక్తి దాడి చేయగా.. భార్య ప్రాణాపాయ స్థితిలో ఉంది. ఇక కాజీపేట నుంచి కారులో వెళుతున్న వైద్యుడిపై అమ్మవారిపేట క్రాస్ వద్ద గుర్తుతెలియని దుండగులు రాడ్లతో దాడి చేయగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనలపై ప్రజలు ఆందోళన చెందుతుండగా.. ముందస్తు చర్యలు చేపట్టడంలో పోలీసులు వైఫల్యం చెందినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- వరంగల్ క్రైం, ఆంధ్రజ్యోతి

7

ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అధికారులతో హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ కలెక్టరేట్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం కలెక్టర్ ప్రావీణ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. మార్చి 5వతేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ఇంటర్మీయట్ వార్షిక పరీక్షల నిర్వహణకు మొత్తం 55పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 39,980 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు సంబంధిత తేదీలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటాయన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తగిన పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. పరీక్షల ప్రశ్నాపత్రాలు పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడం, పరీక్ష అనంతరం జవాబు పత్రాలను పోస్టాఫీస్‌కు తీసుకెళ్లడం వరకు పరీక్షల అధికారులు పోలీసుల భద్రత మధ్యనే చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలు ఉన్న ప్రాంతాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్య సేవలను అందించే విధంగా ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్షల తేదీలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల జరిగే సమయాలలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా ఇంటర్మీయట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఈఓ వాసంతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఇంతింతై.. కళలకు సొంతమై..

వర్ధన్నపేటలో ఉభయ రాష్ట్రాల స్థాయి నాటికల పోటీలు

నేటి నుంచి ఐదురోజుల పాటు నిర్వహణ

7

'డిప్యూటీ' పదవులకు కత్తెర

వివాదాల అధికారిని బాధ్యతల నుంచి తప్పించిన డీఎంహెచ్‌వో

- డాక్టర్ బుష్‌కు డీడీఎంహెచ్‌వోగా ఇన్‌చార్జ్ బాధ్యతలు
- వివిధ ప్రోగ్రామ్ ఆఫీసర్లుగా పలువురి నియామకం
- డెంటల్ మెడికల్ ఆఫీసర్లు, అక్రమ బదిలీలపై చర్యలకు కలెక్టర్‌కు నివేదిక
- కలెక్టర్ తీసుకునే చర్యలపైనే వైద్యశాఖలో ఉత్కంఠ.. నిఘా వర్గాల ఆరా
- వైద్యశాఖలో కలకలం రేపిన 'ఆంధ్రజ్యోతి' కథనం

వరంగల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వైద్యశాఖలో డెంటల్ డాక్టర్స్‌ను పీహెచ్‌సీలు, హెల్త్ సెంటర్లకు మెడికల్ ఆఫీసర్లుగా, ఫోకల్ టు ఫోకల్ బదిలీల వ్యవహారంతో పాటు డిప్యూటీ డీఎంహెచ్‌వోకు అప్పనంగా అప్పగించిన బాధ్యతలపై కలకలం రేపింది. 'వరంగల్ డీఎంహెచ్‌వోలో ఇష్టారాజ్యం' శీర్షికన శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం వైద్యవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో డీఎంహెచ్‌వో సాంబశివరావు స్పందించి వివాదాల డిప్యూటీ డీఎంహెచ్‌వోను బాధ్యతల నుంచి తప్పించి, నల్లబెల్లి మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న డాక్టర్ బుష్ ఆచార్య పత్రికి ఇన్‌చార్జ్ డిప్యూటీ డీఎంహెచ్‌వోగా బాధ్యతలను అప్పగించారు. అలాగే ఐడీఎస్ పీవో, ఎన్‌టీఈపీ, ఎన్‌వీబీడీసీపీ, ఎన్‌పీహెచ్‌సీపీ, ఎన్‌ఎల్‌ఈపీ, బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జ్‌గా డాక్టర్ బుష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే చెన్నారావుపేట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న డాక్టర్ సుమన్ టీబీ ప్రోగ్రాం అధికారిగా నియమించారు. అలాగే దుగ్గొండి మెడికల్ ఆఫీసర్‌గా ఉన్న డాక్టర్ రాకేష్‌ను నల్లబెల్లి ఎంవోగా బదిలీ చేస్తు డీఎంహెచ్‌వో సాంబశివరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగులు ఎలాంటి ఆరోపణలు రాకుండా, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి డీఎంహెచ్‌వో సూచించారు.





వైద్యశాఖలో అక్రమాలపై ఆరా..

'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం ప్రచురితమైన 'వరంగల్ డీఎంహెచ్‌వోలో.. ఇష్టారాజ్యం' కథనం వైద్యవర్గాల్లో చర్చనీయాంశమైంది. వైద్యశాఖలో మెడికల్ ఆఫీసర్లుగా డెంటిస్టులు ఎక్కడెక్కడ పని చేస్తున్నారు. వీరిని నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్నారు. వీరి వెనుక ఎవరెవరున్నారు? అనే కోణంలో ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీశాయి. వైద్య, ఆరోగ్యశాఖలోని ఓ కీలక అధికారి హైదరాబాద్ కేంద్రంగా వరంగల్ లో జరుగుతున్న అక్రమ నియామకాలు, బదిలీల వివరాలు సేకరించారు. అయితే కలెక్టర్ వద్దకు అక్రమాలపై నివేదికలు వెళ్లినట్టు ప్రచారం జరుగుతుండటంతో కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారోననేది వైద్యవర్గాల్లో ఉత్కంఠగా మారింది.

డెంటల్ మెడికల్ ఆఫీసర్స్, అక్రమ బదిలీలపై చర్యలేవీ?

వైద్యశాఖలో నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు, బదిలీలు జరుగుతున్నట్టుగా వెలుగులోకి వచ్చినా చర్యలు తీసుకోవడంలో అధికారయంత్రాంగం మీనమేషాలు లెక్కించటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దంత వైద్యులను మెడికల్ ఆఫీసర్స్‌గా నియమించినప్పటికీ వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవటంపై వైద్యశాఖ అధికారులు తర్జనభర్జన పడుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. హైదరాబాద్ నుంచి వస్తున్న ఒత్తిళ్లతో చర్యలకు వెనుకడుగు వేస్తున్నారనే చర్చ జరుగుతోంది. వరంగల్ జిల్లాలో దంత వైద్యులు మెడికల్ ఆఫీసర్లుగా ఎంత మంది పని చేస్తున్నారో నివేదకను డీఎంహెచ్‌వో సాంబశివరావు కలెక్టర్‌కు ఇచ్చినట్టు సమాచారం. అంతేకాకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫోకల్ టు నాన్‌ఫోకల్, నాన్‌ఫోకల్ టు ఫోకల్‌కు బదిలీలు కావాల్సి ఉంది. అయితే నిబంధనలకు విరుద్ధంగా హైదరాబాద్‌లోని ఉన్నతాధికారుల నుంచి ఒత్తిళ్లతో ఫోకల్ టు ఫోకల్‌కు బదిలీ చేశారనే ప్రచారం జరుగుతోంది. అయితే అక్రమంగా బదిలీపై వచ్చిన వారిపై చర్యలు తీసుకునేందుకు వైద్యఅధికారులు వెనుకడుగు వేస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే అధికార పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధితో పాటు ఇతర నేతలతో ఎలాంటి చర్యలు తీసుకోకుండా వైద్యశాఖలోని కీలక అధికారులపై ఒత్తిళ్లు తీసుకవస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. కాగా, వరంగల్ కలెక్టర్ స్పందించి వైద్యశాఖలో జరుగుతున్న అక్రమ బదిలీలు, అక్రమ నియమాకాలపై దృష్టి పెట్టాలని వైద్య వర్గాల విజ్ఞప్తి చేస్తున్నాయి. పైసలు, పైరవీలతో పోస్టింగ్‌లు, బదిలీలకు తెగపడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి॥ వరంగల్

పరిపాలన కార్యాలయం, కాశిబుగ్గ, వరంగల్.
ఫోన్ : 08702423388, సెల్ : 9849938800

స్వాధీనతా ప్రకటన

(స్థిరాస్తి కొరకు) (రూల్ 8 (1))

వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి॥ వరంగల్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ (SARFAESI ACT, 2002) లోని రూల్ 3 తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులతో పాటు కాంటాక్చువల్ రేట్ల వంతున తదుపరి వడ్డీ మరియు తిరిగి చెల్లించేతేదీ వరకు వాయిదాలు, చార్జీలు మొదలగువాటిని సదరు డిమాండ్ నోటీస్ (సెక్షన్ 13 (2) క్రింద) తేది నుండి 60 రోజులలో చెల్లించాలని కోరినారు.

1. సదరు అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించబడిన ఋణగ్రహీతల ఆస్తులను దిగువ సంతకందారు దిగువ తెలిపిన బాకీదారుల పేర్లు ఎదురుగా తెలిపిన తేదీలలో ప్రతీకాత్మకమైన స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీస్ ఇవ్వడమైనది.
2. సదరు ఈక్రింది ఋణగ్రహీతల ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది. సదరు ఈక్రింది ఋణగ్రహీతల ఆస్తులతో జరిపే ఎలాంటి వ్యవహారాలైన వారి పేరు ఎదురుగా చూపబడిన తేది నాటికి ఉన్న బాకి మొత్తముతో పాటు కాంట్రాక్చువల్ రేట్ల వంతున తదుపరి వడ్డీ మరియు డిమాండ్ ప్రకటనలో తెలిపిన విధంగా క్రింద తెలిపిన తేది నుండి చెల్లించే తేది వరకు ఒప్పందం ప్రకారం వాయిదాలు, చార్జీలు మొదలగునవి, డిమాండ్ ప్రకటన జారీ చేసిన తరువాత ఏమేని చెల్లింపులు చేస్తే అవి తగ్గించి వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ చార్జ్‌కు లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
3. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) లోని ప్రొవిజన్లను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

వరంగల్ శాఖ :

క్ర. సం.	ఋణగ్రహీత, ఖాతా నెం	జమానత్ దారులు	13(2) డిమాండ్ నోటీస్ తేది	స్వాధీనత నోటీస్ తేది/ప్రతీకాత్మకమైన స్వాధీనము	స్వాధీనత నోటీస్ తేది నాటికి బాకీ ఉన్న మొత్తం
1.	బోరిగం నాగరాజు S/o. సమ్మయ్య TL Ac.No.200238571000125	1. మంద వెంకటకృష్ణ 2. కత్తి దేవేందర్ గౌడ్ 3. బోరిగం అనిత	22/10/2024	17/02/2025 ప్రతీకాత్మకమైన స్వాధీనము	రూ. 43,71,503/-
	సెక్యూర్డ్ ఆస్తి వివరములు : బోరిగం నాగరాజు గారి పేరుమీదున్న ఇ.నెం. 18-5-125/ఏ సర్వే నెం. 81/ఏ, ప్రభుత్వ హైస్కూల్ జన్మభూమి జంక్షన్ దగ్గర, కరీమాబాద్, వరంగల్, విస్తీర్ణం 291చ॥గ॥. హద్దులు : తూర్పు : కొండ బాబురావు ఇల్లు పడమర : రోడ్, ఉత్తరం : చిల్ల కోటేశ్వరి గారి ఇల్లు దక్షిణం : మల్లయ్య గారికి చెందిన ఖాళీస్థలం				

ప్రదేశం: కాశిబుగ్గ, వరంగల్.
తేది : 20.02.2025

సం/- అధీకృత అధికారి
వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి.,

కన్నోళ్లకు కడుపు కోత

- రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల దుర్మరణం
- బైక్‌ను ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం
- మృతులది మల్హర్ మండలం



ప్రమాద స్థలి



రాజు, శంకర్ (ఫైల్)

నడికూడ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): వారిద్దరూ అన్నదమ్ములు.. ఒకరు నగరంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా.. మరొకరు ఐటీఐ చదువుతున్నారు. వారిద్దరిని తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు. అయితే విధి వారిద్దరినీ బలితీసుకుంది. ఇంటికి వెళదామని సంతోషంగా వెళుతున్న వారి ద్విచక్రవాహనాన్ని ఓ గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృత్యువాతపడ్డారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మరణించడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదం హనుమకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్‌లో శుక్రవారం జరిగింది. దామెర పోలీసులు వివరాల ప్రకారం..

భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం నాచారం గ్రామానికి చెందిన ఉప్పుల చంద్రం వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. చంద్రంకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉప్పుల రాజ్‌కుమార్ (25) హనుమకొండలో ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా, ఉప్పుల శంకర్(22) ఐటీఐ సెకండియర్ చదువుతున్నాడు. ఇద్దరు కుమారులు హనుమకొండలో వేర్వేరుగా ఉంటున్నారు. గురువారం రాత్రి 11 గంటల తర్వాత తమ స్నేహితుడైన బండారి శివకుమార్‌తో కలిసి ముగ్గురు ద్విచక్ర వాహనంపై వారి స్వగ్రామం నాచారానికి బయలుదేరారు. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 1.30 తర్వాత నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్దకు చేరుకోగానే గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో ఉప్పుల రాజ్‌కుమార్ బైక్‌పై నుంచి ఎగిరి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఉప్పుల శంకర్, బండారి శివకుమార్‌లను 108లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలో శంకర్ మృతి చెందాడు. ప్రస్తుతం శివకుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, మృతుల తండ్రి చంద్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దామెర ఎస్ఐ కొంక అశోక్ తెలిపారు. దీంతో ఇరు కుటుంబాల్లో విషాదం నెలకొంది.

సేల్స్ రంగంలో రాణించాలనుకునే యువతి, యువకులకు మంచి అవకాశం



మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే

ఆసక్తి, ఉత్సాహముగల అభ్యర్థులకు సేల్స్ రంగంలో... మెళుకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.

- బుక్ చేసిన కాపీ ఒక్కింటికి రూ. 200/- చొప్పున కమీషన్ ఇవ్వబడును.
- ప్రతి ఒక్కరు నెలకు సుమారు రూ. 20,000/- పైన ఆదాయం పొందే అవకాశం కలదు.

-: అర్హతలు :-

- 19 సం॥రాల నుండి 25 సం॥రాల మధ్య ఉండాలి
- తెలుగు అనర్గళంగా మాట్లాడగలగాలి.
- పదవ తరగతి పాస్ ఆపైన

-: పనిచేయవలసిన ప్రాంతం :-

హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి

ఇంటర్వ్యూ తేది : 24-02-2025
సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి 2.00ల వరకు

-: సంప్రదించవల్సిన చిరునామా :-

ఆంధ్రజ్యోతి కార్యాలయం
ల్యాండ్ మార్క్ ప్రక్క సందులో, నక్కలగుట్ట, హన్మకొండ.
సెల్: 9985410935, 9985410955
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 9985411664

ఆంధ్రజ్యోతి
కార్ అండ్ బైక్ రేస్



ఫిబ్రవరి నెల కూపన్ నంబర్ - 2

పాఠకుని పూర్తి పేరు : ....
డోర్ నెంబరు : ....
వీధి పేరు : ....
గ్రామం / పట్టణం : ....
మండలం : ....
జిల్లా : ....
పోస్టల్ పిన్‌కోడ్ : ....
ఫోన్ నంబర్ : ....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది ఫిబ్రవరి నెల రెండవ కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.



నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.
* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.

కూపన్లు పంపవలసిన చిరునామా
అడ్రస్ : ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్
సర్వే నెం. 1054, మడికొండ, జిల్లా హనుమకొండ, పిన్‌కోడ్-506142
అసిస్టెంట్ మేనేజర్ (సర్క్యులేషన్) సెల్ : 9985411664, బ్రాంచ్ మేనేజర్ : 9985411661



వివరాలు వెల్లడిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

మావోయిస్టు ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ లొంగుబాటు

వరంగల్ క్రైం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ వంజెం కేషా అలియాస్ జెన్ని శుక్రవారం వరంగల్ పోలీసకమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది. ఈ మేరకు శుక్రవారం కమిషనరేట్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని పామెడ్ మండలంలోని రాసపల్లి గ్రామానికి చెందిన కేషా తండ్రి హిడ్మా సైతం మావోయిస్టు పార్టీలో పనిచేశాడు. బాల్యంలోనే మావోయిస్టు పార్టీ సభ్యులతో పరిచయం కావడంతో 2016లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టె కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరి పున్నెం జోగ ఆధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసింది. అదే సంవత్సరం పార్టీ నాయకత్వం అబుజ్‌మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణరెడ్డికి ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పార్టీ నియమించింది. 2021లో గొత్తికోయ ఏరియా కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2022లో ప్రస్తుతం మహారాష్ట్ర జైలులో ఉన్న ఏరియా కమిటీ సభ్యుడు రమేశ్‌ను వివాహం చేసుకొని ఉత్తర బస్తర్ డివిజన్‌లో పనిచేసింది. 2024 ఏప్రిల్‌లో తిరిగి సత్యనారాయణరెడ్డికి ప్రొటెక్షన్ గ్రూపు మహిళా కమాండర్‌గా బాధ్యతలు చేపట్టింది. కొహిలబేడా పోలీస్‌స్టేషన్‌తోపాటు అబుజ్‌మడ్ ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఇద్దరు పోలీస్ అధికారులు మరణించిన ఘటనలో కేషా నిందితురాలిగా ఉందని సీపీ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకానికి ఆకర్షితులై కేషా లొంగిపోయిందని, ఆమె పై రూ.4లక్షల ప్రభుత్వ రివార్డు ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మనాన్ భట్, కాజీపేట ఏసీపీ తిరుమల్, సీఐలు పుల్యాల కిషన్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

వరంగల్ మెడికల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనట్లు ఎన్నికల అధికారి కన్నెలాల్, సహాయ ఎన్నికల అధికారి పురుషోత్తం తెలిపారు. 2025 మార్చి 20లోగా రూ.600 చెల్లించి సభ్యత్వంతో పాటు గుర్తింపుకార్డు పొందిన వారే అర్హులన్నారు. 2025-28 కాలానికిగాను నూతన కార్యవర్గం ఎంపిక కోసం మే 4 పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక అధ్యక్ష స్థానం, కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి, హోల్‌సేల్ వింగ్ ప్రెసిడెంట్, రిటైల్ వింగ్ ప్రెసిడెంట్ పదవుల కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బైలా మార్పుకోరుతూ కోర్టుకు?

గత పాలకవర్గం ఏకగ్రీవంగా కొందరే పోటీ చేసే విధంగా అసోసియేషన్ నిబంధనలో బైలాను మార్చారని ఆరోపిస్తూ కొందరు సభ్యులు ఎన్నికలు వాయిదా వేయాలని కోర్టుకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఎన్నికల అధికారులకు నోటీసులు జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియ వాయిదా పడినట్లు సమాచారం గత పాలకవర్గం అసోసియేషన్ నిధుల విషయంలో కూడా ఇంతవరకు ఆడిట్ జరగలేదని సభ్యులు ఆరోపిస్తున్నారు. దీంతో వరంగల్ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు వాయిదా పడినట్లు తెలుస్తోంది.

భద్రకాళి చెరువు మట్టిని సద్వినియోగం చేసుకోవాలి

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ కలెక్టరేట్, ఫిబ్రవరి21(ఆంధ్రజ్యోతి): భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఇటుకబట్టీల యజమానులు ఇటుకల తయారీకి, రైతులు తమ పొలాలను సారవంతం చేసుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు, తదితర అంశాలపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీవాకడే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్‌లతో కలిసి కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం సమీక్షించారు. చెరువు పూడికతీత ఎంతవరకు వచ్చింది? రోజుకు ఎంత తరలిస్తున్నారు? మట్టి నాణ్యత, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా? అనే వివరాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కాగా, భద్రకాళి చెరువు పూడికతీత మట్టిలో ఇప్పటివరకు 4లక్షల 60వేల క్యూబిక్ మీటర్లను తీసుకెళ్లేందుకు దరఖాస్తులు వచ్చాయని, ఈ నెల 28వ తేదీ వరకు గడువు ఉన్నందున మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ ఈఈ శంకర్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని తరలించేందుకు రూట్ సర్వేను శనివారం పూర్తి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు త్వరితగతిన మట్టి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు పూడికతీత మట్టి తరలించే, మట్టి తీసుకెళ్లేందుకు వచ్చే వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అప్రోచ్ రోడ్లు ఉండాలన్నారు. వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా అధికారులు తగిన ఏర్పాట్లను చేయాలన్నారు. మూడు షిఫ్టులలో పూడికతీత మట్టిని తరలించాలన్నారు. మట్టి తరలింపు సందర్భంగా చెక్‌పోస్టును ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, వరంగల్‌జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణితోపాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయాలి

నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో డీఆర్డీఏ, వి-హబ్ ప్రతినిధులతో దామెర మండలం ల్యాదెళ్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై శుక్రవారం కలెక్టర్ ప్రావీణ్య సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. నైపుణ్య అభివృద్ధికి, ఉత్పత్తి తయారీకి సంబంధించి వార్షిక ప్రణాళికను సమన్వయంతో రూపొందించాలన్నారు. వివిధ శాఖలను సమన్వయంతో పనిచేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గ పరిధిలోని మహిళా గ్రూపులకు ఏయే అంశాల్లో శిక్షణను నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు.డీఆర్‌డీఏ-విహబ్ ఆధ్వర్యంలో ల్యాదెళ్లలో నైపుణ్యాభివృద్ధి, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో మహిళలకు జ్యూట్‌బ్యాగ్‌ల తయారీ, ఫుడ్‌ప్రాసెసింగ్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్, బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్, తదితర అంశాల్ల శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో శిక్షణ అనంతరం మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ నెలకొల్పడానికి ఉన్న అవకాశాలను వి-హబ్ సహకారంతో అంచనా వేసేందుకు వి-హబ్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయగా, అక్కడ పరిశీలించిన అంశాలు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ మేన శ్రీను, వి-హబ్ డైరెక్టర్ జాహెద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహ సజ్జ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో వ్యక్తిత్వ వికాసం

- అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కిరణ్
- నిట్‌లో ప్రారంభమైన ఆల్ ఇండియా ఇంటర్ నిట్ టోర్నమెంట్



టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కిరణ్, ఇతర క్రీడా ప్రతినిధులు, మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న వరంగల్ ఎన్ఐటీ క్రీడాకారిణులు

హనుమకొండ, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి) : క్రీడలతో వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని, క్రమశిక్షణ, టీమ్ వర్క్, మానసిక ఆరోగ్యం పెంపొందించడంలో క్రీడలు ఎంతో దోహదపడతాయని అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు జీఆర్ కిరణ్ అన్నారు. వరంగల్ నిట్ క్యాంపస్‌లోని స్టేడియంలో శుక్రవారం ఆల్ ఇండియా ఇంటర్ నిట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. వాలీబాల్, హ్యాండ్‌బాల్, యోగా అంశాలలో మూడు రోజుల పాటు ఈ క్రీడా పోటీలు జరుగుతాయి. ముఖ్య అతిథిగా హాజరైన కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు శారీరక దృఢత్వం కూడా ఎంతో ముఖ్యమని, అందు కోసం తమకు నచ్చిన క్రీడల్లోవారు పాల్గొనాలని సూచించారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు విజయం కోసమే కాకుండా క్రీడాస్ఫూర్తిని ఆస్వాదించాలన్నారు. ప్రతిభావంతులైన వాలీబాల్ క్రీడాకారులకు వరంగల్ పుట్టినిల్లు అన్నారు. ఎన్ఐటీ నుంచి కూడా పలువురు క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, ఫిట్‌నెస్‌కు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వరంగల్ నిట్ సెంటర్ ఫర్ స్పోర్ట్స్ యాక్టివిటీ (ఎస్ఏసీ) అధిపతి ప్రొఫెసర్ పి.రవికుమార్ విద్యార్థులు క్రీడాకార్యక్రమాల్లోపాల్గొని శారీరకంగా దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. వరంగల్ ఎన్ఐటీలో విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు అనువైన వాతావరణం, అత్యుత్తమమైన సదుపాయాలు ఉన్నాయన్నారు.

పోటీల వివరాలు

ఈ టోర్నమెంట్‌లో దేశంలోని వివిధ ఎన్ఐటీల నుంచి 775 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. వీరిలో 461 మంది పురుషులు, 314 మంది మహిళలు ఉన్నారు. హ్యాండ్‌బాల్ పోటీల్లో 13 పురుషుల, 6 మహిళా జట్లు, వాలీబాల్ ఈవెంట్లలో 14 పురుషుల, 16 మహిళ జట్లు, యోగాలో 14 పురుషుల, 12 మహిళా జట్లు పాల్గొంటున్నాయి. వాలీబాల్, హ్యాండ్‌బాల్ పోటీలు తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్, తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ పర్యవేక్షణలో యోగా పోటీలు తెలంగాణ యోగా అసోసియేషన్ పర్యవేక్షణలో జరుగుతాయి. 30 మంది జాతీయ స్థాయి మ్యాచ్ అధికారులు 40 మంది స్పోర్ట్స్ అధికారులు ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. తొలుత టోర్నమెంట్ ప్రారంభ సూచనగా స్టేడియం ముందు కిరణ్ క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ ఎన్ఐటీల నుంచి వచ్చిన క్రీడాకారులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ విశేషంగా ఆకట్టుకున్నది. విద్యార్థులు ట్రాక్‌సూట్‌లో క్రీడా పతాకాలను ధరించి ఈమార్చ్ ఫాస్ట్‌లో పాల్గొన్నారు. క్రీడాకారులకు నిట్ క్యాంపస్‌లోన భోజన, వసతి ఏర్పాట్లు కల్పించారు. ఉదయం జరగాల్సిన టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం సాయంత్రం జరిగింది. టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వివిధ నిట్‌ల నుంచి విచ్చన వివిధ జట్ల వివరాలను నమోదు చేసుకునేందుకు కౌంటర్లను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ఎన్ఐటీల్లో 20 క్రీడల్లో ఈ అఖిలభారత స్థాయి క్రీడా పోటీలు జరుగుతుండడంగా వరంగల్ నిట్‌లో వాలీబాల్, హ్యాండ్‌బాల్, యోగలలో పోటీలు జరుగుతున్నాయి.

ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థినులకు అస్వస్థత

ఆర్‌డీ కళాశాలలో కలకలం
ప్రైవేట్ ఆస్పత్రికి తరలింపు

వరంగల్ క్రైం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఫుడ్ పాయిజన్‌తో హనుమకొండ కిషన్‌పురలోని ఆర్‌డీ ఇంటర్ మహిళా కళాశాల విద్యార్థినులు అస్వస్థత గురైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థినుల తల్లితండ్రుల కథనం ప్రకారం.. గురువారం మధ్యాహ్నం భోజన సమయంలో క్యాలీఫ్లవర్, పెరుగుతో భోజనం చేసిన విద్యార్థినులకు సాయంత్రం 4గంటల ప్రాంతంలో కళ్లు తిరగడం, వాంతులు అవుతుండటంతో కళాశాల యాజమాన్యం కాజీపేట 100 ఫీట్ల రోడ్డులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించింది. విద్యార్థినులు కోలుకోవడంతో అదే రాత్రి హాస్టల్‌కు విద్యార్థినులకు తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం అదే ఆస్పత్రికి 23 మంది విద్యార్థినులను తీసుకెళ్లి విద్యార్థినుల చేతులకున్న ఐవీ క్యాన్‌లను తొలిగింపజేసి హాస్టల్‌కు తీసుకొచ్చారు. అనంతరం తల్లితండ్రులకు సమాచారం ఇచ్చారు. హాస్టల్‌కు చేరుకున్న విద్యార్థినుల తల్లితండ్రులు యాజమాన్యాన్ని నిలదీయగా ప్రాధేయపడటంతో శాంతించారు. అస్వస్థతకు గురైన 23 మందిని తల్లిదండ్రులతో ఇంటికి పంపించారు. 23 మంది విద్యార్థుల్లో భూపాలపల్లి జిల్లాకు చెందిన తేజస్విని అనే విద్యార్థిని ఆరోగ్యం పూర్తిగా కుదుటపడకపోవడంతో ఆమెను తల్లితండ్రులు సుబేదారిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం చేయిస్తున్నారు. టీజీవీపీ, బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు ఆస్పత్రిలో ఉన్న తేజస్వినిని పరామర్శించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

హనుమకొండ కలెక్టరేట్/వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఫిబ్రవరి 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలన్నారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్‌హాల్ నుంచి కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 24పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, అందుకు సంబంధించిన ప్రాథమిక సౌకర్యాల కల్పనలో భాగంగా తాగునీరు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ సిబ్బందికి పాసులు జారీ చేశామని, రెండు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, విధులు నిర్వహించే 18 మంది పీవోలు, 18 ఓపీలో, 16 మైక్రో అబ్జర్వర్లకు మొదటి విడత శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రెండో విడత శిక్షణను సోమవారం నిర్వహిస్తామని స్లిప్పుల పంపిణీ ఈ నెల 25లోపు పూర్తిచేస్తామని తెలిపారు. పోలింగ్ సామగ్రి రవాణాకు 6రూట్లను ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ సత్యశారద తెలిపారు.

ఆస్పత్రికి వైద్య మండలి నోటీసులు

వరంగల్ మెడికల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని లక్ష్మీ నరసింహ హాస్పిటల్ నకిలీ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీలను ప్రోత్సహిస్తోందని తెలంగాణ వైద్య మండలి రిజిస్ట్రార్ డాక్టర్ లాలయ్య కుమార్, చైర్మన్ డాక్టర్ మహేశ్‌కుమార్‌లు నోటీసులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సైదాపూర్ గ్రామంలో ఆర్ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఇన్‌ఫెర్టిలిటీ క్యాంప్ ఏర్పాటు చేసి ప్రోత్సహించినట్లు వచ్చిన వార్త ఆధారంగా ఎన్ఎంసీ, టీజీఎంసీ చట్టం ప్రకారం పదిరోజుల్లో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి అనుమతి పత్రాలతోపాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ పత్రాలను ఆస్పత్రిలో పని చేస్తున్న డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ అక్షిత, డాక్టర్ తేజస్విలను వివరాలు సమర్పించాలని ఆదేశించింది. నిర్దేశించిన సమయంలో సర్పించడంలో విఫలమైనా, ఎలాంటి సమాధానం లేదని నిర్ధారించి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

పరిశోధన వనరులను సద్వినియోగం చేసుకోవాలి

- కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం
- వర్సిటీలో లైబ్రెరీ సైన్స్ విభాగం జాతీయ సదస్సు

కేయూ క్యాంపస్ ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పరిశోధనా వనరులను అందరూ సద్వినియోగం చేసుకుని సమాజానికి ఉపయోగపడే అంశాలను అందించి, అభివృద్ధికి దోహదపడాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉద్బోధించారు. శుక్రవారం కేయూ లైబ్రరీ సైన్స్, కేయూ ప్రధాన గ్రంథాలయం సంయుక్త నిర్వహణలో జాతీయ సదస్సు జరిగింది. కేయూ సెనెట్ హాల్‌లో 'వన్ నేషన్ వన్ సబ్‌స్ర్కిప్షన్' అనే అంశంపై జరిగిన సదస్సుకు లైబ్రరీ మెంబర్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ సీజే శ్రీలత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ.. వన్ నేషనల్ వన్ సబ్‌స్ర్కిప్షన్‌తో అందరికీ అందుబాటులో పరిశోధన వనరులు లభిస్తాయని చెప్పారు. ఆర్థిక, సమయ, విశ్లేషణ, వ్యవస్థాపరమైన పరిశోధన అడ్డంకులను అధిగమించాలని సూచించారు. పరిశోధనలు విజ్ఞాన సమపార్జనకు తోడ్పడుతాయని చెప్పారు. తక్కువ శ్రమ, ఖర్చుతో సెకండరీ డేటాను పొందాలని చెప్పారు. ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలు పెరుగాలని అన్నారు. కాగా, బెంగళూరులోని ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్ డైరెక్టర్ ప్రొఫెసర్ దేవిక పి.మడాలి కీలక ప్రసంగం చేశారు. గతంలో చాలా జర్నల్స్ కొద్దిమందికి మాత్రమే అందుబాటులో ఉండేవన్నారు. వన్ నేషన్ వన్ సబ్‌స్ర్కిప్షన్‌తో జర్నల్స్ ఎక్కువగా అందుబాటులోకి వచ్చాయన్నారు. దేశంలోని అన్ని వ్యక్తిగత విభాగాలకు చెందిన ప్రముఖ ప్రచురణ కర్తల నుంచి ఈ పరిశోధన జర్నల్స్‌కు ప్రాధాన్యత పెరుగుతోందని అన్నారు. 2047 నాటికి ఆత్మనిర్భర్, వికాసిత్ భారత్‌దిశగా అడుగులు వేస్తుందని చెప్పారు. సదస్సులో కేయూ ఓఎస్‌డీ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, వివిధ విభాగాల డీన్లు తాళ్లపల్లి మనోహర్, గాదె సమ్మయ్య, జి.హన్మంతు, పి.అమరవేణి, ఎం. శ్రీనివాస్‌లు మాట్లాడారు. సదస్సుకు డాక్టర్ ఎన్‌శ్రీలత స్వాగతం పలుకగా లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జావేర్ వందన సమర్పణ చేశారు. సదస్సుకు కన్వీనర్‌గా డాక్టర్ బి.రాధికారాణి వ్యవహరించారు.



లైబ్రరీ సైన్స్ జాతీయ సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, డీన్లు

లిఫ్ట్ మరమ్మతు చేస్తుండగా..

- జారి పడిన మెకానిక్
- రక్షించిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది

గిర్మాజీపేట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): లిఫ్ట్ మరమ్మతు చేస్తూ పట్టుతప్పి మెకానిక్ సెల్లారులో పడి గాయపడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం వరంగల్ నగరంలోని ఓ హోటల్‌లో జరిగింది. సకాలంలో అగ్నిమాపక నివారణ సిబ్బంది, పోలీసులు స్పందించి ఆస్పత్రికి తరలించడంతో మెకానిక్‌కు ప్రాణాపాయం తప్పింది. స్థానిక ఇంతేజార్‌గంజ్ పోలీసులు కథనం ప్రకారం.. వరంగల్ రైల్వేస్టేషన్ రోడ్డులోని గ్రాండ్ గాయత్రి హోటల్‌లో శుక్రవారం లిఫ్ట్ మరమ్మతు చేస్తుండగా మెకానిక్ అంజి లిఫ్ట్ కేబుల్స్ పైనుంచి సెల్లార్‌లో పడ్డాడు. సెల్లార్‌లోని లిఫ్ట్ చాంబర్ పెద్ద గోడతో మూసి ఉంది. అందులో పడిన అంజి బయటకు రాని పరిస్థితి నెలకొంది. స్పందించిన సీఐ షుక్రూ అగ్నిమాపక సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే లిఫ్ట్ మరమ్మతు సిబ్బంది డ్రిల్లింగ్ మిషన్‌తో సెల్లారు గోడను పగలగొట్టడం ప్రారంభించారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది రంధ్రం ద్వారా అంజితో మాట్లాడుతూ ధైర్యం చెప్పారు. అరగంట పాటు డ్రిల్లింగ్ మిషన్‌తో చేసిన రంధ్రం ద్వారా అంజిని బయటకు తీసి అంబులెన్స్‌లో ఎంజీఎంకు తరలించారు. ఈ సంఘటనలో అంజి కాలు విరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై బాధితుల నుంచి ఇంకా ఫిర్యాదు రాలేదని సీఐ చెప్పారు.



గోడకు చేసిన రంధ్రం ద్వారా అంజిని బయటకు తీస్తున్న దృశ్యం



గాయపడిన అంజిని ఎంజీఎం ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

వరంగల్ మార్కెట్ ధరలు (రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు (బిల్టీ రకం)	2370	2100
పల్లికాయ (సూక)	6600	4600
పల్లికాయ (పచ్చిది)	5500	3100
కందులు	7272	5540
పెసళ్లు	7029	4645
పత్తి	6810	5800
పసుపు (కాడి)	-	-
పసుపు (గోల)	-	-
తేజ మిర్చి	13700	9000
తేజ ఏసీ	-	-
వండర్‌హాట్	16500	11500
ఎల్లో మిర్చి	17000	15000
యూఎస్341	13300	11500
దేశీ	26000	20500
దీపిక	16400	15245
తాలు మిర్చి	6500	3000

- వరంగల్ వ్యవసాయం



WANTED
★ Marketing/Sales Executives, Natural, Organic Cold Pressed Cooking Oils & Foods/ Grocery products related, Exp : 0-2yrs, (Sal :8K-15K), Resumes send to Mail:veghannaturals@gmail.com or Whatsapp to : 9919911016. Veghan Natural and Beverages Pvt.Ltd.Rampur indl.Area, Hanamkonda
AJW-5774

WANTED
★ హనుమకొండ లో మా సంస్థ యందు పని చేయుటకు 3 వీలర్ బ్యాక్ డ్రైవర్ మరియు సప్లై బాయ్ కావలెను. మంచి వేతనం ఇవ్వబడును. Cont..9666717040
AJM-13160

WANTED
★ వెంటనే కావలెను. మొబైల్ టెక్నీషియన్స్/సేల్స్ పర్సన్స్ (Age Below 30 Yrs.) M/F with/ without Exp. Cont : Teja Mobile Store, Opp :B.Ed College, HNK. Cont : 7673946689
AJW-226398

WANTED
★ P.S. హెల్పింగ్ హ్యాండ్ యూట్యూబ్ చానెల్ ప్రమోషన్ చేయుట కొరకు 30 మంది (Females) కావలెను. జీతం : 15,000/-. సంప్రదించండి 8897361521
AJW-226220

సెక్యూరిటీ గార్డ్సు కావలెను
★Hunter Road, Hnk, Wgl నందు గల Show Rooms Apartments నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్సు వెంటనే కావలెను. జీతం : 10,000/- to 15,000+ ESI, EPF.సంప్రదించండి 8978459111
AJW-479

TO - LET
★ వరంగల్ అండర్ బ్రిడ్జి దగ్గరున్న, పద్మశాలి సంఘము దగ్గర 1000 sft. విశాలమైన 2bhk నివాసమునకు & ఆఫీసుకు కార్ పార్కింగ్‌తో ఫస్ట్ ఫ్లోర్ గృహము అద్దెకు ఇవ్వబడును. ఫోన్:9440170497
AJH-1183

PLOT FOR SALE
★ ములుగు రోడ్డు దగ్గరలో ఆరేపల్లి NSR & ప్రతిమ హాస్పిటల్స్‌కు దగ్గరలో & పరిసర ప్రాంతాలలో (30 kms) లోపు ప్లాట్లు, ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్, వ్యవసాయ భూములు అమ్మబడును / కొనబడును. సంప్రదించండి 9281141001.
AJW-4050

PLOTS FOR SALE
★ వరంగల్ మట్టేవాడ రెవెన్యూ విలేజ్ గాంధీ నగర్ రోడ్ నెం-1 దాక్టర్స్ కాలనీ-2 లో సర్వే నెం-411 East Face 30"Ft రోడ్ 196 చ॥గ॥ ప్లాటు అమ్మబడును. సంప్రదించండి 9502493450
AJW-226394

HOUSE FOR SALE
★ వరంగల్ మట్టెవాడలోని రేటులపల్లి వాడలో తూర్పు ముఖముతో గల పాత ఇల్లు 113 Sq.Yrds పక్కా రిజిస్ట్రేషన్ గలది అమ్మబడును. సంప్రదించండి 8331888842
AJW-226218

FLAT FOR SALE
★ వరంగల్ R.T.O ఆఫీస్ 200Ft రోడ్ & నాయుడు పెట్రోల్ పంప్ జంక్షన్ దగ్గరలో బిల్డింగ్ అమ్మకానికి కలదు. ఈస్ట్‌ఫేస్ 3 BHK 180 గజాల & వెస్ట్‌ఫేస్, 160 గజాలు 2 BHK. సంప్రదించండి 9849018863, 9000139009.
AJW-5769

స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్ కేర్ సర్వీస్
★ స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్ / హోమ్‌కేర్ సర్వీస్ 24గం॥ 12గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి మీ ఇంటి వద్దకే అనుభవం గల వర్కర్లని స్త్రీలను/లను పంపించగలము. సంప్రదించండి 8186926067, 8977263124
AJW-5773

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడిఓటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985411677
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232
3+2 స్కీం కలదు

అద్దెకు వ్యవసాయ డ్రోన్లు



సేవలతో ఉపాధి పొందుతున్న యువత
- మందుల పిచికారీకి గాను ఎకరానికి రూ.500 అద్దె
- వినియోగించుకునేందుకు ముందుకు వస్తున్న రైతులు
- పే లోడ్‌ను బట్టి ఒక్కో డ్రోన్ ఖరీదు రూ 5.లక్షల నుంచి రూ.12 లక్షలు

ఉమ్మడి జిల్లాలో అందుబాటులో 15 డ్రోన్లు

హనుమకొండ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయంలో యాంత్రీకరణ పెరుగుతోంది. సాగులో సంచలనాత్మక మార్పుల్లో భాగంగా అందుబాటులోకి వచ్చిన వ్యవసాయడ్రోన్లు.. ఇప్పుడు పచ్చని పంటలపై చక్కర్లు కొడుతున్నాయి. తక్కువ ఖర్చుతో సమర్థవంతంగా పంటలకు ఎరువులు, పురుగు మందులను పిచికారీ చేయడానికి, విత్తనాలను చల్లడానికి రైతులు వీటిని అద్దెకు తీసుకుంటున్నారు. డ్రోన్‌ల ద్వారా రైతులకు వ్యవసాయ పనులు చేసిపెట్టేందుకు కొన్ని గ్రామాల్లోని యువకులు దీనిని ఒక ఉపాధిగా మార్చుకుంటున్నారు. సంప్రదాయ పద్ధతుల్లో పురుగుల మందు పిచికారీ చేసే పద్ధతులకు.. ఈ డ్రోన్ విధానం సరసమైన, సమర్థవంతమైన, సురక్షితమైన, ఆధునాతన ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతోంది.

కూలీల కొరతతో..

పంట పొలాల్లో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను చల్లడానికి సంప్రదాయ పద్ధతిలో కూలీలను పెట్టుకున్నట్లయితే ఖర్చు తడిసిమోపెడ వుతోంది. ఒక్కో వ్యవసాయ కూలీకి రోజుకు కూలీగా రూ. 500 నుంచి రూ.1000 వరకు చెల్లించాల్సి ఉంటుంది. అయినా కూలీల కొరత వల్ల వారు కూడా కొన్ని సందర్భాల్లో దొరకడం లేదు. దీనికి తోడు రైతులు లేదా కూలీలు పురుగుల మందులు, ఎరువులు చల్లే క్రమంలో వాటి ప్రభావం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. రైతులు ఇంతకు ముందు తైవాన్ స్ప్రే మిషన్లను వాడుతున్నారు. వీటి వల్ల హానికరమైన రసాయనాల వల్ల దీర్ఘకాలిక చర్మ, శ్వాసకోశ సంబంధ వ్యాధుల బారిన పడుతున్నారు. పైగా యంత్రానికి రూ.1000, అదనపు బ్యాటరీకి రూ.4వేలు పెట్రోల్‌కు రూ.8వేల చొప్పున వెచ్చించాల్సి వస్తోంది. ఇది రైతులపై అధిక ఆర్థిక భారాన్ని మోపుతోంది. దీంతో పిచికారీ ప్రక్రియ అనేది ఖరీదైందిగా, ప్రమాకరమైదిగా మారిపోయింది. అదే మందుల పిచికారీకి లేదా పొలాల్లో ఇతర సస్యరక్షణ చర్యలకు డ్రోన్ సేవలను వినియోగించుకున్నట్లయితే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ఒకరానికి సగటున రూ.600 వరకే ఖర్చవుతోంది.

ఉపాధి

డ్రోన్‌సేవలను వినియోగించుకోవడానికి రైతులు ముందుకు వస్తుండడం తో గ్రామాల్లోని యువ రైతులు వాటిని కొనుగోలు చేసి తమ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు ఇతర రైతులకు అద్దెకు ఇవ్వడం ద్వారా అదనపు ఉపాధిని పొందుతున్నారు. సాధారణంగా ఒక డ్రోన్ పేలోడ్‌ను బట్టి ధర రూ.5లక్షల నుంచి రూ.12లక్షల వరకు ఉంటుంది. ఉదాహరణకు కేవలం పురుగు మందులను చల్లడానికి మాత్రమే అయితే దానికి అమర్చే పేలోడ్‌ను బట్టి ధర రూ.5లక్షల వరకు ఉంటుంది. అలా కాకుండా డ్రోన్ ద్వారా బహుముఖ సేవలను పొందాలనుకుంటే అందుకు అవసరమైన పేలోడ్‌లను అదనంగా జతచేసుకుంటూ వెళితే వాటి ధర క్రమంగా పెరుగుతూ ఉంటుంది. ఐదు నుంచి పది ఎకరాలు ఆపైన పొలం ఉన్న మధ్య, సంపన్న రైతులు సంప్రదాయ పిచికారీకి అయ్యే ఖర్చును తగ్గించుకునేందుకు ఏకంగా డ్రోన్లనే కొనుగోలు చేస్తున్నారు. పంట సీజన్లో వారు తమ పొలాల కోసం ఈ డ్రోన్లను వినియోగించుకోవడంతో పాటు ఇతర రైతులకు అద్దెకు ఇస్తున్నారు. డ్రోన్ యజమానులే అవసరమైన ఇతర రైతుల పొలాల్లో పిచికారీ చేయడం లాంటి సేవలను డ్రోన్లతో అందించి ఎకరానికి రూ.500 చొప్పున చార్జి తీసుకుంటున్నారు. ఇది పేద, మధ్య తరగతి రైతులకు కూడా ఎంతో లాభదాయకంగా ఉంటోంది. దీనితో ఇప్పుడిప్పుడే చాలా మంది రైతులు అద్దె ప్రాతిపదికపై వాడుకునేందుకు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 15పైగా డ్రోన్లు అమ్మకమయ్యాయి. మరో 5 డ్రోన్లను రైతులకు సర్విస్ కోసం అందుబాటులో ఉంచారు. డ్రోన్లను కొనుగోలు చేసిన రైతులు వారు వాడుకోవడంతో పాటు ఇతర రైతులకు అద్దెకు ఇస్తున్నారు. దీని ద్వారా పంట సీజన్‌లో రోజుకు రూ. 1000 నుంచి రూ. 2000 వరకు ఆదాయం పొందుతున్నారు. పంట సీజన్‌లో డిమాండ్‌ను బట్టి ఇంతక్నా ఎక్కువే ఆర్జిస్తున్నారు. డ్రోన్లు కొనుగోలు చేయాలని ఆసక్తి ఉన్న వారు హైదరాబాద్‌కు చెందిన అకాడమీ వారిని 9052999365 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చు. వారే శిక్షణకూడా ఇస్తారు.



పిచికారీకి డ్రోన్ సిద్ధం చేస్తున్న ఆపరేటర్

రైతుల నుండి డిమాండ్ పెరుగుతోంది

బీటెక్ పట్టభద్రుడైన నేను ఓ బ్యాంక్‌లో సేల్స్ మేనేజర్‌గా పని చేస్తూనే డ్రోన్‌ను అద్దెకు నడుపుతున్నా. హైదరాబాద్‌లోని ఎన్ఐపీహెచ్ఎం-మారుత్ అకాడెమీలో డ్రోన్ ఆపరేటింగ్‌పై శిక్షణ తీసుకున్నా. మారుత్ ఏజీ 365 డ్రోన్ ద్వారా మా ఆరెకరాల్లోని పంటలకు పిచికారీ చేయడంతో పొరుగు రైతులకు కూడా అద్దె విధానంలో డ్రోన్ సేవలను అందిస్తున్నా. ఇలా రెండు నెలలుగా సుమారు 100ఎకరాలకుపైగా పొలాలకు పిచికారీ చేసి.. రెండు నెలల్లో రూ.లక్ష సంపాదించా. రైతుల స్పందన వస్తోంది. రోజుకు 10 నుంచి 15 ఎకరాలు పిచికారీ కోసం ఆర్డర్లు రావడం మొదలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మద్దతు ఉంటే వరంగల్‌లోని రైతులకు డ్రోన్ సేవలను మరింత విస్తృతంగా అందించగలుగుతా.

- అన్వేష్, డ్రోన్ యజమాని, యువరైతు, ఊరుగొండ, ఆత్మకూరు



కాకతీయుల వారసుడు పెళ్లికొడుకాయెనే..

- ఖజురహోలో అంగరంగవైభవంగా కమల్‌చంద్ర వివాహం
- 2022లో మొదటి సారి ఓరుగల్లుకు వచ్చిన బంజ్ దేవ్
- 700 ఏళ్ల తర్వాత కాకతీయ గడ్డపై కాలిడిన వారసుడీయన..



అంబారిపై కమల్ చంద్ర బంజ్ దేవ్

హనుమకొండ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : కాకతీయుల రాజవంశంలో 22వ వారసుడైన కమల్ చంద్ర భంజ్ దేవ్ వివాహం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. బస్తర్ మహరాజు అయిన బంజ్ దేవ్.. నాగోడ్ యువరాణి భువనేశ్వరిని వివాహమాడారు. ఖజురహోలో జరిగిన ఈ వేడుకకు దేశంలోని వివిధ రాజ్యాల ప్రముఖులు హాజరయ్యారు. వివాహ వేడుకల్లో భాగంగా మాతా దంతేశ్వరి అమ్మవారికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మహిళా పోలీసు దళం తుపాకీ పేల్చి గౌరవ వందనం సమర్పించింది. వివాహం కోసం ప్రత్యేకంగా మూడు విమానాలు, రెండు హెలీకాప్టర్లు ఏర్పాటు చేశారు. ఏనుగు అంబారీ, ఒంటెల ప్రదర్శన గిరిజనుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారం రోజులుగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పేరొందిన కళాకారులు తమ ప్రదర్శనలు ఇచ్చారు. శనివారం వరంగల్‌కు చెందిన గజ్జెల రంజిత్ బృందం ఆధ్వర్యంలో పేరిణి నృత్యప్రదర్శన జరగనుండగా.. వరంగల్‌కు చెందిన చరిత్రకారుడు, టార్చ్ సంస్థ కార్యదర్శి అరవిండ్ ఆర్యా ఈ వివాహవేడుకల్లో పాల్గొంటున్నారు.

2022లో వరంగల్ వచ్చిన వారసుడు

కాకతీయుల వారసుడు కమల్ చంద్ర బంజ్ దేవ్ 2022 జూలై 7న మొదటి సారి ఓరుగల్లుకు విచ్చేశారు. కాకతీయ వైభవ సప్తాహం ఉత్సవాల్లో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా బంజ్ దేవ్ రాగా.. 700 ఏళ్ల తర్వాత కాకతీయుల రాజవంశం నుంచి 22వ తరం వారసుడిగా తమ పూర్వీకులు ఏలిన ఓరుగల్లు గడ్డపై ఆయన అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ఓరుగల్లు వాసులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ పర్యటనలో భాగంగా ఆయన భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బస్తర్‌లోని తమ ఇలవేల్పు దంతేశ్వరికాగా వరంగల్‌లో కాకతీయుల కొంగుబంగారం భద్రకాళి అమ్మవారని, ఇద్దరూ ఒక్కటేనని నాడు కమల్ చంద్ర బంజ్ దేవ్ వ్యాఖ్యానించడం గమనార్హం.



పెళ్లి కుమారుడుగా కాకతీయుల వారసుడు కమల్ చంద్ర బంజ్ దేవ్

ఓరుగల్లుపై రక్తపు మరకలు

- కత్తులు, రాడ్లతో దుండగుల స్వైరవిహారం
- కుటుంబ తగాదాలు, ఆస్తి, వివాహేతర, భూ సమస్యలతో ఘటనలు
- నిలువరించడంలో పోలీసుశాఖ ఉదాసీనత

ఇటీవల పెరుగుతున్న ప్రతీకార దాడులు





వెంకన్న

జనగామలో వెంకన్న హత్య కేసులో నిందితుల అరెస్టు (ఫైల్)

వరంగల్ క్రైం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మానవత్వం మరచిన వ్యక్తులు కత్తులతో దాడులకు తెగబడుతున్నారు. కర్కశంగా వ్యవహరిస్తూ హత్యాయత్నాలకు పాల్పడుతున్నారు. ఇటీవల జరుగుతున్న ఇలాంటి ఘటనలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో కలకలం రేపుతున్నాయి. ఎలాంటి వణుకు, బెణుకు లేకుండా పగలు, ప్రతీకారాల మాటున నడిరోడ్డుపై కిరాతకంగా కత్తులతో పొడిచి, ఇనుప రాడ్లు, బండ రాళ్లతో తలలపై కొట్టి వ్యక్తులను అంతమొందించి రాక్షస చర్యలకు పాల్పడుతున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గురువారం ఒక్క రోజే మూడుచోట్ల హత్యాయత్నాలు జరగడం ప్రజలను కలవరపెడుతోంది. విచ్చలవిడిగా అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు, గంజాయి విక్రయాలు జరుగుతుండటంతో ఫూటుగా తాగి మద్యం మైకంలో పగలు, ప్రతీకారాల పేరిట చెలరేగిపోతున్నారు. పోలీసుశాఖ నిర్లక్ష్యం వీడి, ఇలాంటి వారి పట్ల కఠినంగా వ్యహరించకపోతే రోజుకో హత్య, హత్యాయత్నం, లైంగికదాడులను చూడాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వరుస ఘటనలతో బెంబేలు

హత్యలు, హత్యాయత్నాలతో ఉమ్మడి వరంగల్ అట్టుడికిపోతోంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని వెస్ట్‌జోన్(జనగామ)లో జనవరి 11న రైల్వేస్టేషన్‌లో కోతులు ఆడిస్తూ జీవనం వెళ్లదీసే మహబూబాబాద్ జిల్లాకు చెందిన బానోతు వెంకన్నను ప్రతీకారం పేరిట గాండ్ల సంపత్ అనే వ్యక్తి మరో ఇద్దరితో కలిసి కత్తులతో పొడిచి, బండ రాయితో మోదీ శవాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టడం కలకలం రేపింది. అలాగే ఓ మహిళ విషయంలో ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య ఏర్పడ్డ వివాదం కారణంగా జనవరి 22న సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అదాలత్ జంక్షన్‌లో సమీపంలో పట్టపగలే ఆటోడ్రైవర్ మాచర్ల రాజ్‌కుమార్‌ను అందరూ చూస్తుండగానే మరో ఆటో డ్రైవర్ వెంకటేశ్వర్లు విచక్షణారహితంగా కత్తితో శరీర భాగాలను ఛిద్రం చేసి హత్య చేయడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈనెల 19న భూపాలపల్లి జిల్లాలో సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తిని గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడిచేసి హత్య చేశారు. తాజాగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని సెంట్రల్ జోన్ పరిధిలో గురువారం ఒక్కరోజే మూడు సంఘటనలు చోటు చేసుకోవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. మట్టెవాడ పీఎస్ పరిధిలోని వాసవి కాలనీలో కోట చంద్రశేఖర్ అనే వ్యక్తి భార్యతో పాటు అత్త, మామను కత్తితో దాడిచేసి హత్యాయత్నం చేయగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే కారులో కాజీపేట నుంచి భట్టుపల్లి మీదుగా ఉర్సు గుట్టకు వెళుతున్న యువ వైద్యుడు గాదె సుమంత్‌రెడ్డిని అమ్మవారిపేట క్రాస్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలైన వైద్యుడు ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చేరాడు. ఇదిలా వుండగా, హసన్‌పర్తి మండలంలోని మడిపల్లిలో రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన అంతర్గత కలహాలు కారణంగా నలుగురు వ్యక్తులపై కత్తులు, రోకలిబండతో దాడిచేయగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

జోరుగా మద్యం, గంజాయి విక్రయాలు

హత్యలు, హత్యాయత్నాలు మద్యం, గంజాయి మత్తులో జరిగినట్లుగానే పోలీసుల విచారణలో తేలింది. బస్టాండ్, రైల్వేస్టేషన్‌ల పరిధిలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లల్లో తెల్లవారుజాము వరకు మద్యం, గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలున్నాయి. సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులను మచ్చిక చేసుకుని విచ్చలవిడిగా విక్రయిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా హనుమకొండ బస్టాండ్, వరంగల్ బస్టాండ్, కాజీపేట రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో మద్యం, గంజాయి విచ్చలవిడిగా విక్రయాలు చేస్తున్నారని తెలుస్తోంది. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపైకి దాడులు చేసేందుకు ప్రత్యేక బృందాలు కూడా మద్యం, గంజాయి దందా చేసే వ్యక్తులు నియమించుకున్నారని తెలుస్తోంది.

కొరవడిన ముందస్తు సమాచారం

పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏమి జరుగుతుందనే దానిపై ముందస్తు సమాచారాన్ని సేకరించడంలో పోలీసులు వైఫల్యం చెందినట్లుగా తెలుస్తోంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా నేరం జరిగిన తర్వాత పోలీసులు ఆగమేఘాలమీద స్పందిస్తున్నారు తప్పా.. దానికి కంటే ముందు నేరం జరగకుండా అరికట్టాల్సిన అంశాలపై దృష్టిసారించడం లేదనే అపవాదు పోలీసులపై ఉంది. ఆయా ఠాణాల పరిధిలో ఏమేమి దందాలు జరుగుతున్నాయి..? ప్రజలకు ఎవరితో ప్రమాదం ఉంది..? అధికారులు నేరస్థులతో ఏ విధంగా వ్యవహరిస్తున్నారు..? అనే దానిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకపోవాల్సిన ఫీల్డ్ ఆఫీసర్లు సైతం సమాచారం కోసం పక్కవారిపై ఆధారపడి వారి ఇచ్చిన సమాచారాన్నే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్య తీవ్రతను తగ్గిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తోన్నాయి.

సరిహద్దుల పేరిట విధుల్లో నిర్లక్ష్యం

కమిషనరేట్ పరిధిలోని ఠాణాల మధ్య గెట్ల పంచాయితీలు బాధితులకు శాపంగా మారాయి. హత్యలు, రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు మా ఠాణా పరిధి కాదంటే.. మా ఠాణా పరిధి కాదని.. అసలు విషయాన్ని పక్కకు పెట్టి పంచాయితీని ముందేసుకొని సమస్యలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు పోలీసు అధికారులపై వస్తున్నాయి. ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏదో ఒక చోట సరిహద్దు తగాదా ఉంటోందని బాధితులతో పాటు పోలీసుశాఖలోని కొంత మంది సీనియర్ అధికారులు అంటున్నారు. తాజాగా భట్టుపల్లిలో జరిగిన హత్యాయత్నంలో సైతం ఇద్దరి సీఐల మధ్య ఇదే వాదన జరిగినట్లుగా సమాచారం. కేసు నమోదు చేయడం, దర్యాప్తు, కోర్టులో సాక్ష్యాలను ప్రవేశపెట్టడంలాంటి లొల్లి మాకెందుకని, మా పరిధిలోకి రాదంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. ఎవరి పరిధిలోకి వచ్చినా ప్రమాదం తెలిసినప్పుడు, సంఘటన స్థలాన్ని అధికారి సందర్శించినప్పుడు తప్పించుకోకుండా జీరో ఎఫ్ఐఆర్ చేసి తర్వాత కేసును సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసే వీలుందని కొంత మంది అధికారులు పేర్కొంటున్నారు. గురువారం భట్టుపల్లిలో జరిగిన సంఘటనలో సమీపంలో ఉన్న బెల్టుషాపు నిర్వాహకుడు ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం తీసుకొస్తున్నాడో తెలుసుకొని అదే పోలీస్‌స్టేషన్ పరిధిలోకి హత్యాయత్నం జరిగిన ఏరియా వస్తోందని నిర్ధారించుకొని కేసు నమోదు చేశారని విశ్వసనీయ సమాచారం. పనిచేసే పోలీస్‌స్టేషన్ పరిధిలో హద్దులు కూడా తెలియకుండా పోలీసులు విధులు నిర్వహించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తోన్నారు.

ఇంతింతై.. కళలకు సొంతమై..

- వర్ధన్నపేటలో ఉభయ రాష్ట్రస్థాయి నాటికల పోటీలు
- నేటి నుంచి ఐదురోజుల పాటు నిర్వహణ
- తరలిరానున్న రాష్ట్రస్థాయి కళాకారులు

ప్రారంభోత్సవ కార్యక్రమానికి..


భారతీయ నాటక కళ సమితి ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి 51వ ఆహ్వాన నాటిక పోటీల ప్రారంబోత్స కార్యక్రమానికి సభాధ్యక్షుడిగా స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ముఖ్య అతిథిగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, విశిష్ట అతిథులుగా తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ అధ్యక్షుడు మార్నేని రవీందర్‌రావు, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఆత్మీయ అతిథులుగా కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం, న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు చోల్లేటి రామకృష్ణ హాజరు కానున్నారు.



భారతీయ నాటక కళా సమితి ఆహ్వాన పత్రికతో నిర్వాహకులు

ఇంతింతై.. కళలకు సొంతంగా మారుతోంది వర్ధన్నపేట. 51 ఏండ్ల కిందట 8మందితో నాటికలకు బీజం పడగా.. నేడు అది మహావృక్షంలా ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా విలసిల్లుతోంది. వర్ధన్నపేట పట్టణంలో శివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు భారతీయ నాటికలు ప్రదర్శించనున్నారు. వివిధ రాష్ట్రాల కళాకారులతో ఏటా భారతీయ నాటక కళా సమితి రాష్ట్రస్థాయి నాటిక పోటీలు నిర్వహిస్తోంది. కళలకు వేదికగా వర్ధన్నపేట భారతీయ నాటక కళా సమితి నిలవగా, అర్ధ శతాబ్దం దాటడంతో కళా సమితి సభ్యులకు ఆనందాన్ని తెస్తోంది.

వర్ధన్నపేట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి పండుగను పురస్కరించుకుని ఐదు రోజుల పాటు వర్ధన్నపేట పట్టణంలోనాటకోత్సవాలు ప్రజలకు ఎంతో అలరించనున్నాయి. ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు నాటక పోటీల షెడ్యూల్‌ను ప్రకటించగా, ఐదు రోజులు పూర్తి నాటికలు వేసి, శివరాత్రిన ఇతర కార్యక్రమాలు, బహుమతుల ప్రదానం చేస్తారు. 22న మొదటి ప్రదర్శన విశ్వశాంతి కల్చరల్ అసోసియేన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో స్వేచ్ఛ, రెండో ప్రదర్శన డీఎల్ కాంతారావు పోస్టల్ ఉద్యోగులు, తెనాలి వారి ఆధ్వర్యంలో ది లెస్సన్, 23న కళాంజలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వీడేం మగవాడండీ బాబు, రెండో ప్రదర్శనగా ది అమెచ్యూర్ డ్రమటిక్ అసోసియేషన్ చిలుకలూరిపేట వారి ఆధ్వర్యంలో వర్క్ ఫ్రమ్ హోమ్, 24న ఉషోదయ కళానికేతన్, కత్రపాడు వారి ఆధ్వర్యంలో కిడ్నాప్, రెండో ప్రదర్శనగా మైత్రి కళానిలయం విజయవాడ వారి ఆధ్వర్యంలో బ్రహ్మ స్వరూపం, 25న శ్రీసాయి ఆర్ట్స్ కొలకలూరు వారి ఆధ్వర్యంలో జనరల్ బోగీలు, రెండవ ప్రదర్శనగా కళానికేతన్, వీరన్నపాలెం వారి ఆధ్వర్యంలో ఋతువులేని కాలం, 26న శివరాత్రి పండుగ సందర్భంగా పలు కల్చరల్ ప్రోగ్రామ్స్, విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తారు.




భారతీయ నాటక కళ సమితి ఆడిటోరియం

నాలుగు దశాబ్దాలుగా..

1974లో వర్ధన్నపేట మండలం ఇల్లందలో ఈగ శ్రీహరి, వడ్లకొండ వెంకటయ్య, వేముల ఆంజనేయులు, మల్లూరి రంగయ్య, పోశాల సూర్య నారాయణ, సిరివేలు వెంకట్రామరావు, వనం లక్ష్మీకాంతరావు, వడ్లకొండ ఎల్లగౌడ్ తదితరులు భారతీయ నాటక కళాసమితికి బీజం వేశారు. 1980లో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద నుంచి ఆనాటి తాలుకా కేంద్రమైన వర్ధన్నపేటకు వేదిక మారింది. అప్పట్లో నిర్దిష్టమైన స్థలం, ప్రత్యేక వేదికంటూ లేకపోవడంతో నాటిక పోటీలకు తీవ్ర అవరోధాలు ఏర్పడేవి. దీంతో వడ్లకొండ ఎల్లగౌడ్ దర్శకత్వంలో స్థానిక కళాకారులతో అల్లూరి సీతారామరాజు నాటికను ప్రదర్శించి దాతల ద్వారా విరాళాలు సేకరించారు. అలా అల్లూరి సీతారామరాజు నాటక ప్రదర్శన ద్వారా సేకరించిన డబ్బుతో స్థల సేకరణ చేసి భారతీయ నాటక కళ సమితి శాశ్వత భవనం, నాటికల ప్రదర్శన కోసం ప్రత్యేకంగా వేదికను ఏర్పాటు చేశారు.

కలగానే జాతీయ స్థాయి పోటీలు

గతంలో నాటిక కళా సమితి కమిటీ సభ్యులు ఎంతో కృషి చేసి నాటకాలను రాష్ట్రస్థాయికి చేరేలా కృషిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కళాకారులతో పాటు తమిళనాడుకు చెందిన కళాకారులను తీసుకువచ్చి నాటికలు ప్రదర్శింపచేశారు. సినీ రంగంలో మంచి స్థానాల్లో ఉన్న క్యారెక్టర్ ఆర్టిస్టులను సైతం తీసుకువచ్చారు. కానీ, ప్రస్తుతం హైదరాబాద్ నుంచి మాత్రమే ఎక్కువ శాతం నాటికలు ప్రదర్శించే వారు వస్తున్నారు. దీంతో భారతీయ నాటిక పోటీలు ఇంకా రాష్ట్రస్థాయిలో ఉండిపోయాయి. ఇక జాతీయ స్థాయిలో పోటీలు కళగానే మిగిలిపోయే అవకాశాలు ఉన్నాయా? అంటూ ప్రేక్షకులు చర్చించుకుంటున్నారు. గతంలో విమర్శలు రావడంతో ఇప్పటి ఆహ్వాన పత్రికలో ఉభయ తెలుగు రాష్ట్రాలస్థాయి పోటీలని ముద్రించి చేతులు దులుపుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సైతం కళా సమితి ముందుకు వెళ్తే ఆదరణ బాగుంటుందని సూచిస్తున్నారు.



వెటర్నరీ విశ్వవిద్యాలయం వీసీగా హసన్‌పర్తి వాసి



ప్రొఫెసర్ జ్ఞానప్రకాష్

హసన్‌పర్తి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 66వ డివిజన్ హసన్‌పర్తికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ మంతెన జ్ఞానప్రకాష్‌ను పీవీ.నర్సింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం రాజేంద్ర నగర్ హైదరాబాద్ వైస్ చాన్సలర్‌గా నియమిస్తూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇదే విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్‌గా కొనసాగుతూ అక్టోబరు 2024లో ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం ఆయన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇదే యూనివర్సిటీకి వైస్‌చాన్సలర్‌గా మూడేళ్ల కాలం కొనసాగేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు గుండమీది కోటేశ్వర్‌తో సహా తోటి మిత్రులు హర్షం వ్యక్తం చేసి జ్ఞానప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

బల్దియాలో 'లీకేజీ' బెడద

● ప్రధాన పైప్‌లైన్ మరమ్మతులతో ప్రజల ఇబ్బందులు ● తూతూ మంత్రంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు

వరంగల్ కార్పొరేషన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): బల్దియాలో తాగునీటి కోసం చేపట్టిన స్మార్ట్ సిటీ నిధులు దుర్వినియోగం అవుతున్నారు. ప్రధానంగా ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి వడ్డెపల్లి, కేయూసీ, దేశాయిపేట ఫిల్టర్‌బెడ్‌లకు అందించే నీటి సరఫరాలో పైపులైన్ లీకేజీ వల్ల పెద్ద ఎత్తున నీరు వృథాగా పోతోంది. ఇదే అదనుగా భావిస్తున్న కొందరు కాంట్రాక్టర్లు ప్రధాన పైప్‌లైన్‌తో పాటు నగరంలో సుమారు 250 చోట్ల వృథాగా పోతున్న నీటిని అదుపు చేసేందుకు పనులను దక్కించుకుంటున్నారు. నాసిరకం పనులు చేయడంతో ఒకటి, రెండురోజులకే తిరిగి లీకేజీ అవుతున్నాయి. దేశాయిపేట రోడ్డులో తరుచుగా లీకేజీలు జరగడం కాంట్రాక్టర్లకు, అధికారులకు ఆదాయ వనరుగా మారింది.

40 ఏళ్ల పైపులైన్

కేయూ క్యాంపస్, వడ్డెపల్లి, దేశాయిపేట ఫిల్టర్‌బెడ్ల నుంచి ప్రతీ రోజు విడతల వారిగా నగర ప్రజలకు తాగునీరు సరఫరా అవుతుంటుంది. కానీ ప్రధాన ఫిల్టర్ బెడ్ల నుంచి కాలనీలకు వెళ్లే పైపులైన్‌లు భారీ వాహనాలు, కేబుల్ కనెక్షన్ కోసం తవ్వకాలు, నూతన నిర్మాణాలు జరుపడంతో పగిలిపోయి నీరు వృథాగా పోతోంది. ఈ పైప్‌లైన్‌లను 40 ఏళ్ల కిందట వేయడంతోపాటు నాసిరకం పైపులు వేయడం వల్లనే ప్రస్తుతం నగరంలో చాలాచోట్ల లీకేజీలు ఏర్పడి తాగునీటి సమస్య ఎదురవుతోందని ప్రజలు మండిపడుతున్నారు. వరంగల్ నగరంలో ఎన్ని చోట్ల మరమ్మతులు చేసినా నిత్యం 250 చోట్ల లీకేజీలు అవుతున్నట్టు ఇంజనీరింగ్ అధికారులు వెల్లడించారు. కొందరు అధికారులు, కాంట్రాక్టర్ల అవినీతి వల్ల నగరంలో మంచినీటి లీకేజీల సమస్య వస్తోందని ప్రజలు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో మూడు రోజులకు ఒక మారు మంచి నీరు వస్తోందని, అది కూడా అరగంట కంటే ఎక్కువ సమయం రావడం లేదని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ద్వారా ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పాలకవర్గం, ఇంజనీరింగ్ అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. ఇదే అదునుగా కొందరు కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేసి బిల్లులు కాజేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ యేడు పైప్‌లైన్ మరమ్మతులకు చేసిన ఖర్చుతో కొత్త పైప్‌లైన్ వేయవచ్చని కొందరు అధికారులు చెప్పుకొస్తున్నారు. కొన్ని ప్రాం తాల్లో పైప్‌లైన్ లీకేజీలు కావడం వల్ల మంచి నీటి పైపులలో డ్రైనేజీ వాటర్ కలుస్తున్నట్టు తెలిసింది. ఇటీవల కొత్త లైన్ వేసేం దుకు నిధులు మం జూరైనప్పటికీ అధికారులు, పాల కవర్గానికి మధ్య 'ఒప్పందం' కుదర కపోవడంతో ఆదిలోనే ఆగిపోయినట్టు విశ్వసనీ య సమాచారం.



శివనగర్‌లో పైప్‌లైన్ మరమ్మతు చేసి వదిలేసిన అధికారులు,



కేయూ రోడ్డులో పైప్‌లైన్ లీకేజీ

మడిపల్లి కత్తుల దాడి నిందితులపై కేసు

హసన్‌పర్తి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మడిపల్లిలో గురువారం రాత్రి కత్తులతో దాడి చేసి గాయపర్చిన నలుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వట్టి చేరాలు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ కథనం ప్రకారం... భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన రమేష్, అన్వేష్, కనకయ్య కుటుంబసభ్యులు గురువారం మడిపల్లిలోని సమీప బంధువుల వివాహవేడుకలకు హాజరయ్యారు. వివాహ వేడుకల అనంతరం అందరూ కలిసి మడిపల్లిలో నివాసం ఉంటున్న వరుసకు బావ, బావమరుదులైన క్రాంతి, నరేష్ ఇళ్లకు వెళ్లారు. వీరు పాతకక్షలు దృష్టిలో పెట్టుకొని ఒకరినొకరు తిట్టుకుంటూ ఇరు కుటుంబాల వారు గొడవకు దిగారు. ఆవేశంతో ఊగిపోయిన క్రాంతి, నరేష్ వరుసకు బావలైన రమేష్, అన్వేష్, కనకయ్యలపై కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో వారు స్పృహ కోల్పోయారు. దీంతో గాయపడిన ముగ్గురిని 108లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. క్రాంతి, నరేష్ ఉద్దేశపూర్వకంగానే రమేష్, అన్వేష్, కనకయ్యలపై కత్తులతో దాడి చేసినట్లు ఇన్ స్పెక్టర్ వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు క్రాంతి, నరేష్ బంధువు జలందర్, నరేష్, క్రాంతి, నరేష్ తల్లి రజితలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వట్టి చేరాలు తెలిపారు.

వర్సిటీ జర్నలిజం స్టూడెంట్స్ వృత్తిలో రాణించాలి

కేయూ క్యాంపస్ ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విభాగం స్టూడెంట్స్ ఉద్యోగాలు సాధించడంతో పాటు రాణించాలని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం అన్నారు. శుక్రవారం కేయూ జర్నలిజం విభాగం విద్యార్థుల స్వాగత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మీడియా రంగంలో విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయని అన్నారు. వర్సిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్ళపల్లి మనోహర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి పర్యటనలతో విద్యార్థుల అనుభవాలకు మెళకువలను జోడిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. ఎస్‌డీఎల్‌సీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్ మాట్లాడుతూ.. అన్ని కోర్సుల్లో జర్నలిజం కోర్సుకు ప్రాధాన్యత ఉందన్నారు. కేయూ ఎస్ఎఫ్‌సీ కోర్సుల సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ కుంట అయిలయ్య , క్యాంపస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మమత, జర్నలిజం విభాగాధిపతి సంగాని మల్లేశ్వర్, అధ్యాపకులు శ్రీకాంత్‌యాదవ్, వంగాల సుధాకర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, మోటె చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్సిటీ బోధనేతర ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



ఆకునూరి మురళికి వినతిపత్రాన్ని ఇస్తున్న బోధనేతర ఉద్యోగులు

కేయూ క్యాంపస్ ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కేయూలో పనిచేస్తున్న కాంట్రాక్టు బోధనేతర ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి కేయూ బోధనేతర ఉద్యోగులు వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం హైదరబాద్‌లో ఆకునూరి మురళిని కలిసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్, శివప్రసాద్, సురేశ్, శ్రీనివాస్, దయాకర్, రాజమౌళి, సుదయ్య తదితరులు పాల్గొన్నారు.

నాటక పోటీలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న గిరిజా మనోహర బాబు, వనం లక్ష్మీకాంతరావు

వడ్డెపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళా క్షేత్రంలో ఈ నెల 23 నుంచి 26 వరకు సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ వరంగల్, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో నిర్వహించే తెలుగు భాషా ఆహ్వాన నాటక పోటీలు-2025 లను జయప్రదం చేయాలని సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు గన్నమరాజు గిరిజా మనోహరబాబు, వనం లక్ష్మీకాంతరావు ప్రేక్షక సమాజాన్ని కోరారు. శుక్రవారం హనుమకొండ బాలస ముద్రం లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతీ రోజు సాయంత్రం 6.30 గంటలకు రెండు నాటకాలు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. ఈ నాటక పోటీలను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, తెలంగాణ భాషా సాం స్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ

డ్రంకెన్ డ్రైవ్‌లో 14 మందికి జరిమానా

మట్టెవాడ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనం నడిపిన కేసులో 14 మందికి జరిమానా, ఇద్దరికి సామాజిక సేవ చేయాలని శుక్ర వారం వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేష్ తీర్పు ఇచ్చి నట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు. వరంగల్‌లో ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. పట్టుబడిన 14 మంది వాహనదారులకు రూ. 14,600 జరిమానా విధించారు.

వరంగల్ బస్‌స్టేషన్ పనులు పూర్తి చేయండి

● బల్దియా కమిషనర్ అశ్విని తానాజి వాకడే ● పెండింగ్ పెట్టొద్దు ● అధికారులతో కలిసి నిర్మాణ పనుల పరిశీలన

వరంగల్ కార్పొరేషన్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): నిర్దిష్ట గడువులోగా వరంగల్ బస్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని బల్దియా కమిషనర్, కుడా వైస్‌చైర్మన్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. వరంగల్‌లో నిర్మాణం జరుగుతున్న బస్‌స్టాండ్ పనులను శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పనులు సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ నుంచి సెల్లార్‌తో పాటు ఎర్త్ వర్క్ ఎక్స్‌వేషన్ పనులు ఇంకా కొంత పెండింగ్‌లో ఉన్నాయని, గడువులోగా పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీవో అజిత్‌రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచండి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే టౌన్‌ప్లానింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం బల్దియా కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. టీపీఎస్‌ల వారిగా ఇప్పటి వరకు దరఖాస్తులు ఎన్ని పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. కొందరు అధికారులు, సిబ్బంది పనితీరు అధ్వాన్నంగా ఉందని మండి పడ్డారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇటీవల కొత్తగా నియామకమైన 30మంది జూనియర్ అసిస్టెంట్లను ఎల్ఆర్ఎస్ దఖాస్తులు పరిష్కారం కోసం ఒక టీపీఎస్‌కు ఇద్దరిని అప్పగించామన్నారు. ప్రతీ టీపీఎస్ ప్రతీరోజు 20 దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. రోజువారి పురోగతి ఏసీపీలు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డి, రిజి, ఇర్షాన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



వరంగల్ బస్‌స్టాండ్ పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకుంటున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

మర్కజీలో మాతృభాషా దినోత్సవ వేడుకలు

హనుమకొండ కల్చరల్, ఫిబ్రవరి 21 (ఆం ధ్రజ్యోతి): హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అం తర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు జి.రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాతృభాషను బతికిం చుకోవడం కోసం ప్రత్యేక వేడుకలు జరుపుకునే దుస్థితికి రావొద్దన్నారు. ప్రతీ విద్యార్థి మాతృభాషలోనే ప్రాథమికంగా చదువుకొని భాషపై పట్టు సాధించాలన్నారు. ఎక్కడికి వెళ్లినా మాతృభాషను మరువొద్దని సూచించారు. తెలుగు భాషోపాధ్యాయుడు వలస పైడితోపాటు బాలు, సమ్మిరెడ్డి, స్వామి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు డాక్టర్ శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటికలు, పాటలు, నృత్యాలు, పొడుపు కథలతో మాతృభాష దినోత్సవాన్ని సుసంపన్నం చేశారు.



మాట్లాడుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రామారావు

తెలుగు భాష అమ్మవంటిది



పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు అశోక్‌రెడ్డి

హసన్‌పర్తి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలం లోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం హసన్‌పర్తిలో శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన అంత ర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సాంస్కృతిక సంబురాలు జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.అశోక్‌రెడ్డి, రచయిత గంకిడి అరుణ కీర్తి పతాకరెడ్డి, ఉపాధ్యాయులు రాజకుమారి, విజయలక్ష్మీ పాల్గొన్నారు

వైద్యులు సమయపాలన పాటించాలి



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయ్ కుమార్

వరంగల్ మెడికల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): వైద్యాధికారులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ నిబద్ధతతో సేవలందించాలని హనుమకొండ ఇన్‌చార్జ్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం పూరిగుట్ట బస్తీ దవాఖాన, వడ్డెపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల తీరును, రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు ల్యాబ్ పరీక్ష నిమిత్తం పంపిస్తున్న శ్యాంపిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిపోర్టులను పరిశీలించి ఏవైతే అబ్‌నార్మల్‌గా ఉన్నాయో వారిని పరీక్షించి తగిన చికిత్స అందించాలని లేదా అవసరమైతే సంబంధిత రెఫరల్ ఆస్పత్రికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ హిత, డాక్టర్ మాలిక, మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, టి.మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐడియా కాన్‌క్లేవ్ - 25

హసన్‌పర్తి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఐడియా కాన్‌క్లేవ్-2025 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనిధి అసెండ్ సీఈవో డాక్టర్ శృతిభార్గవ్ ముఖ్య అతిథిగా రెండో సంచికను ఆవిష్కరించి నూతన ఆవిష్కరణలకు రూపకల్పన చేశారు. విద్యార్థులు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు ఒక్కచోట చేరి సమకాలిన సమస్యలకు వినూత్న పరిష్కారాలను అందించారు. ఎస్సార్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్, ప్రొఫెసర్ శివాని గోయల్, ప్రొఫెసర్ ఇంద్రజిత్‌గుప్త, ప్రొఫెసర్ ఎం.శశిక ళ వంటి ప్రముఖ సాంకేతికత, ఆవిష్కరణ, పారిశ్రామిక వ్యవస్థలో స్టార్టప్ అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా 106 టీములు నమోదు చేసుకోగా మొదటి రోజునే 43 వినూత్న ఆలోచనలు ప్రదర్శించారు. కార్యక్రమంలో సమన్వయకర్త ఎస్సార్‌యూ అసోసియేట్ ప్రొఫెసర్ దుర్గేశ్ నందన్, ఎస్సార్ విశ్వవిద్యాలయం విద్యార్థులతో పాటు వివిద కళాశాలల విద్యార్థులు, బోదనబోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న ఫ్యాకల్టీ, విద్యార్థులు

ప్రజల హక్కుల పరిరక్షణే లక్ష్యం



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న డాక్టర్ పి.సంపత్‌కుమార్, బుర్ర రమేష్

వడ్డెపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సమాజంలో పెరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన నుంచి ప్రజల హక్కులను పరిరక్షించడమే తమ సంస్థ లక్ష్యమని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర రమేష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, అవినీతికి వ్యతిరేకంగా బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయపరంగా రక్షణతోపాటు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కొన్ని సంస్థలు తమ సంస్థ పేరు ఉపయోగిం చుకుంటు న్నాయని, వాటిపై రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హ్యూమెన్ కౌన్సిల్ రాష్ట్ర కన్వీనర్ సుందిళ్ల రాజన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఎంఏ. అనీఫ్ పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ఆహ్వానం అందిస్తున్న గంగు ఉపేంద్రశర్మ తదితరులు

హనుమకొండ కల్చరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో పాల్గొనేందుకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేయిస్తంభాల ఆలయంలో జరిగే మహాశివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. కల్యాణ మండపం వెనుకవైపు నుంచి ధర్మదర్శనం, కుడా గార్డెన్స్ నుంచి వీఐపీ దర్శనాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈవో అనిల్ చెప్పారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

తనపై దాడికి పాల్పడిన వారితో పాటు అందుకు ఉసిగొల్పిన వారికి కూడా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రజాభవన్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతి ప్రతం సమర్పించారు. హనుమకొండ ఏనుగులగడ్డలో నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి పాల్గొన్న కార్నర్ మీటింగ్‌లో బీఆర్ఎస్ నాయకులు తనపై హత్యాయత్నం చేశారని పేర్కొన్నారు. కార్పొరేటర్ సోదా కిరణ్, బీఆర్ఎస్ నేత రంజిత్‌రెడ్డి వారి అనుచరులతో దాడి జరిపారని తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు కూడా నమోదైనట్లు తెలిపారు. అయితే దాడికి పాల్పడిన వారినే కాకుండా అందుకు ఉసిగొల్పిన బీఆర్ఎస్ నేతలకు కూడా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసుల దృష్టికి తీసుకెళ్లి న్యాయపరమైన చర్యలు జరిగేలా తన వంతు చొరవ చూపుతానని తోట పవన్‌కు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యేను కలిసిన జూనియర్ డాక్టర్లు

వరంగల్ మెడికల్: రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి రావాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కాకతీయ మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్లు(జూడాలు) ఆహ్వానించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. మార్చి 2వ తేదీన కేఎంసీలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ లోకేశ్, డాక్టర్ మదన్, డాక్టర్ బిందు, డాక్టర్ ముస్తాఫా, డాక్టర్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జూడాలు

పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు

న్యూశాయంపేట, ఫిబ్ర వరి21(ఆంధ్రజ్యోతి): పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక రెడ్‌బుక్ డే విడుదల సంద ర్భంగా హనుమకొండ బాలస ముద్రంలోని సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచ యవత ఎర్రజెండా వైపు చూస్తున్నారన్నారు. అనంతరం కమ్యూనిస్టు ప్రణాళికా పుస్తకాలను, పార్టీ సాహిత్యాన్ని కార్యకర్తలకు, నాయకులకు పంపిణీ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

అమన్ అదుర్స్

బెంగళూరుకు షాక్

ఉత్కంఠ పోరులో ముంబై గెలుపు

డబ్ల్యూపీఎల్‌లో నేడు
ఢిల్లీ x యూపీ
రాత్రి 7.30 నుంచి



అమన్‌జోత్ కౌర్ (3/22, 34 నాటౌట్)

బెంగళూరు: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) తాజా సీజన్‌లో వరుస విజయాలతో జోరుమీదున్న డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు సొంత మైదానంలో చుక్కెదురైంది. శుక్రవారం చివరి బంతి వరకు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ నాలుగు వికెట్లతో బెంగళూరును ఓడించింది. పొదుపైన బౌలింగ్‌తో మూడు వికెట్లు (3/22) తీయడంతోపాటు బ్యాటింగ్‌లోనూ (27 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 నాటౌట్) సత్తా చాటిన అమన్‌జోత్ కౌర్ ముంబై విజయంలో కీలక భూమిక పోషించింది. తొలుత బెంగళూరు 20 ఓవర్లలో 167/7 స్కోరు చేసింది. ఎలిస్ పెర్రీ (43 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లతో 81), రిచా ఘోష్ (25 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), మంధాన (13 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 26) రాణించారు. ఛేదనలో ముంబై 19.5 ఓవర్లలో 170/6 స్కోరు చేసి విజయం అందుకుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (38 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 50), బ్రంట్ (21 బంతుల్లో 9 ఫోర్లతో 42) సత్తా చాటారు. అమన్ జోత్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచింది.

సంక్షిప్త స్కోర్లు

బెంగళూరు: 20 ఓవర్లలో 167/7 (ఎలిస్ పెర్రీ 81, రిచా ఘోష్ 28, మంధాన 26, అమన్‌జోత్ కౌర్ 3/22)
ముంబై: 19.5 ఓవర్లలో 170/6 (హర్మన్ 50, బ్రంట్ 42, అమన్‌జోత్ 34 నాటౌట్, వేర్హమ్ 3/21, గార్త్ 2/30).

సచిన్, యువీ బరిలోకి..

నేటినుంచి అంతర్జాతీయ మాస్టర్స్ లీగ్

ముంబై: సుదీర్ఘ విరామం తర్వాత భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, డాషింగ్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ మరోసారి బ్యాట్లు చేతపట్టనున్నారు. ఈ ఇద్దరితో పాటు మరి కొంత మంది మాజీలు సైతం మైదానంలో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. తొలిసారిగా జరుగబోతున్న అంతర్జాతీయ మాస్టర్స్ లీగ్ (ఐఎంఎల్) ఇందుకు వేదిక కానుంది. శనివారం నవీ ముంబైలో జరిగే తొలి మ్యాచ్‌లో ఇండియా మాస్టర్స్ జట్టు శ్రీలంక మాస్టర్స్‌తో తలపడనుంది. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీలో ఆసీస్, ఇంగ్లండ్, విండీస్, దక్షిణాఫ్రికా జట్లు కూడా పాల్గొంటున్నాయి. మార్చి 16న రాయ్‌పూర్‌లో ఫైనల్ జరుగుతుంది. ఇండియా మాస్టర్స్‌లో అంబటి రాయుడు, పఠాన్ సోదరులు, సౌరభ్ తివారీ, స్టువర్ట్ బిన్నీ తదిరులు ఆడుతున్నారు.



అఫ్ఘాన్‌ను శతక్కొట్టి..

రికెల్టన్ సెంచరీ



రికెల్టన్ (103)

107 రన్స్ తేడాతో సౌతాఫ్రికా ఘనవిజయం

కరాచీ: చాంపియన్స్ ట్రోఫీలో దక్షిణాఫ్రికా బ్యాటర్లు కదం తొక్కారు. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (103) కెరీర్‌లో తొలి శతకం సాధించగా, కెప్టెన్ బవుమా (58), వాన్‌డర్ డుస్సెన్ (52), మార్క్రమ్ (52 నాటౌట్) అర్ధసెంచరీలతో చెలరేగారు. దీంతో శుక్రవారం అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన గ్రూప్ 'బి' మ్యాచ్‌లో సఫారీలు 107 పరుగుల తేడాతో గెలిచి టోర్నీని ఘనంగా ఆరంభించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 6 వికెట్లకు 315 పరుగులు చేసింది. నబీ 2 వికెట్లు తీశాడు. ఛేదనలో అఫ్ఘాన్ ఏ దశలోనూ విజయంవైపు సాగలేదు. రహ్మత్ షా (90) ఒంటరి పోరాటం చేయగా, సహచరుల్లో ఒక్కరూ కనీసం 20 రన్స్ చేయలేకపోయారు. ఫలితంగా అఫ్ఘాన్ 43.3 ఓవర్లలో 208 రన్స్‌కు కుప్పకూలింది. రబాడకు మూడు.. ఎన్‌గిడి, ముల్డర్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రికెల్టన్ నిలిచాడు.

కలిసికట్టుగా: టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో టాప్-6 బ్యాటర్లలో నలుగురు 50+ స్కోర్లు సాధించడం విశేషం. ఓపెనర్ జోర్జి (11) విఫలమయ్యాడు. మరో ఓపెనర్ రికెల్టన్ మాత్రం అఫ్ఘాన్ బౌలర్లను ఆరంభం నుంచి దీటుగా ఎదుర్కొన్నాడు. భారీషాట్లకు వెళ్లకపోయినా బంతులను వృధా చేయకుండా స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. కెప్టెన్ బవుమాతో కలిసి రెండో వికెట్‌కు 129 పరుగులు జత చేశాడు. హాఫ్ సెంచరీ అయ్యాక బవుమాను నబీ అవుట్ చేశాడు. ఆ తర్వాత డుస్సెన్ రాకతో స్కోరులో వేగం పెరిగింది. అటు శతకం పూర్తయ్యాక రికెల్టన్ రనౌట్ కావడంతో మూడో వికెట్‌కు ఈ ఇద్దరి మధ్య 44 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత డుస్సెన్ కూడా అర్ధసెంచరీ పూర్తి చేసుకుని 43వ ఓవర్‌లో వెనుదిరిగాడు. కానీ చివర్లో మార్క్రమ్ బాదుడుకు సఫారీల స్కోరు అవలీలగా 300 దాటేసింది.

స్కోరుబోర్డు

దక్షిణాఫ్రికా: రికెల్టన్ (రనౌట్) 103; జోర్జి (సి) అజ్మతుల్లా (బి) నబీ 11; బవుమా (సి) అటల్ (బి) నబీ 58; వాన్‌డర్ డుస్సెన్ (సి) షాహిదీ (బి) నూర్ అహ్మద్ 52; మార్క్రమ్ (నాటౌట్) 52; మిల్లర్ (సి) రహ్మత్ (బి) ఫరూఖి 14; జాన్సెన్ (బి) అజ్మతుల్లా 0; ముల్డర్ (నాటౌట్) 12; **ఎక్స్‌ట్రాలు: 13; మొత్తం: 50 ఓవర్లలో 315/6.** **వికెట్ల పతనం:** 1-28, 2-157, 3-201, 4-248, 5-298, 6-299. **బౌలింగ్:** ఫరూఖి 8-0-59-1; అజ్మతుల్లా 6-0-39-1; నబీ 10-0-51-2; రషీద్ ఖాన్ 10-0-59-0; గుల్బదిన్ 7-0-42-0; నూర్ అహ్మద్ 9-0-65-1.

అఫ్ఘానిస్థాన్: గుర్బాజ్ (సి) కేశవ్ (బి) ఎన్‌గిడి 10; జద్రాన్ (బి) రబాడ 17; అటల్ (రనౌట్) 16; రహ్మత్ షా (సి) రికెల్టన్ (బి) రబాడ 90; షాహిదీ (సి) బవుమా (బి) ముల్డర్ 0; ఒమర్జాయ్ (సి) రికెల్టన్ (బి) రబాడ 18; నబీ (సి) రబాడ (బి) జాన్సెన్ 8; గుల్బదీన్ (సి) బవుమా (బి) ఎన్‌గిడి 13; రషీద్ (సి) మార్క్రమ్ (బి) కేశవ్ 18; నూర్ అహ్మద్ (బి) ముల్డర్ 9; ఫరూఖి (నాటౌట్) 0; **ఎక్స్‌ట్రాలు: 9; మొత్తం: 43.3 ఓవర్లలో 208 ఆలౌట్.** **వికెట్ల పతనం:** 1-16, 2-38, 3-50, 4-50, 5-89, 6-120, 7-142, 8-169, 9-208, 10-208. **బౌలింగ్:** జాన్సెన్ 8-1-32-1; ఎన్‌గిడి 8-0-56-2; రబాడ 8.3-1-36-3; ముల్డర్ 9-0-36-2; కేశవ్ 10-0-46-1.



కేరళ ఆటగాళ్ల విజయానందం

68 ఏళ్లలో తొలిసారి..

రంజీ ఫైనల్లో కేరళ

విదర్భతో తుదిపోరుకు సై

రెండో సెమీస్‌లో ముంబై ఓటమి

అహ్మదాబాద్: ప్రతిష్ఠాత్మక దేశవాళీ టోర్నీ రంజీట్రోఫీలో కేరళ ఆడడం ప్రారంభించి 68 ఏళ్లు అయ్యింది. ఇన్ని దశాబ్దాలలో ఆ జట్టు ఎప్పుడూ టైటిల్ పోరుకు చేరలేదు. కానీ ఈసారి టోర్నమెంట్ ఆసాంతం అద్భుత ప్రదర్శన చేసిన ఆ జట్టు ఫైనల్లో అడుగుపెట్టి చరిత్ర సృష్టించింది. గుజరాత్‌తో సెమీఫైనల్ డ్రాగా ముగిసినా.. కేవలం రెండు పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కేరళ ఫైనల్ బెర్త్ దక్కించుకోవడం విశేషం. ఓవర్‌నైట్ స్కోరు 429/7తో శుక్రవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన గుజరాత్ మరో 29 రన్స్ చేస్తే మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం చేజిక్కించుకొనేది. కానీ తీవ్ర ఒత్తిడిని అదిమిపట్టిన కేరళ లెఫ్టామ్ స్పిన్నర్ అదిత్య సర్వతే ప్రత్యర్థి చివరి 3 వికెట్లనూ పడగొట్టాడు. దాంతో గుజరాత్ తొలి ఇన్నింగ్స్ 455 పరుగుల వద్ద ముగిసింది. కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 457 రన్స్ సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో కేరళ చివరి రోజు ఆఖరికి 114/4 స్కోరు చేసింది. ఈనెల 26 నుంచి జరిగే ఫైనల్లో విదర్భ జట్టుతో కేరళ తలపడుతుంది.

విదర్భ ప్రతీకార విజయం

నాగ్‌పూర్‌లో జరిగిన మరో సెమీఫైనల్లో నిరుటి రన్నరప్ విదర్భ.. డిఫెండింగ్ చాంప్ ముంబైని 80 పరుగులతో చిత్తు చేసింది. తద్వారా గతేడాది ఫైనల్లో ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. 406 పరుగుల లక్ష్యంతో ఓవర్‌నైట్ స్కోరు 83/3తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ముంబై 325 రన్స్‌కు ఆలౌటైంది. హర్ష్ దూబే 5 వికెట్లు తీశాడు. విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 383, ముంబై 270 రన్స్ చేశాయి. విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో 292 రన్స్ సాధించింది.

సాత్విక్‌కు తీరని లోటు: గోపీచంద్



అమలాపురం(ఆంధ్రజ్యోతి): డబుల్స్ స్టార్ షట్లర్ సాత్విక్ సాయిరాజ్‌కు తండ్రి మరణం తీరని లోటు అని జాతీయ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నాడు. సాత్విక్ తండ్రి రంకిరెడ్డి కాశీ విశ్వనాథం గుండెపోటుతో గురువారం మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో శుక్రవారం సాత్విక్ స్వస్థలానికి విచ్చేసి అతడిని ఓదార్చిన గోపీచంద్.. కాశీ విశ్వనాథం భౌతికకాయానికి నివాళి అర్పించాడు. సీనియర్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్, వెటరన్ క్రీడాకారుడు ఏవీఎస్ఎన్ మూర్తి తదితరులు కూడా సాత్విక్ తండ్రికి నివాళులు అర్పించారు.

చాంపియన్స్ ట్రోఫీలో నేడు
ఆస్ట్రేలియా X ఇంగ్లండ్
మ.2.30 నుంచి - స్టార్‌స్పోర్ట్స్‌లో

'టాప్స్'లో సింధు, నిఖత్ స్థానం పదిలం

అథ్లెట్ల సంఖ్య 179 నుంచి 94కు కుదింపు

న్యూఢిల్లీ: టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (టాప్స్) కింద ఆర్థిక లబ్ధి పొందే అథ్లెట్ల జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి స్టార్ షట్లర్ పీవీ సింధు, డబుల్స్ స్టార్ సాత్విక్ సాయిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ తమ స్థానాలను పదిలం చేసుకున్నారు. గతేడాది పారిస్ ఒలింపిక్స్ ముగియడంతో ఈసారి చాలామంది అథ్లెట్లకు టాప్స్‌లో ఉద్వాసన పలికారు. ఇప్పటిదాకా ఈ పథకం కింద 179 మంది క్రీడాకారులు ఉండగా, తాజాగా ఆ జాబితాను 94కు కుదించడం గమనార్హం. ఈ 94లో 42 మంది సాధారణ అథ్లెట్లు కాగా.. మిగతా 52 మంది పారా అథ్లెట్లు. వాస్తవానికి గతేడాది టాప్స్ పథకం కింద సాధారణ అథ్లెట్లు 78 మంది ఉండగా.. వీరిలో నుంచి ఈసారి 36 మందిని తొలగించారు. క్రీడాకారుల ప్రదర్శనను సమీక్షించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర క్రీడాశాఖ తెలిపింది. గత జాబితాలో అథ్లెటిక్స్ నుంచి 30 మంది పేర్లుండగా.. ఈసారి కేవలం ముగ్గురు జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా, స్టీపుల్ చేజర్ అవినాశ్ సబ్లే, లాంగ్‌జంపర్ శ్రీశంకర్‌లకు చోటు కల్పించారు. బ్యాడ్మింటన్‌లో సింధు, లక్ష్యసేన్, ప్రణయ్, డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జోడీకి చోటు దక్కగా.. ఫామ్‌లో లేని ప్రపంచ మాజీ నెంబర్‌వన్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్, డబుల్స్ స్టార్ అశ్విని పొన్నప్పలకు ఉద్వాసన పలికారు. బాక్సింగ్ నుంచి నిఖత్ జరీన్, ఒలింపిక్ కాంస్య పతక విజేత లవ్లీనా పేర్లను మాత్రమే ఉంచిన క్రీడాశాఖ.. పురుష బాక్సర్లలో ఒక్కరికి కూడా చోటు కల్పించలేదు. ఇక, గోల్ఫ్, స్విమ్మింగ్, టెన్నిస్ నుంచి ఎవరినీ టాప్స్‌లోకి తీసుకోకపోవడం గమనార్హం. రెజ్లర్లలో రవి దహియాకు స్థానం దక్కగా, సీనియర్లు వినేశ్ ఫొగట్, బజ్‌రంగ్ పేర్లను తొలగించారు.

హాకీలో ఐర్లాండ్‌పై భారత్ గెలుపు

భువనేశ్వర్: ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో భాగంగా శుక్రవారం జరిగిన పోరులో భారత పురుషుల హాకీ జట్టు 3-1తో ఐర్లాండ్‌ను చిత్తుచేసింది. కాగా, ఇదే లీగ్‌లో భారత మహిళల బృందానికి నిరాశ ఎదురైంది. శుక్రవారం పోరులో భారత్ 0-4తో జర్మనీ చేతిలో ఓటమిపాలైంది.

బిజినెస్

గ్రాన్యూల్స్ గూటికి స్విస్ కంపెనీ

ఒప్పందం విలువ రూ.192 కోట్లు

న్యూఢిల్లీ: స్విట్జర్లాండ్‌కు చెందిన సీడీఎంఓ (కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్) సేవల కంపెనీ 'సెన్ కెమికల్స్ ఏజీ'ని 2 కోట్ల స్విస్ ఫ్రాంక్‌లకు (సుమారు రూ.192 కోట్లు) కొనుగోలు చేసినట్లు హైదరాబాద్‌కు చెందిన ఔషధ సంస్థ గ్రాన్యూల్స్ ఇండియా శుక్రవారం ప్రకటించింది. తద్వారా గ్రాన్యూల్స్ కూడా సీడీఎంఓ విభాగంలోకి ప్రవేశించినట్లైంది. సెన్ కెమికల్స్ తన గ్లోబల్ కస్టమర్ల కోసం పెప్టైడ్స్, పెప్టైడ్స్ ఆధారిత అప్లికేషన్లను అభివృద్ధి చేయడంతో పాటు ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రథమార్థంలోనే డీల్ పూర్తి కావచ్చని గ్రాన్యూల్స్ వెల్లడించింది.



అదానీ సంపదలో రూ.లక్ష కోట్లు ఫట్

ఈ ఏడాదిలో అత్యధికంగా నష్టపోయిన బిలియనీర్లలో మస్క్ తర్వాత అదానీయే..

రూ.3 లక్షల కోట్లు తగ్గిన మస్క్ నెట్‌వర్త్

న్యూఢిల్లీ: భారత్‌లో రెండో అతి పెద్ద ధనవంతుడైన గౌతమ్ అదానీ సంపదకు భారీగా గండి పడింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు అదానీ వ్యక్తిగత ఆస్తి 1,190 కోట్ల డాలర్ల (రూ.1.03 లక్షల కోట్లు) మేర తగ్గి 6,680 కోట్ల డాలర్లకు (రూ.5.81 లక్షల కోట్లు) పడిపోయింది. ప్రపంచ కుబేరుల జాబితాలో అదానీ ప్రస్తుతం 23వ స్థానానికి జారుకున్నారు. అదానీ గ్రీన్ ఎనర్జీ నుంచి సౌర విద్యుత్ సరఫరా ఒప్పందాలు చేసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులకు 25 కోట్ల డాలర్ల (రూ.2,200 కోట్లు) లంచాలు ఇచ్చారనే ఆరోపణలపై గత ఏడాదిలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, సాగర్ అదానీ సహా 8 మంది వ్యక్తులపై అమెరికాలో కేసు నమోదైంది. దాంతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువ గడిచిన కొన్ని నెలల్లో భారీగా తగ్గుతూ వచ్చింది. తత్ఫలితంగా గౌతమ్ అదానీ వ్యక్తిగత సంపద కూడా క్షీణించింది.

2025లో అత్యధికంగా సంపద నష్టపోయిన ప్రపంచ బిలియనీర్లలో టెస్లా అధిపతి ఎలాన్ మస్క్ తర్వాత స్థానం అదానీదే. ప్రపంచంలో నం.1 ధనవంతుడైన మస్క్ నెట్‌వర్త్ ఈ ఏడాదిలో 3,520 కోట్ల డాలర్ల (రూ.3.06 లక్షల కోట్లు) మేర తగ్గి 39,700 కోట్ల డాలర్లకు (రూ.34.54 లక్షల కోట్లు) పడిపోయింది. కాగా, భారత కుబేరుడు ముకేశ్ అంబానీ ఆస్తి కూడా కరిగిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 294 కోట్ల డాలర్ల (రూ.25,578 కోట్లు) మేర తగ్గి 8,770 కోట్ల డాలర్లకు (రూ.7.63 లక్షల కోట్లు) పడిపోయింది. బ్లూమ్‌బర్గ్ రిచ్ లిస్ట్‌లో అంబానీ ప్రస్తుతం 17వ స్థానంలో ఉన్నారు.

ఇక సెట్ టాప్ బాక్స్‌ల పోర్టబిలిటీ!

న్యూఢిల్లీ: మొబైల్ నంబర్ పోర్టబిలిటీ తరహాలో సెట్ టాప్ బాక్స్‌ల్లోనూ ఇంటరాపరబిలిటీ సదుపాయాన్ని అందుబాటులోకి తేవాలని టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ(ట్రాయ్) సిఫారసు చేసింది. బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీలు తమ మౌలిక సదుపాయాలను పరస్పరం పంచుకోవాలని, ఐపీటీవీ సర్వీస్ ప్రొవైడర్లకు కనీస నెట్‌వర్త్ పరిమితిని సైతం తగ్గించాలని ట్రాయ్ సిఫారసు చేసింది. సెట్ టాప్ బాక్స్‌ల్లో పోర్టబిలిటీ సదుపాయం అందుబాటులోకి వస్తే, కస్టమర్లు ఇతర బ్రాడ్‌కాస్టింగ్ సేవలకు మారినపుడు సెట్ టాప్ బాక్స్‌ను కూడా మార్చుకోవాల్సిన బెడద తప్పుతుంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

22వ తేదీ			
హైదరాబాద్	425	విజయవాడ	450
వరంగల్	427	గోదావరి	440
చిత్తూరు	493	విశాఖపట్నం	445
		దజను గుడ్లు రూ. 60	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	70	విజయవాడ	71
వరంగల్	70	గుంటూరు	60
కరీంనగర్	70	ఒంగోలు	60
మహబూబ్‌నగర్	70	చిత్తూరు	85
కర్నూలు	70	నెల్లూరు	90
విశాఖపట్నం	70	అనంతపురం	90
గోదావరి	71		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	88,100 ▲	80,750 ▲	1,07,000 ▼
విజయవాడ	88,700 ▼	82,500 ▼	98,700 ▼
విశాఖపట్నం	85,960 ▼	78,800 ▼	97,320 ▼
రాజమండ్రి	87,550 ▼	80,250 ▼	1,00,000 ▲
ప్రొద్దుటూరు	88,550 ▼	82,000 ▼	98,500 ▲
ముంబై	86,090 ▼	78,860 ▼	97,150 ▲

జీరో ఫర్ జీరో టారిఫ్ వ్యూహం మెరుగు

అమెరికా పరస్పర సుంకాల ముప్పును పరిష్కరించేందుకు జీటీఆర్ఐ ప్రతిపాదన



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల సమస్యను పరిష్కరించుకునేందుకు భారత్‌కు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) ఓ సూచన చేసింది. పరస్పర సుంకాలు అమలులోకి రాకముందే యూఎస్‌కు భారత్ 'జీరో ఫర్ జీరో' టారిఫ్ వ్యూహాన్ని ప్రతిపాదించాలని సూచించింది. అమెరికాతో పూర్తి స్థాయి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం కంటే ఈ ప్రతిపాదనతో నష్టం తక్కువని జీటీఆర్ఐ అభిప్రాయపడింది. ఈ వ్యూహంలో భాగంగా, దేశీయ పరిశ్రమలు, వ్యవసాయ రంగానికి నష్టం జరగకుండా అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న ఏయే ఉత్పత్తులపై సుంకాన్ని పూర్తిగా రద్దు చేయవచ్చని భారత్ గుర్తించాలి. అందుకు బదులుగా, అమెరికా కూడా అదే సంఖ్యలో భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై సుంకాన్ని పూర్తిగా రద్దు చేయాల్సి ఉంటుంది. భారత్ ఈ జాబితా నుంచి వ్యవసాయ ఉత్పత్తులను చాలా వరకు మినహాయించవచ్చు. ఈ జాబితాను రూపొందించేందుకు జపాన్, కొరియా, ఆసియాన్‌తో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను పరిశీలించాలని జీటీఆర్ఐ తన నోట్‌లో పేర్కొంది. ఏప్రిల్‌కు ముందే ఈ జాబితాపై అమెరికాతో చర్చించి, ఆమోదం పొందగలిగితే భారత్‌పై పరస్పర సుంకాల ప్రభావం అతి స్వల్పంగా లేదా దాదాపుగా ఉండకపోవచ్చని జీటీఆర్ఐ వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ అన్నారు. జీరో ఫర్ జీరో టారిఫ్ వ్యూహం ద్వారా భారత్ 90 శాతం పారిశ్రామిక ఉత్పత్తులపై అధిక సుంకాల భారాన్ని తప్పించవచ్చన్నారు. జీరో ఫర్ జీరో టారిఫ్ వ్యూహం ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ, సంక్లిష్టమైన రాయితీలు, వ్యవసాయ సబ్సిడీల్లో కోత, మేధో సంపత్తి హక్కులను బలహీనపరిచే, సమాచార ప్రవాహ ఆంక్షలను ఎత్తివేయాల్సి వచ్చే పూర్తి స్థాయి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కంటే తక్కువ నష్టం కలిగించేదన్నారు. 2024 నాటికి భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12,500 కోట్ల డాలర్ల స్థాయికి చేరింది. పరస్పర సుంకాలతో భారత్‌కు చెందిన పలు రంగాల ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఒకవేళ అమెరికా ఏకరీతి టారిఫ్ విధిస్తే, భారత ఎగుమతులు అదనంగా 4.9 శాతం సుంకాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. రంగాల వారీగా సుంకాలు విధిస్తే మాత్రం, మన వ్యవసాయ ఎగుమతులకు అధిక నష్టం వాటిల్లనుంది. రొయ్యలు, డెయిరీ, ప్రాసెస్డ్ ఫుడ్ రంగాలు 38.2 శాతం వరకు సుంకాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పారిశ్రామిక ఉత్పత్తుల విషయానికొస్తే, ఔషధాలు, వజ్రాలు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులపైనా సుంకం భారం గణనీయంగా పెరగనుంది.

సుంకాలు తగ్గించుకుంటే మనకే మేలు

నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం



న్యూఢిల్లీ: సుంకాలు ఏ దేశాన్నీ రక్షించలేవని.. మన మేలు కోసం వాటిని తగ్గించుకోవాలని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ) 69వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగేందుకు భారత్‌కున్న ఐదు ప్రాధాన్యాల్లో 'ప్రపంచంతో స్వేచ్ఛా వాణిజ్యం' ఒకటని ఆయన ఈ సందర్భంగా అన్నారు. సుంకాలను తగ్గించుకునేందుకు యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో భారత్ తప్పనిసరిగా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవాలన్నారు.

వ్యాపార రుణాలపై ప్రీ-పేమెంట్ చార్జీలు రద్దు

ప్రతిపాదించిన ఆర్‌బీఐ

ముంబై: వ్యక్తులు, సూక్ష్మ, చిన్న తరహా సంస్థలు(ఎంఎస్ఈ) వ్యాపారంతోపాటు ఇతర అవసరాల కోసం తీసుకునే అన్ని ఫ్లోటింగ్ రేట్ రుణాలపై బ్యాంక్‌లు, ఇతర రుణదాతలు విధించే ప్రీ-పేమెంట్ చార్జీలను రద్దు చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. అయితే, ఎంఎస్ఈ రుణగ్రహీతల విషయంలో రూ.7.50 కోట్ల వరకు రుణ పరిమితిపైనే ఇది వర్తిస్తుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఈ ముసాయిదా ప్రతిపాదనలపై మార్చి 21లోగా అభిప్రాయాలు తెలుపాలని సంబంధిత వర్గాలను ఆర్‌బీఐ కోరింది.

హైదరాబాద్ ఎయిర్‌పోర్టు విస్తరణ

- 2031 నాటికి ఐదు కోట్ల మంది ప్రయాణికులు
- మే కల్లా కొత్త కార్గో టెర్మినల్ నిర్మాణం పూర్తి

హైదరాబాద్: జీఎంఆర్ గ్రూప్ నిర్వహణలోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పెద్ద ఎత్తున విస్తరణ చేపట్టింది. ఈ విస్తరణతో ప్రయాణికుల వార్షిక రాకపోకలు 2031 నాటికి ఐదు కోట్లకు పెరగనున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఈ విమానాశ్రయం నుంచి 2.5 కోట్ల మంది రాకపోకలు సాగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇది 2.9 కోట్లకు పెరగనుందని సంస్థ సీఈఓ ప్రదీప్ ఫణిక్కర్ వెల్లడించారు. గంటకు 42 విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ అయ్యేలా ఈ ఎయిర్‌పోర్టును నిర్మించారు. ప్రస్తుతం గంటకు సగటున 34 నుంచి 35 విమానాల ల్యాండింగ్, టేకాఫ్ జరుగుతోంది.

సరుకు రవాణా: ఈ ఆర్థిక సంవత్సరం ఎయిర్‌పోర్ట్ ద్వారా జరిగే సరుకు రవాణా 1.8 లక్షల టన్నులకు చేరుతుందని యాజమాన్యం భావిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 20 శాతం ఎక్కువని ఫణిక్కర్ చెప్పారు. రూ.370 కోట్ల పెట్టుబడితో కార్గో టెర్మినల్ వార్షిక సామర్థ్యాన్ని నాలుగు లక్షల టన్నులకు పెంచనున్నట్టు తెలిపారు. ఇందులో రూ.215 కోట్లు ప్రస్తుత టెర్మినల్ సామర్థ్య విస్తరణ కోసం వినియోగిస్తారు. మిగతా రూ.155 కోట్లతో మరో కొత్త టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. కొత్త టెర్మినల్ నిర్మాణం ఈ ఏడాది మేకల్లా పూర్తి చేసి జూన్ లేదా జులై కల్లా వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించాలని ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం భావిస్తోంది.

టాటా మోటార్స్ స్టెల్త్ ఎడిషన్ కార్లు



టాటా సఫారీ విడుదల చేసి 27 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సఫారీ, హారియెర్ స్టెల్త్ ఎడిషన్ కార్లను కంపెనీ విడుదల చేసింది. ఈ లిమిటెడ్ ఎడిషన్ కార్లు 2700 యూనిట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. చూపరులను ఇట్టే ఆకట్టుకునే ఈ ప్రీమియం ఎడిషన్ కార్లు విలాసానికి, శక్తికి మారుపేరుగా నిలుస్తాయని కంపెనీ తెలిపింది. డీలర్ల వద్ద, ఆన్‌లైన్‌లోనూ వీటి కోసం తక్షణం బుకింగ్ చేసుకోవచ్చు. ఢిల్లీ మార్కెట్లో హారియెర్ స్టెల్త్ ఎడిషన్ కారు ఎక్స్ షోరూమ్ ప్రారంభ ధర రూ.25.09 లక్షలైతే సఫారీ ఎక్స్ షోరూమ్ ప్రారంభ ధర రూ.25.74 లక్షలు.

22,800 దిగువన నిఫ్టీ

ముంబై: స్టాక్ మార్కెట్ వరుసగా నాలుగో రోజూ నష్టాలతో ముగిసింది. సెన్సెక్స్ 424.90 పాయింట్ల నష్టంతో 75,311.06 వద్ద ముగియగా నిఫ్టీ 117.25 పాయింట్ల నష్టంతో 22,795.90 వద్ద క్లోజయింది. అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ ఒక దశలో 623.55 పాయింట్లు నష్టపోయి 75,112.41 పాయింట్ల ఇంట్రాడే కనిష్ఠ స్థాయిని తాకింది. ఆటో, ఫార్మా, బ్యాంకింగ్, ఐటీ, టెలికాం, రియల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి శుక్రవారం సూచీలను బాగా దెబ్బతీశాయి. ఎడతెగని ఎఫ్‌పీఐల అమ్మకాలు, డాలర్‌తో బేర్ మంటున్న రూపాయి మారకం రేటు కూడా ఇందుకు ప్రధాన కారణం.

- ఫారెక్స్ నిల్వలు ఈ నెల 14తో ముగిసిన వారంలో 254 కోట్ల డాలర్లు తగ్గి 63,572.1 కోట్ల డాలర్లకు (సుమారు రూ.55.12 లక్షల కోట్లు) చేరినట్టు ఆర్‌బీఐ తెలిపింది.

498.. వరకట్నం సెక్షన్ మాత్రమే కాదు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక నేరంగా పరిగణించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరాలేతో కూడిన ధర్మాసనం గత ఏడాది డిసెంబరు 12న వ్యాఖ్యానించింది. ఐపీసీ సెక్షన్ 498ఏలోనే క్రూరత్వ చర్యలు ఇమిడి ఉన్నాయని, భర్త, అత్తమామలపై ఈ సెక్షన్‌ను అమలు చేయడానికి అదనంగా వరకట్నం డిమాండ్‌ను జోడించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. భార్యలపై జరిగే క్రూరత్వం ఏ రూపంలో ఉన్నా అది 498 సెక్షన్ కింద శిక్షార్హమైందేనని పేర్కొంది. సెక్షన్ 498ఏ, బీ క్లాజులలో అంశాలు ఎలాంటి వేధింపులకైనా వర్తిస్తాయని స్పష్టం చేసింది. క్లాజ్-ఏ ప్రకారం.. భార్యను శారీరకంగా, మానసికంగా హింసించడం, క్లాజ్-బీ ప్రకారం.. భార్య లేదా ఆమె పుట్టింటి వారి నుంచి చట్టవిరుద్ధమైన డిమాండ్‌ను(అదనపు కట్నం, కానుకలు వంటివి) బలవంతంగా నెరవేర్చుకునేందుకు చేసే వేధింపులు వర్తిస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో సెక్షన్ 498ను ప్రవేశ పెట్టిన సందర్భంగా పార్లమెంటులో చేసిన ప్రకటనను కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. "ఈ నిబంధన.. కేవలం వరకట్న వేధింపులు, వరకట్న మరణాలకే కాదు, వివాహితలపై వారి భర్తలు, అత్తింటివారు క్రూరంగా ప్రవర్తించే కేసులను కూడా సమర్థవంతంగా పరిష్కరిస్తుంది" అని పార్లమెంటులో చేసిన ప్రకటనను ధర్మాసనం చదివి వినిపించింది. 'సెక్షన్ 498ఏ' కింద ఒక వ్యక్తి సహా ఇతరులపై ఏపీ పోలీసులు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కట్టారు. అయితే, ఈ కేసును విచారించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. సదరు వ్యక్తి, ఇతరులపై నమోదైన అభియోగాలు సెక్షన్ 498ఏలో పేర్కొన్న క్రూరత్వం కిందకు రాబోవని, వారు వరకట్నం డిమాండ్ చేసినట్టు స్పష్టం కాలేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది. అనంతరం, ఈ కేసు సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. పలు తీర్పులను ఉటంకిస్తూ.. హైకోర్టు ఇచ్చిన తీర్పును(ఎఫ్ఐఆర్ కొట్టివేత) తోసిపుచ్చింది. ఈ కేసులో సదరు వ్యక్తి భార్య అప్పీల్‌ను విచారణకు స్వీకరించింది.

నకిలీ నోట్లను ముద్రించే ముఠాల గుట్టు రట్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: దేశవ్యాప్తంగా నకిలీ కరెన్సీ నోట్లను ముద్రించే ముఠాల గుట్టు రట్టయింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు ఏకకాలంలో దేశంలోని 11 వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. మహారాష్ట్ర, హరియాణా, తెలంగాణ, తమిళనాడు, బిహార్ రాష్ట్రాల్లో ఈ నెల 20న దాడులు చేశారు. ఏడు చోట్ల నకిలీ కరెన్సీ నోట్లను ముద్రిస్తున్నట్లు గుర్తించారు. ఈ నెల 8న డీఆర్ఐ జరిపిన తనిఖీల్లో నకిలీ నోట్ల ముద్రణకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వీరు కరెన్సీ నోట్లలో వాడే భద్రతాపరమైన, ఆర్‌బీఐ, భారత్ అనే అక్షరాలతో కూడిన దారంతోపాటు అత్యంత నాణ్యమైన పేపర్‌ను దిగుమతి చేసుకుంటున్నారని గుర్తించారు. అనంతరం ఈ నెల 9న జరిపిన దాడుల్లో మహారాష్ట్రలోని ఠానే, హరియాణాలోని భివానీలో రెండు నకిలీ కరెన్సీ నోట్ల ముద్రణ స్థావరాలను కనుగొన్నారు. ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ నెల 20న జరిపిన దాడుల్లో ముంబైలోని విక్రోలిలో మరో స్థావరాన్ని కనుగొన్నారు. రూ.50, రూ.100 నకిలీ నోట్లను ముద్రిస్తున్నట్లు గుర్తించారు. ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లాలో కూడా సెక్యూరిటీ పేపర్, ప్రింటర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

కొవిడ్ తరహాలో చైనాలో కొత్త వైరస్!

బీజింగ్, ఫిబ్రవరి 21: గబ్బిలాల ద్వారా మనుషులకు వ్యాప్తి చెందే మరో వైరస్‌ను చైనా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. దానికి 'హెచ్‌కేయూ5-కొవ్-2' అని పేరు పెట్టారు. కొవిడ్ వ్యాప్తికి కారణమైన 'సార్స్-కొవ్-2' వైరస్‌లాగే ఇది కూడా వ్యాపిస్తుందని, అయితే, దీనివల్ల కొవిడ్ అంత ప్రమాదం లేదని చైనా శాస్త్రవేత్తలు తెలిపారు. గబ్బిలాల ద్వారా వ్యాపించే కరోనా వైరస్‌ల మీద విస్తృత పరిశోధనలు జరిపి 'బ్యాట్ ఉమన్'గా పేరొందిన చైనా మహిళా శాస్త్రవేత్త షి జెంగ్లీ ఈ అధ్యయనానికి సారథ్యం వహించారు. క్షీరదాల్లో ఉండే ఏసీఈ-2 అనే ఎంజైమ్ రిసెప్టర్ ద్వారా కొవిడ్‌కు కారణమైన 'సార్స్-కొవ్-2' వైరస్ మనుషులకు సంక్రమించింది. 'హెచ్‌కేయూ5-కొవ్-2' కూడా ఏసీఈ-2 ద్వారానే వ్యాప్తి చెందుతుందని తేలింది.

అదోక కిక్‌బ్యాక్ స్కీమ్!

నిధులను ఖర్చు పెట్టుకుంటారు.. వాటిని పంపినవారి లబ్ధికి పని చేస్తారు



- యూఎస్ఎయిడ్ నిధులపై ట్రంప్ మళ్లీ ఫైర్
- యూపీఏ హయాంలోనే భారత్‌కు ఆ నిధులు భారీగా వచ్చాయన్న బీజేపీ
- కాదు, అది బంగ్లాకు అందిన ఫండ్: కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: భారత్‌కు యూఎస్ఎయిడ్ నిధుల తరలింపుపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారాన్ని ఆయన 'కిక్‌బ్యాక్ స్కీమ్'గా దుయ్యబట్టారు. "ఈ నిధులు భారత్‌కే పోతున్నాయని మీరు ఊహించగలరా! వాటిని అందుకున్నవారు ఏం ఆలోచిస్తారనేది తలుచుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఇదొక కిక్‌బ్యాక్ స్కీమ్. నిధులు తీసుకుని ఖర్చు పెట్టుకోవడంతో అయిపోయే వ్యవహారం కాదిది. వాటిని పంపినవారికి తిరిగి ప్రయోజనం కలిగేలా కూడా పని చేస్తారు" అని ట్రంప్ విమర్శించారు. కాగా, ట్రంప్ వరుస వ్యాఖ్యలు భారత్‌లో రాజకీయ వేడిని రోజు రోజుకు పెంచుతున్నాయి. రాహుల్ దేశద్రోహి అని బీజేపీ అంటే, యూఎస్ ఎయిడ్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మరోవైపు, ఈ వివాదంలో ఏపీ మూలాలు కలిగిన అమెరికా సంతతి మహిళా అధికారి వీణారెడ్డి పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది. ఆందోళన కలిగిస్తున్న ఈ వ్యవహారాలపై భద్రతా సంస్థలు దృష్టి సారించాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని దేశద్రోహి అంటూ బీజేపీ జాతీయ ప్రతినిధి గౌరవ్ భాటియా శుక్రవారం తీవ్రంగా విమర్శించారు. భారత్‌ను బలహీనపరచడానికి ఆయన విదేశీ శక్తులతో కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. "యూపీఏ అధికారంలో ఉన్న పదేళ్లకాలంలో భారత్‌కు అమెరికా నుంచి 2వేల మిలియన్ డాలర్లకుపైగా సహాయక నిధులు అందాయి. మోదీ అధికారంలోకి వచ్చిన 2014 నుంచి ఇప్పటివరకు కేవలం 1.5 మిలియన్ డాలర్ల విలువైన ఫండ్ అమెరికా నుంచి వచ్చింది. భారత సార్వభౌమాధికారాన్ని కాంగ్రెస్ తాకట్టు పెడుతుందని, దేశాన్ని ముక్కలు చేస్తుందని తెలుసు కాబట్టే ఎక్కువ నిధులు అప్పట్లో అందేవి. ఆ పని మోదీ చేయబోరని తెలుసు కాబట్టే పెద్దగా నిధులు రావడం లేదు. గత పదేళ్ల నుంచి విదేశీ ఫండ్ ప్రభుత్వానికి కాకుండా ఎన్జీవోలకు అందుతున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల ముందు మోదీని ఓడించడానికీ, రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను నడిపించడానికీ ఎన్జీవోలకు అందే నిధులు ఒక్కసారిగా పెరిగాయి. దేశాన్ని ముక్కలు చేయడం కోసమే రాహుల్ ఆ యాత్రను అప్పట్లో నిర్వహించారు. ఆయనో దేశద్రోహి" అని గౌరవ్ భాటియా విరుచుకుపడ్డారు.

ట్రంప్ చెబుతున్న యూఎస్ఎయిడ్ నిధులు భారత్‌కు కాదు.. బంగ్లాదేశ్‌కు అందాయని కాంగ్రెస్ జాతీయ ప్రతినిధి పవన్ ఖేడా అన్నారు. ఓ ఆంగ్ల మీడియా పరిశోధనాత్మక కథనాన్ని ఉటంకిస్తూ ఆయన బీజేపీ ఆరోపణలను ఖండించే ప్రయత్నం చేశారు. మరోవైపు, యూఎస్ఎయిడ్ నిధులకు సంబంధించి బయటకువస్తున్న అంశాలు కలవరపాటు కలిగిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. భారత్‌లోని ఎన్నికల వ్యవస్థలో విదేశీ శక్తులు జోక్యం చేసుకోవడానికి ఆ నిధుల ద్వారా ప్రయత్నించాయన్న వార్తలు ఆందోళనకు గురి చేస్తున్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. "భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ శక్తులు జోక్యం చేసుకుంటున్నాయన్న అంశంపై సంబంధిత విభాగాలు, ఏజెన్సీలు దృష్టి సారించాయి. నిజాలు త్వరలోనే తెలుస్తాయి" అని ఆయన వివరించారు.

ఎవరీ వీణారెడ్డి?



వీణారెడ్డి యూఎస్ ఎయిడ్ మిషన్ భారత విభాగం డైరెక్టర్ హోదాలో 2021లో భారత్‌కు వచ్చారనీ, 2024 సార్వత్రిక ఎన్నికలు ముగియగానే తిరిగి అమెరికా వెళ్లిపోయారంటూ బీజేపీ చేసిన విమర్శలతో ఆమె పేరు తాజా వివాదంలో వినవచ్చింది. వీణారెడ్డికి ఆంధ్రప్రదేశ్ మూలాలు ఉన్నాయి. బీజేపీ రాజ్యసభ సభ్యుడు, న్యాయవాది మహేశ్ జెత్మాలనీ తొలిసారి వీణారెడ్డి ప్రస్తావన తెచ్చారు. 2024 ఎన్నికలప్పుడు ఓటింగ్ పెంపు పేరిట సాగించిన తన కార్యకలాపాలు భద్రతాసంస్థల దృష్టిలో పడకముందే వీణారెడ్డి తిరిగి అమెరికా వెళ్లిపోయారని మహేశ్ జెత్మాలనీ ఆరోపించారు. భారత్‌లో అమెరికా దౌత్యాధికారిగా పనిచేసిన ఎరిక్ గార్సెటీతో కలిసి వీణ పనిచేసేవారన్నారు. భారత్‌లోని అమెరికా ఎంబసీ, కాన్సులేట్‌కు చెందిన వెబ్‌సైట్లను అనుసరించి.. వీణారెడ్డి షికాగో యూనివర్సిటీలో ఎంఏ చేశారు. కొలంబియా స్కూల్ ఆఫ్ లాలో న్యాయవిద్యను అభ్యసించారు. ప్రభుత్వంలో చేరడానికి ముందు న్యూయార్క్, లాస్ ఏంజెలెస్, లండన్‌లో కార్పొరేట్ అటార్నీగా సేవలందించారు.

'వుమన్ ఆఫ్ ద ఇయర్'గా

పూర్ణిమా దేవి



- అసోం జీవశాస్త్రవేత్తకు 'టైమ్' అరుదైన గౌరవం

న్యూయార్క్, ఫిబ్రవరి 21: అసోంకు చెందిన ప్రముఖ జీవశాస్త్రవేత్త, వన్యప్రాణుల సంరక్షకురాలు పూర్ణిమా దేవి బర్మన్ (45)కు అరుదైన గౌరవం లభించింది. 2025కు గాను టైమ్ మేగజైన్ ప్రకటించిన 'ఉమెన్ ఆఫ్ ద ఇయర్' జాబితాలో ఆమెకు స్థానం దక్కింది. మెరుగైన, మరింత సమానమైన ప్రపంచం కోసం పనిచేస్తున్న 'అసాధారణ నాయకుల'కు ఇచ్చే ఈ అవార్డుకు ప్రపంచ వ్యాప్తంగా 13 మంది మహిళలు ఎంపిక కాగా, భారత్ తరఫున పూర్ణిమా దేవిని మాత్రమే వరించింది. అసోంకు చెందిన 45 ఏళ్ల పూర్ణిమా దేవి జంతుశాస్త్రంలో మాస్టర్స్ చేశారు. అనంతరం స్థానికంగా ఉండే గ్రేటర్ అడ్జటంట్ జాతికి చెందిన పెద్ద కొంగలపై పీహెచ్‌డీ చేయాలనుకున్నారు. ఈ క్రమంలోనే అవి అంతరించిపోవడాన్ని గుర్తించారు. 2007 నుంచి వాటి సంరక్షణకు పాటుపడుతున్నారు. ఇందుకోసం 'హర్‌గిలా ఆర్మీ' పేరిట మహిళలతో ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఓ అంచనా ప్రకారం 2007లో అసోంలో మిగిలున్న 450 గ్రేటర్ అడ్జటంట్ కొంగల సంఖ్య 2023 నాటికి 1800కు పెరిగింది.

హథ్రాస్ తొక్కిసలాటలో భోలే బాబాకు క్లీన్ చిట్

లఖ్‌నవూ, ఫిబ్రవరి 21: ఉత్తరప్రదేశ్‌లోని హథ్రాస్‌లో జరిగిన తొక్కిసలాటతో భోలే బాబాకు ఎలాంటి సంబంధం లేదంటూ న్యాయ విచారణ కమిషన్ క్లీన్ చిట్ ఇచ్చింది. ఇందుకు కార్యక్రమ నిర్వాహకులు, స్థానిక అధికారులు, పోలీసులదే బాధ్యత అని తెలిపింది. గత ఏడాది జులై రెండో తేదీన విశ్వ హరి భోలే బాబా పాల్గొన్న సత్సంగ్‌లో తొక్కిసలాట జరగడంతో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై విచారణ జరిపిన జ్యుడీషియల్ కమిషన్.. భక్తుల సంఖ్యకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయని నిర్వాహకులదే తప్పని తేల్చింది.

నన్ను తేలికగా తీసుకోవద్దు: షిండే



నాగ్‌పూర్, ఫిబ్రవరి 21: "నన్ను తేలికగా తీసుకోవద్దు. నన్ను ఒకసారి ఇలానే తేలికగా తీసుకుంటే 2022లో ప్రభుత్వమే మారిపోయింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది".. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాగ్‌పూర్‌లో శుక్రవారం చేసిన వ్యాఖ్యలివి. నాకు సీఎం ఫడణవీస్‌కు మధ్య విభేదాలు లేవు. అంతా ఠండా ఠండా కూల్‌కూల్ అంటూ మూడు రోజుల క్రితం పేర్కొన్న షిండే మాటల్లో వచ్చిన మార్పు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది. మహారాష్ట్రలోని అధికార మహాయుతి కూటమిలో అంతర్యుద్ధం తీవ్ర స్థాయికి చేరిందనే ప్రచారానికి బలం చేకూర్చింది. బీజేపీ, శివసేన(షిండే వర్గం), ఎన్సీపీ(అజిత్ పవార్ వర్గం)తో కూడిన మహాయుతి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో 288 స్థానాలకు గాను 230 స్థానాల్లో గెలిచి అధికారం చేపట్టింది. షిండేకు సీఎం పదవి ఇవ్వకపోవడంతో ఆయన వర్గం నేతల్లో కూటమిపై వ్యతిరేకత మొదలైంది. రాయ్‌గడ్, నాసిక్ నియోజకవర్గాల ఇన్‌చార్జి మంత్రుల నియామకం అంశంలో ఫడణవీస్, షిండే మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి.

భాష ఆధారంగా వివక్షకు యత్నం!



మరాఠీ సాహిత్య సమ్మేళన్‌లో మోదీ, పవార్

- 'హిందీ'పై రాజకీయ రచ్చ నేపథ్యంలో మోదీ ఆరోపణలు
- త్రిభాషా ఫార్ములా అమలు చేయాల్సిందేనన్న కేంద్ర మంత్రి ప్రధాన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి)/కడలూరు: భాష ఆధారంగా వివక్ష చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రధాని మోదీ శుక్రవారం అన్నారు. భారతీయ భాషల మధ్య ఎన్నడూ శత్రుత్వం లేదని, ఒకదానికొకటి ప్రభావితం చేసి, సుసంపన్నం చేసుకున్నాయని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా హిందీని బలవంతంగా రుద్దేందుకు కేంద్రం చూస్తున్నదనే రాజకీయ రచ్చ నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళన్ ప్రారంభ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ అపోహలు, తప్పుడు అభిప్రాయాలకు దూరంగా ఉండి, అన్ని భాషలను స్వీకరించడం మన సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మరోవైపు రాజకీయ కారణాలతో జాతీయ విద్యావిధానం అమలు చేయకపోవడం సరైంది కాదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. త్రిభాషా విధానాన్ని అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. దక్షిణాదిపై హిందీ భాషను రుద్దేందుకే ఈ సూత్రాన్ని ప్రవేశపెట్టారని, ఎన్ఈపీని అమలు చేస్తేనే సమగ్ర శిక్షా అభియాన్ నిధులు విడుదల చేస్తామనడం సరైంది కాదంటూ తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఇందుకు జవాబుగా ధర్మేంద్ర ప్రధాన్ శుక్రవారం స్టాలిన్‌కు సందించిన లేఖలో త్రిభాషా ఫార్ములాకు, జాతీయ విద్యా విధానానికి అంతర్గత సంబంధం ఉందని స్పష్టం చేశారు. దీంతో ఈ ఫార్ములా పాటించని రాష్ట్రాలకు కేంద్ర నిధులు రావన్నది స్పష్టమవుతోంది!

తేనెతుట్టెపై రాళ్లు విసరొద్దు: స్టాలిన్

ప్రధాన్ వ్యాఖ్యలపై స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. తేనెతుట్టెపై రాళ్లు విసరొద్దని హెచ్చరించారు. తమిళ భాష, తమ రాష్ట్రం, ప్రజలకు హాని కలిగించే ఏ విధమైన కార్యకలాపాలను అనుమతించబోమని శుక్రవారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్పష్టం చేశారు. 'విద్యపై రాజకీయాలు చేస్తుంది ఎవరు? మీరా.. మేమా?' అని ప్రశ్నించారు. త్రిభాషా విధానాన్ని అమలు చేస్తేనే కేంద్ర నిధులను విడుదల చేస్తామని చెప్పడం బ్లాక్‌మెయిల్ కాదా? అని నిలదీశారు.

చిత్రజ్యోతి

SINCE 1965

భం భం శివ...

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ ప్రధాన పాత్రల్లో విజయ్ కనకమేడల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'భైరవం'. కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో అదితి శంకర్, ఆనంది,



దివ్య పిళ్లై కథానాయికలు. 'భైరవం' థీమ్ సాంగ్‌ను చిత్ర బృందం శుక్రవారం విడుదల చేసింది. 'భం భం భం శివ...' అంటూ చైతన్య ప్రసాద్ సాహిత్యం, శివుని దైవిక సారాన్ని అందంగా ఆవిష్కరించింది. ఈ పాటకు శ్రీచరణ్ పాకాల సంగీతం అందించగా శంకర్ మహదేవన్ అద్భుతంగా ఆలపించారు. బెల్లకొండ శ్రీనివాస్ పాత్ర శివ తాండవం స్ఫూర్తితో సమ్మోహన పరుస్తుంది. ఒక ఆలయం ముందు చిత్రీకరించిన సన్నివేశాలు పాటకు ఆధ్యాత్మికతను జోడించాయి.

ఈడీ తీరుపై శంకర్ ఆగ్రహం

'యందిరన్' (రోబో) తమిళ చిత్రం కథా చౌర్యానికి సంబంధించిన కేసులో రూ.10.11 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం (ఈడీ) అధికారులపై దర్శకుడు శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'యందిరన్' చిత్రం నిర్మాణ సమయంలో ఆ చిత్ర కథ సంబంధిత వివాదంలో అక్రమ నగదు లావాదేవీలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై జరుగుతున్న విచారణలో భాగంగా ఆస్తులు జప్తు చేసినట్లు ఈడీ గురువారం తన ఎక్స్‌పేజీలో ప్రకటన వెలువరించింది. ఈ చర్యను శంకర్



తీవ్రంగా ఖండిస్తూ వివరణ ఇచ్చారు. 'యందిరన్' కథకు సంబంధించిన కేసులో పిటిషనర్ ఆరూర్ తమిళ్‌నాడాన్ పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు తోసిపుచ్చిందని, ఆ కోర్టు తీర్పును విశ్వసించకుండా కేవలం ఫిర్యాదు ఆధారంగా ఈడీ తన ఆస్తులను జప్తు చేసిందని, ఈ చర్య చట్ట వ్యతిరేకమని, అధికారులు తమ చర్యలను పునః సమీక్ష జరుపుతారని తాను భావిస్తున్నానని చెప్పారు. జప్తు చర్యను ఉపసంహరించుకోకపోతే ఈడీ ఉత్తర్వును సవాలు చేస్తూ అప్పీలుకు వెళతానని శంకర్ పేర్కొన్నారు.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

మా సినిమాను బ్లాక్‌బస్టర్ చేయండి



నాని

'వీళ్లందరితో 'కోర్ట్' అనే సినిమా తీసి నేరం చేసింది నేనే. కావాలంటే నన్ను అరెస్ట్ చేసుకోండి. కానీ మా సినిమాను మాత్రం బ్లాక్‌బస్టర్ చేయండి' అంటూ చమత్కరించారు హీరో నాని. తన వాల్ పోస్టర్ సినిమా బేనర్‌పై ఆయన సమర్పించిన చిత్రం 'కోర్ట్ -స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించగా, రామ్‌జగదీశ్ దర్శకత్వంలో ప్రశాంతి త్రిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాత. మార్చి 14న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా యూనిట్ మీడియాతో ముచ్చటించింది. నాని మాట్లాడుతూ 'ఇలాంటి సినిమా తీసినందుకు గర్వపడుతున్నాను. దర్శి, రోషన్, శ్రీదేవి అద్భుతంగా నటించారు. కథ కోసం దర్శకుడు చాలా పరిశోధన చేశారు. ఇందులో కథే హీరో. సినిమా పూర్తయ్యాక ప్రేక్షకులు నిలబడి క్లాప్స్ కొడతారు. ఇది నా గ్యారెంటీ. మీరంతా ఓ మంచి చిత్రం చూడబోతున్నారు. ప్రేక్షకులను మెప్పించే అన్ని అంశాలు ఈ చిత్రంలో ఉన్నాయి' అని చెప్పారు. ప్రియదర్శి మాట్లాడుతూ 'నాని అన్న బేనర్‌లో సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రేక్షకులు మా సినిమాను ఆదరించాలి' అని కోరారు. 'నాని నమ్మకాన్ని వమ్ము చేయను. ఒక మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను' అని రామ్ జగదీశ్ అన్నారు. దర్శకుడు మంచి స్క్రిప్ట్‌తో అద్భుతమైన సినిమా తీశాడు అని దీప్తి గంటా తెలిపారు.

రకుల్ సినిమా.. ఒక టికెట్ కొంటే మరొకటి ఫ్రీ!



మార్కెట్‌లో వన్ ప్లస్ వన్ ఆఫర్లు చాలా కనిపిస్తుంటాయి. ఒక వస్తువు కొంటే మరొకటి ఉచితం అన్నమాట. వస్తువుల అమ్మకాలు పెంచుకోవడానికి ఇటువంటి పద్ధతుల్ని అనుసరిస్తుంటారు. అయితే దీన్ని సినిమాకు కూడా వర్తింపజేస్తూ ఒక టికెట్ కొంటే మరొకటి ఉచితంగా ఇస్తామని ప్రకటించిన ఘనత బాలీవుడ్ సినిమాకే దక్కింది. రకుల్ ప్రీత్ సింగ్ కొత్త చిత్రం 'మేరే హజ్బెండ్‌కీ బీవీ' చిత్రం శుక్రవారం విడుదల అయింది. అర్జున్ కపూర్ హీరోగా నటించిన ఈ సినిమాలో భూమీ పెడ్నేకర్ మరో కథానాయిక. ఒక పక్క 'ఛావా' చిత్రం బాక్సాఫీసు దుమ్ము దులుపుతోంది కనుక తమ సినిమాకు ప్రేక్షకులను రప్పించడం కోసం వన్ ప్లస్ వన్ ఆఫర్‌ను ప్రకటించారు 'మేరే హజ్బెండ్ కీ బీవీ' చిత్ర నిర్మాతలు. అయినా సరే కలెక్షన్లు అంత ఆశాజనకంగా లేవని అంటున్నారు. పాజిటివ్ రివ్యూలు వచ్చాయి కనుక వసూళ్లు మరింత పెరగవచ్చనే ఆశతో నిర్మాతలు ఉన్నారు. చిన్న సినిమాలకు బాలీవుడ్‌లోనూ కష్టాలు ఉన్నాయన్న మాట!



సరికొత్తగా ఎన్టీఆర్ పాత్ర

ఎన్టీఆర్ హీరోగా బాలీవుడ్‌లో స్ట్రెయిట్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'వార్ 2'. హృతిక్‌రోషన్ మరో కథానాయకుడిగా కనిపించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను రచయిత అబ్బాస్ మీడియాతో పంచుకున్నారు. 'వార్ 2' చిత్రీకరణ దాదాపు పూర్తికావొచ్చిందని చెప్పారు. ఈ సినిమాలో యాక్షన్ ఘట్టాలు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయన్నారు. ఎన్టీఆర్ పాత్రను ఎవరూ ఊహించని విధంగా దర్శకుడు అయాన్ ముఖర్జీ తీర్చిదిద్దాడనీ, ప్రేక్షకుల అంచనాలకు అందదని తెలిపారు. హృతిక్‌రోషన్, టైగర్‌ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన 'వార్' చిత్రానికి ఇది కొనసాగింపు. యష్‌రాజ్ ఫిల్మ్స్ బేనర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. ఆగస్టు 14న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు యూనిట్ ప్రకటించింది. అబ్బాస్ మాత్రం ఆగస్టు 25న 'వార్ 2' ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశముందని చెప్పడం గమనార్హం.

తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి

హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, తిరుపతి, విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్‌లోని
గౌరవనీయులైన సినిమా థియేటర్ల యాజమాన్యముల వారందరికీ
ఆర్యా !

చలన చిత్ర పరిశ్రమ ప్రస్తుతం అనేక సమస్యలతో అస్థిరత్వంగా వున్న విషయం అందరికీ తెలిసినదే. ముఖ్యముగా మన ఎగ్జిబిటర్స్ అనేక సంవత్సరముల నుండి పలు సమస్యలతో కొట్టుమిట్టాడుచున్నారు. మనకి వున్న సమస్యలను గురించి చర్చించుటకు అత్యవసర సమావేశమును ది. **24-02-2025 (సోమవారం)** తేదిన మధ్యాహ్నం **3-00 గంటలకు తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, గాంధీనగర్, విజయవాడలో** ఏర్పాటు చేయడమైనది. (సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : **0866-2573132, 2572958**)

కావున ప్రతి ఒక్క ఎగ్జిబిటర్ ఈ అత్యవసర సమావేశమునకు హాజరై తగిన సూచనలు సలహాలను యిచ్చిన ఎడల వాటిని కూలంకషంగా చర్చించి, ఆ ప్రకారముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారా వినతి పత్రమును ఇచ్చుటకు నిర్ణయించడమైనది.

తుమ్మల సీతారామ ప్రసాద్
అధ్యక్షులు, ఎగ్జిబిటర్ సెక్టార్ కౌన్సిల్

సౌరవ్ గంగూలీ బయోపిక్



టీమిండియా మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ బయోపిక్ గురించి చాలా రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అభిమానులు కూడా ఈ మూవీపై ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. తాజాగా సినిమా గురించి గంగూలీ అధికారిక ప్రకటన చేశారు. దీంతో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తన బయోపిక్‌లో బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు నటించనున్నట్లు చెప్పారు. అయితే ఆర్టిస్టుల డేట్స్ కారణంగా ఆలస్యం అవుతోందని మరో ఏడాది పాటు ఆగాల్సి ఉంటుందని తెలిపారు. కాగా, రాజ్‌కుమార్ రావు తాజా చిత్రం 'స్త్రీ-2' ఇటీవలె విడుదలై ఘన విజయం సాధించింది. ప్రస్తుతం భూల్ చూక్ మాఫ్, టోస్టర్, మాలిక్ చిత్రాలతో రాజ్‌కుమార్ బిజీగా ఉన్నారు.

'లెవెన్' కోసం ఆండ్రియా ఆట, పాట



నవీన్‌చంద్ర హీరోగా నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రాన్ని అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం శ్రుతి హాసన్ పాడిన 'ద డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్ ఇప్పటికే విడుదలై ఆకట్టుకుంది. తాజాగా ఇప్పుడు ఆండ్రియా జెర్మియా ఆలపించడంతో పాటు నర్తించిన ప్రత్యేక గీతం 'ఇక్కడ రా' పాటను విడుదల చేశారు. రాకేందు మౌళి రాసిన ఈ పాటకు డి. ఇమ్మాన్ స్వరాలు అందించారు. రేయా హరి హీరోయిన్‌గా నటిస్తున్న 'లెవెన్' చిత్రం వేసవిలో విడుదల కానుంది.

అతిథి పాత్రలో



సుహాస్, మాళవిక మనోజ్ జంటగా రామ్ గోదల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఓ భామ అయ్యో రామ'. వి ఆర్ట్స్ బ్యానర్‌పై హరీశ్ నల్ల నిర్మిస్తున్నారు. కాగా, ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నారు. ఈ పాత్ర ఆయన చేస్తేనే బావుంటుందని భావించిన మేకర్స్ హరీశ్ శంకర్‌ను ఒప్పించారు. ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ఇటీవలె పూర్తి చేశారు. నిర్మాత హరీశ్ నల్ల మాట్లాడుతూ 'ఈ చిత్రం సుహాస్ కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుంది. ఎక్కడా రాజీ పడకుండా ఓ మంచి సినిమాను ప్రేక్షకులకు అందించబోతున్నాం. అడగ్గానే మా చిత్రంలో అతిథి పాత్రలో నటించిన హరీశ్ శంకర్‌కు కృతజ్ఞతలు' అని అన్నారు.

దేవంపల్లిలో యూరియా కోసం క్యూలైన్‌లో రైతులు



యూరియా కోసం రైతుల తిప్పలు

యూరియా కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారు. కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, చిగురుమామిడి తదితర మండలాల్లో రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో బారులు తీరుతున్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ సొసైటీకి 330 యూరియా బస్తాలు రావడంతో రైతులు ఎగబడ్డారు. గంట లోపే బస్తాలు అయిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. - ఆంధ్రజ్యోతి, తిమ్మాపూర్

రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు

ప్రత్యేక పాలకమండళ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో పరిపాలనా వ్యవహారాలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర న్యాయ శాఖ.. ధర్మాదాయ, హిందూ మత సంస్థలు, ఎండోమెంట్స్ చట్టం-1987లో కీలక సవరణకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో సమర్పించే ముందు ఈ సంస్కరణపై మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. రూ.100 కోట్లుపైగా వార్షిక ఆదాయం ఉన్న ఆలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) తరహాలో ప్రత్యేక పాలకమండలి బోర్డుల ఏర్పాటుకు ఈ చట్ట సవరణ ఉపకరిస్తుంది. ప్రత్యేక పాలకమండలి బోర్డుల ఏర్పాటుతో ఆయా ఆలయాల పరిపాలన వ్యవహారాలు మరింత పారదర్శకంగా జరిగే అవకాశముందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కాగా, రాష్ట్రంలో రూ.100 కోట్లకు పైగా వార్షిక ఆదాయం ఉన్న దేవాలయాలైన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయాలకు ప్రత్యేక పాలకమండలి బోర్డులు ఏర్పాటు కానున్నాయి. ఇక, ఆలయాలకు ప్రస్తుతమున్న ధర్మకర్త మండలి సంస్కరణకు కూడా ఈ చట్ట సవరణ..అవకాశం ఇస్తుంది. అంతేకాక, వంశపారంపర్యంగా ధర్మకర్తల మండలిలో ఉన్న సభ్యులను కొత్తగా ఏర్పాటు చేసే పాలకమండలి బోర్డుల్లో సభ్యులుగా చేర్చేందుకు వీలు కల్పిస్తుంది. ఈ మార్పులను అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. అయితే, ఈ చట్ట సవరణను యాదగిరి గుట్ట ఆలయానికి మాత్రమే పరిమితం చేస్తారా ? లేక మిగిలిన ఆలయాలకు అమలు చేస్తారా ? అనే విషయంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు.

తెలంగాణలో ప్రశ్నార్థకంగా కులగణన

» బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

కరీంనగర్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ప్రశ్నార్థకంగా మారిందని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ముస్లింలను బీసీల్లో కలిపి మతపరమైన రిజర్వేషన్లు ఆపాదిస్తున్నారని, తద్వారా బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ప్రజలు ఆలోచించాలన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో వికసిత్ భారత్ బడ్జెట్-2025పై నిర్వహించిన మేధావుల సమావేశానికి పురందేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల కోసం కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి పనిముట్లు, రుణాలు అందజేస్తోందని తెలిపారు.

'లక్ష డప్పులు' వాయిదా: మందకృష్ణ మాదిగ



బర్కత్‌పుర, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆనాడు కేసీఆర్ హయాంలో కడియం శ్రీహరి, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో దామోదర రాజనర్సింహ మాదిగలకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఫిబ్రవరి 7న జరగాల్సిన 'లక్ష డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక ఉద్యమం తాత్కాలికంగా వాయిదా పడిందని, ఈ నెల 24న సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. మహ్మద్ షమీ అక్తర్ ఏకసభ్య కమిషన్ గడువును మార్చి 10వ తేదీ వరకు పొడిగించారని, ఎస్సీల్లో 58 ఉప కులాలు తమకు జరిగిన అన్యాయాలపై నివేదిక సమర్పించాలని పిలుపునిచ్చారు.

ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకున్నదెవరు..?

» కేసులు వేసింది కాంగ్రెస్ నేతలు కాదా: జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): ఏపీలో ప్రాజెక్టుల విషయంలో జగన్, చంద్రబాబు ఒకే వైఖరితో ఉన్నారని.. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో, ఇప్పుడు తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్, బీజేపీలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటా గురించి మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నిస్తే.. కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి చేసిన చెత్త వ్యాఖ్యలనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

విప్లవానికి నాయకత్వాన్ని ఇచ్చిన ఘనత ఆర్ఎస్‌యూది: విరసం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): భారత విప్లవానికి నాయకత్వాన్ని అందించిన ఘనత రాడికల్ స్టూడెంట్స్ యూనియన్(ఆర్ఎస్‌యూ) సొంతమని విప్లవ రచయితల సంఘం(విరసం) ప్రతినిధి పాణి అన్నారు. ఆర్ఎస్‌యూ ప్రస్తుతం కనిపించకపోయినా.. అది అందించిన చైతన్యం వర్తమానానికి వెలుతురు తోవగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని సుందర విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న '50 ఏళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం' సదస్సుల్లో భాగంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాణి పాల్గొన్నారు. 'విప్లవ విద్యార్థి సంఘం- మేధో సాహితీ రంగాలపై వేసిన ప్రభావం' అంశంపై కీలకోపన్యాసం చేశారు. రెండో రోజు కార్యక్రమాల్లో భాగంగా '50ఏళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం - అనుభవాలు, జ్ఞాపకాలు', 'వేగుచుక్కలు - విప్లవ విద్యార్థి అమరుల జీవన రేఖలు' అనే పుస్తకాలను అమరుల కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. ఇక, విప్లవ విద్యార్థి ఉద్యమంలో మహిళల పాత్రపై జ్యోతి మాట్లాడుతూ.. నిజమైన స్వేచ్ఛ సామాజిక మార్పుతోనే లభిస్తుందని ఆర్ఎస్‌యూ బోధించిన విషయాన్ని గుర్తుచేశారు. 'విప్లవ విద్యార్థి సంఘం-కుల వ్యతిరేక పోరాటాలు' అంశంపై రాజశేఖర్ మాట్లాడుతూ విప్లవోద్యమాన్ని బలహీనపరిచడంతో పాటు ప్రజల్లో చీలికలు సృష్టించే కుట్రలో భాగంగానే అస్తిత్వ ఉద్యమాలు ఉనికిలోకి వచ్చాయని అభిప్రాయపడ్డారు. విప్లవ విద్యార్థి ఉద్యమ వారసత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం నేడు మరింత పెరిగిందని ఢిల్లీకి చెందిన గురుకీరత్ కౌర్ పేర్కొన్నారు.

25న ఎస్సీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో భేటీ

» మాదిగ, అనుబంధ కులాల ఐక్య వేదిక

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో అసువులు బాసిన మాదిగ సామాజికవర్గ అమరవీరుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు, అమరవీరుల స్థూపం ఏర్పాటుపై ఈ నెల 25న ఒక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్య వేదిక వెల్లడించింది. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఉన్న మాదిగ సామాజికవర్గానికి చెందిన శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అన్ని మాదిగ, మాదిగ అనుబంధ కులాల సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది.

బ్లడ్ బ్యాంకుల్లో దొంగలు!



(మొదటిపేజీ తరువాయి)

వాటాలు వారికి చేరుతుండడమే ఇందుకు కారణమని పేర్కొంటున్నారు. నీలోఫర్ బ్లడ్ బ్యాంక్‌లో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్(బీబీఎంవో), నర్సింగ్ ఆఫీసర్, ఒక కౌన్సిలర్, ఆరుగురు ల్యాబ్ టెక్నీషియన్స్(ఎల్టీలు) పని చేస్తున్నారు. వీరితో పాటు ల్యాబ్ అసిస్టెంట్, ఒక వార్డు బాయ్, ఇంటర్నీ, ఎల్టీలపై పర్యవేక్షణకు ఒక టెక్నికల్ సూపర్ వైజర్ కూడా ఉన్నారు. బ్లడ్ బ్యాంకుపై నర్సింగ్ ఆఫీసర్ పర్యవేక్షణ చేయాలి. బీబీఎంవో ఎప్పటికప్పుడు ఆడిట్ చేయాలి. కానీ అక్కడ ఇటువంటిదేమీ జరగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్లడ్ బ్యాగ్‌లపై ఉండే ఆస్పత్రి స్టిక్కర్లను తొలగించి, బయటకు తరలిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రధానంగా ట్రాన్స్‌పరెంట్ బ్యాగ్‌ల విషయంలో లెక్కాపత్రం ఉండటం లేదని చెబుతున్నారు. సాధారణంగా బ్లడ్ బ్యాగుల్లో లీకేజీలు, డ్యామేజీలు ఉంటాయి. దీన్నే అక్రమార్కులు ఆయుధంగా వాడుకుని.. రక్తం బ్యాగులను అమ్మేసుకుంటున్నారు. సింగిల్ బ్లడ్ డోనర్ బ్యాగ్ అయితే ప్రైవేటులో రూ. 13-15 వేల దాకా ఉంటుంది. ఇక, అరుదైన బ్లడ్ గ్రూపు రక్తానికి బయట చాలా డిమాండ్ ఉంది. కొన్ని సందర్భాల్లో వాటిని కూడా బయటకు తరలిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. నీలోఫర్ బ్లడ్ బ్యాంకులో జరుగుతున్న అక్రమాలపై తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అక్కడి ఉన్నతాధికారుల పాత్రపైనా ఆరా తీయాలని వైద్య సిబ్బంది కోరుతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోని బ్లడ్ బ్యాంకులపై పర్యవేక్షణ కొరవడుతోంది. బ్లడ్ బ్యాంకుల్లోకి ఎంత రక్తం వస్తుంది? ఎంత బయటకు వెళ్తుంది? అనే అంశాలను పరిశీలించే వారే లేరు. ఇదే అదునుగా కొన్ని చోట్ల రక్తం బ్యాగులను గుట్టుగా అమ్మేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. గత ప్రభుత్వ హయాంలో ప్రతి జిల్లాకు ఒక సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ (ఎస్డీపీ) యంత్రాలను కొనుగోలు చేసి పంపారు. మార్కెట్‌లో ఆ మిషన్ ధర రూ.18-20 లక్షల దాకా ఉంటే.. ఏకంగా రూ.40లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. ఆయా యంత్రాలను సరఫరా చేసే కంపెనీలే ఎస్డీపీ కిట్స్‌ను అందిస్తామని అగ్రిమెంట్ చేసుకున్నాయి. కానీ, ఏడాది పాటు ఎస్డీపీ కిట్లను అందించిన సంస్థలు.. ఆ తర్వాత వాటి సరఫరాను నిలిపివేశాయి. దీంతో ఎస్డీపీ యంత్రాలున్నప్పటికీ.. ఉపయోగం లేకుండా పోయింది. ఇక, బ్లడ్ బ్యాంకుల్లో పని చేసే సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలూ ఇవ్వడం లేదు. మొత్తంగా బ్లడ్ బ్యాంకులపై పర్యవేక్షణ కొరవడి, నిర్వీర్యమవుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పర్యాటకానికి అందం!

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికే థీమ్‌ల రూపంలో సిద్ధం చేసింది. మరి కొన్ని రూపుదిద్దుకుంటున్నాయి. హైదరాబాద్ ఆవల ఉన్న పర్యాటక ప్రాంతాలు రామప్ప ఆలయం, యాదగిరిగుట్ట క్షేత్రం, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ వగైరాలను ఈ పోటీల ద్వారా ప్రమోట్ చేయాలని సర్కారు భావిస్తోంది. అలాగే ఈ పోటీల ద్వారా మెడికల్ టూరిజం, మౌలిక సదుపాయాలు, భద్రత, విదేశాలతో అనుసంధానంపై హైదరాబాద్‌కు ఉన్న సౌలభ్యత, చేనేతలు ఇతర చేతి వృత్తులు, సంప్రదాయ కళలకు అంతర్జాతీయ వేదికపై ప్రాచుర్యం లభిస్తుందని భావిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో తెలంగాణ పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ 'ఆంధ్రజ్యోతి 'తో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పోటీలకు సంబంధించిన పలు విషయాలను ఆమె వెల్లడించారు. ఆమె మాటల్లోనే..

ప్రపంచం కళ్లన్నీ తెలంగాణవైపే!

"ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ పర్యాటక శాఖతో పాటు, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ కలిపి నిర్వహిస్తాయి. పోటీలను ఈ సారి హైదరాబాద్‌లో నిర్వహిస్తామని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌కు సంబంధించిన ప్రతినిధులు రాష్ట్రానికి మెయిల్ ద్వారా తెలిపారు. దీనికి ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ప్రపంచ సుందరి పోటీలు ఇక్కడ నిర్వహించే క్రమంలో తెలంగాణను కూడా ప్రపంచ వేదికపై నిలిపేందుకు ఒక అవకాశం వచ్చింది. 140 దేశాల నుంచి యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. వివిధ దేశాల నుంచి 4వేల మంది దాకా మీడియా ప్రతినిధులు వస్తున్నారు. ఫలితంగా మిస్ వరల్డ్ పోటీలతో పాటు పోటీల్లో పాల్గొనే యువతులు, ఆయా దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటిస్తారు కాబట్టి.. తెలంగాణ ప్రత్యేకతలేమిటో ఒకేసారి ప్రపంచం ఎదుట ఆవిష్కరించినట్లు అవుతుంది. ఫలితంగా రాజధాని హైదరాబాద్ సహా తెలంగాణపై పర్యాటకపరంగా ప్రపంచ దేశాల్లో ఆసక్తినెలకొంటుంది. ప్రపంచానికి తెలంగాణను పరిచయం చేసేందుకు వీలుగా మేం కొన్ని థీమ్స్‌ను రూపొందిస్తున్నాం.

హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ థీమ్: ఇందులో రాష్ట్రంలో ఉన్న చేనేత, జౌళి శాఖల పరిధిలో ఉంటే వస్తువులు, వస్త్రాలకు సంబంధించిన ప్రదర్శన ఉంటుంది. పోచంపల్లి చీరలు, నారాయణపేట, సిరిసిల్ల, గద్వాల లాంటి ప్రాంతాల్లోని వస్త్రాలను నేసేవారిని ఆహ్వానిస్తాం.. వారి ద్వారా పోటీల్లో పాల్గొనే వారికి వివరించే కార్యక్రమం ఉంటుంది. ఇందుకోసం ఒక భారీ ఈవెంట్లను నిర్వహిస్తాం. ఇప్పటికే తెలంగాణలో నేసిన చీరలు, ఇతర వస్త్రాలకు బయట దేశాల్లో బాగా డిమాండ్ ఉంది. ఈ కార్యక్రమంతో మిగిలిన దేశాలకూ మన చీరల ప్రత్యేకతలు తెలుస్తాయి.

కాకతీయ సర్క్యూట్ (హెరిటేజ్ థీమ్): ఇందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న వారసత్వ కట్టడాలను చూపిస్తారు. 800 ఏళ్ల క్రితం కాకతీయుల ఏలుబడిలో నిర్మితమైన రామప్ప ఆలయం, కాకతీయుల చరిత్ర, వేయి స్తంభాల గుడి, మేడారం వనదేవతలు సమ్మక్క-సారక్క ప్రాశస్త్యం, లక్నవరం సరస్సు ఇలా పలు వారసత్వ కట్టడాలకు సంబంధించిన ప్రాంతాలకు వారిని తీసుకెళ్తాం. ఫలితంగా రాష్ట్రంలోని వారసత్వ కట్టడాలన్నీ ప్రపంచ వ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందుతాయి.

బుద్ధిస్ట్ సర్క్యూట్: ఈ సర్క్యూట్‌లో ప్రధానంగా బుద్ధవనం, నాగార్జునసాగర్ కొండతో పాటు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామం దగ్గర ఉన్న దక్షిణ భారతదేశంలోనే రెండో అతిపెద్ద బౌద్ధ స్థూపాన్ని చూపనున్నారు. తద్వారా తెలంగాణలోని బుద్ధిస్ట్ సర్క్యూట్ ప్రపంచానికి తెలుస్తుంది.

గచ్చిబౌలిలో ప్రారంభ కార్యక్రమం

మిస్ వరల్డ్ పోటీల ప్రారంభ కార్యక్రమాన్ని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించాలని భావిస్తున్నామని స్మితా సబర్వాల్ పేర్కొన్నారు. పోటీలకు సంబంధించి మార్చి 7, 8 తేదీల్లో అధికారికంగా ప్రకటన వెలువడొచ్చునన్నారు. పోటీలు ఎప్పుడుంటాయి? పోటీల్లో పాల్గొనే వారు రాష్ట్రంలో ఏ రోజు.. ఎక్కడ పర్యటిస్తారు? అనే వివరాలను వెల్లడిస్తామని చెప్పారు.



సేఫ్టీ థీమ్: ప్రపంచ దేశాల నుంచి తెలంగాణ, హైదరాబాద్‌కు వచ్చే ప్రజలకు ఇక్కడున్న భద్రత గురించి వివరిస్తారు. పర్యాటకుల కోసం భద్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న విషయాలన్నీ ప్రపంచం ఎదుట ఆవిష్కృతమవుతాయి. తెలంగాణలో పర్యటిస్తే సేఫ్ అనే భావన పర్యాటకుల్లో కలుగుతుంది.

పెట్టుబడులు: తెలంగాణ ప్రభుత్వం వృద్ధి (గ్రోత్) గురించి ఇక్కడి పెట్టుబడులు గురించి కూడా ప్రత్యేకంగా వివరిస్తారు. ప్రపంచంలోని ఎన్నో కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఎందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి? ఇక్కడ వారికి కల్పించే సౌకర్యాలు ఏమిటి? అనే అంశాలతో పాటు మౌలిక సదుపాయాల గురించి కూడా వివరిస్తారు.

మెడికల్ టూరిజం: హైదరాబాద్‌కు అత్యాధునిక వైద్య సేవలకు నిలయం అనే పేరుంది. ఇప్పటికే ఆఫ్రికా దేశాల నుంచి వివిధ రకాల చికిత్సల కోసం చాలా మంది వస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలతో ఉన్న ఆస్పత్రుల విశిష్టతలు ఏమిటో చెప్పేందుకు పోటీల్లో పాల్గొనే వారిని అక్కడికి తీసుకెళ్లి వారికి తెలియజేస్తాం. ఒక రోజు మొత్తం ఆస్పత్రులు, వాటి ప్రత్యేకతల గురించే తిరిగేలా ప్రణాళిక సిద్ధం చేశాం.

ఎకో టూరిజం: రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజంపై దృష్టి సారించింది. వికారాబాద్ సహా రాష్ట్రంలోని ఎకో టూరిజం ప్రాంతాలన్నింటి దగ్గరికి పోటీల్లో పాల్గొనే వారిని తీసుకెళ్లి, వాటి ప్రత్యేకతలను వివరిస్తాం. ఫలితంగా రాష్ట్రంలోని ఎకో టూరిజం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశాలు పెరుగుతాయి.

హస్త కళలు, కళలు: ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పారామంలో ఒక స్టాల్‌ను ఏర్పాటుచేస్తాం. అక్కడ తెలంగాణలో ఉన్న ఎన్నో రకాల హస్తకళలను ఉంచుతాం. వాటిని ఎలా తయారుచేశారు? వాటి ప్రత్యేకతలేమిటి? అనేది వారికి తెలియజేస్తాం.

అప్పుడు పెత్తనం చేసిన అధికారులు..

ఇప్పుడు బీఆర్ఎస్ కోవర్టుల్లా పనిచేస్తున్నారు

» మా ప్రభుత్వాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారు
» జీఎస్టీ స్కామ్‌లో సోమేశ్‌పై చర్యలుండాలి
» సీఎం చేతిలో అవినీతి అధికారుల చిట్టా
» ఒక్కో విభాగాన్ని ప్రక్షాళన చేస్తున్నారు
» మీడియాతో చిట్‌చాట్‌లో మధుయాష్కీ



హైదరాబాద్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): "బీఆర్ఎస్ హయాంలో పెత్తనం చేసిన అధికారులే.. ఇప్పుడు కోవర్టులుగా మారి బీఆర్ఎస్ పెద్దలకు సహకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు" అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. జీఎస్టీ స్కామ్‌లో రూ.1,100 కోట్ల మేరకు అక్రమాలకు పాల్పడినట్లు సీఐడీ విచారణలో తేలిన నేపథ్యంలో మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్‌పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో కీలక స్థానాల్లో ఉండి.. ఆ పార్టీ నేతలతో కలిసి అక్రమాలకు పాల్పడిన అధికారులు ఇప్పుడూ అదే స్థానాల్లో ఉన్నారని, కీలక సమాచారాన్ని ప్రతిపక్ష పార్టీకి చేరవేస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వద్ద అవినీతి అధికారుల చిట్టా ఉందని, ఆయన ఎప్పటికప్పుడు సమీక్షలు చేపడుతూ.. అలాంటి వారిని బదిలీ చేస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారంటున్న బండి సంజయ్.. ముందు ఆయన బండిలో ఎమ్మెల్యేలు, నాయకులు ఉన్నారా? లేదా? చూసుకుంటే మంచిదన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులూ వచ్చి తమ సీఎంను అప్పుడప్పుడు కలిసి వెళుతుంటారని గుర్తు చేశారు. లిక్కర్ స్కామ్‌లో కవితకు బెయిల్ ఇప్పించినందుకే.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని పోటీ పెట్టకుండా బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోందన్నారు. బీఆర్ఎస్ పాలనలో చెట్ల సంతోష్‌రావు.. రూ.10విలువైన మొక్కను రూ.50కి కొనిపించి రూ.కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. రాజలింగమూర్తి హత్యలో పోలీసు వైఫల్యం ఉందని, ఆయనకు ప్రాణహాని ఉందన్నప్పుడు ముందస్తుగా రక్షణ కల్పించాల్సిందని అభిప్రాయపడ్డారు.

ఏఐసీసీ హెల్త్ కేర్ ప్రొఫెషన్

అధ్యక్షుడిగా ఆదిత్యరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రొఫెషనల్ కాంగ్రెస్‌లో హెల్త్ కేర్ ప్రొఫెషన్ అధ్యక్షుడిగా రాష్ట్రానికి చెందిన ఆదిత్యరెడ్డి నియమితులయ్యారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి కుమారుడైన ఆదిత్యరెడ్డి.. ఢిల్లీలో ప్రొఫెషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ చక్రవర్తి చేతుల మీదుగా శుక్రవారం నియామకపత్రాన్ని అందుకున్నారు.

భూ వివాదంతోనే రాజలింగమూర్తి హత్య!

వివాదం అంతా భూపాలపల్లిలోని 319 సర్వే నంబరులోని భూమి చుట్టూనే

» భార్య సరళ చేసిన ఫిర్యాదులో ఇదే ప్రధానాంశం
» నిందితుల్లోని ఇద్దరికి ఈ భూమితోనే సంబంధం
» 8మంది అదుపులో!.. పలు వివాదాలపై అంతా ఒక్కటై చంపారా?



భూపాలపల్లి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య పథకం ప్రకారమే జరిగిందని, భూపాలపల్లి పట్టణంలో ఓ భూవివాదమే హత్యకు దారి తీసిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. హత్య వెనుక రాజకీయ కోణం ఏమైనా ఉందా? అనే అనుమానాలు వ్యక్తమైనా పట్టణంలోని 319 సర్వే నంబరులోని భూమిపై నెలకొన్న వివాదం చుట్టూనే ప్రధానంగా పోలీసుల దర్యాప్తు సాగుతోంది. బుధవారం హత్య జరిగిన వెంటనే ముగ్గురు నిందితులను, శుక్రవారం మరో ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులలోకి తీసుకున్నారు. నిందితుల్లో ఇద్దరికి 319 సర్వే నంబరులోని వివాదాస్పద భూమితో సంబంధాలు ఉండటం.. మృతుడి భార్య సరళ కూడా 319 సర్వే నంబరు భూ వివాదాన్నే ఫిర్యాదులో ప్రధానంగా ప్రస్తావించడం ఇక్కడ గమనార్హం. నిందితుల్లో ఒకరైన రేణికుంట్ల సంజీవ్ అనే వ్యక్తి స్థానిక బీఆర్ఎస్ నేత ఒకరికి అత్యంత సన్నిహితుడని పోలీసులు గుర్తించారు. రాజలింగమూర్తి హత్య జరిగాక సదరు నేతతో నిందితులు మాట్లాడినట్లు ప్రచారం జరుగుతుండటంతో ఘటనలో రాజకీయ కోణం ఏమైనా ఉందా? అసలు ఆ నేత ఎవరు? హత్య ఘటనకు ముందు, తర్వాత నిందితులు ఎవరెవరితో మాట్లాడారు? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. హత్యలో పాల్గొన్న మిగతా ముగ్గురు నిందితులతోనూ రాజలింగమూర్తికి భూ వివాదాలున్నట్లు.. అంతా ఒక్కటై ఆయన్ను హత్యచేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఐదుగురు నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు హత్య ఘటనకు సంబంధించి మరో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, ఆటో, ద్విచక్ర వాహనాలను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. కాగా ఈ హత్య కేసుకు సంబంధించి పోలీసులు శనివారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

రేవంత్‌కు తెలిసింది నోట్ల విలువే..

» నీటి, నోటి విలువ తెలియదు
» పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు
» కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమంటూ సీఎంకు హరీశ్ కౌంటర్



హైదరాబాద్/సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పాలమూరు ప్రగతిపై సీఎం రేవంత్‌రెడ్డి తనకు అలవాటైన పైశాచిక భాషలో పచ్చి అబద్ధాలాడారని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఆయనకు నీటి విలువ, నోటి విలువ తెలియదని.. తెలిసిందల్లా అవినీతి నోట్ల విలువేనని ఆరోపించారు. దవడలు పగల గొట్టాల్సి వస్తే అన్నింటా దగా చేసి ఏపీ కృష్ణా జలాల దోపిడీని నిలువరించలేకపోతున్న మీ దవడనే పగలగొట్టాల్సి ఉంటుందని సీఎంనుద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'అరుపులు, పెడబొబ్బలతో రాష్ట్ర సాగు, తాగు నీటి కష్టాలు తీర్చలేవ్.. నిందలు వేయడం మాని నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకోవాలని హెచ్చరించా.. పాలమూరులో ఒక్క ఎకరానికి నీళ్లివ్వని అర్భకుడివి.. నువ్వు కేసీఆర్ మీద రంకెలేస్తావా..? ఆయన్ను విమర్శిస్తే సూర్యుడి మీద ఉమ్మేసినట్టే. ఉత్త వాగుడే తప్ప ఒక్కవాగు, చెక్‌డ్యాంపై ఒక్క ఇటుక పెట్టని వదరుబోతువు నువ్వు' అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నోరుంది కదా అని అడ్డగోలుగా మాట్లాడొద్దని.. బాధ్యతగల ముఖ్యమంత్రివనే విషయం మరచిపోవద్దన్నారు. పాలమూరును ఎడారిగా మార్చిన తెలుగుదేశం, కాంగ్రెస్‌లతో అనునిత్యం అంటకాగి ఆ జిల్లాకు తీరని ద్రోహం చేసింది రేవంతేనని శుక్రవారం ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. 'నీ దరిద్రపు కాంగ్రెస్ రాకుంటే పాలమూరు ఎత్తిపోతల పూర్తిచేసి నారాయణపేట కొడంగల్ రైతుల కాళ్లు కడిగేవాళ్లం.. నిన్ను ఎన్నుకున్న ఖర్మానికి పాలమూరు ప్రజలకు నీటి కటకట మొదలైందని గుర్తుంచుకో' అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనపై చర్చకు సిద్ధమా అంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. 'నీ పనికిమాలిన 14 నెలల పాలనపై చర్చకు నేను సిద్ధం. నీ సవాల్‌ను స్వీకరిస్తున్నా.. ఏ రోజు ఎక్కడికి రావాలో.. చెప్పు.. నీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో పాటు అన్నింటిపై చర్చిస్తా' అంటూ హరీశ్ కౌంటర్ ఇచ్చారు.

ఆ రైతుకు ఏ సమాధానం చెప్తావ్.. రేవంత్?

'అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్నావ్.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీభవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరికి ఏం సమాధానం చెప్తావ్.. రేవంత్..?' అంటూ సీఎంను హరీశ్ ప్రశ్నించారు. గాంధీభవన్ వరకు వచ్చిన వారు రేపో, మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాకా వస్తారన్నారు. కాగా, సిద్దిపేట నియోజకవర్గంలోని పొలాలకు యాసంగి పూర్తయ్యే వరకు రంగనాయకసాగర్ కాల్వల ద్వారా సాగు నీటిని అందించాలని మంత్రి ఉత్తమ్‌కు హరీశ్ లేఖ రాశారు. ప్రస్తుతం రంగనాయకసాగర్‌లో 1.85 టీఎంసీల నీరు మాత్రమే ఉందని.. మిడ్‌మానేరు నుంచి రెండు విడతలుగా రంగనాయకసాగర్‌లోకి నీళ్లు పంపింగ్ చేసేందుకు అధికారులను ఆదేశించాలని ఉత్తమ్‌ను కోరారు.

రేపు యాదగిరిగుట్టకు సీఎం

» బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో పాల్గొననున్న రేవంత్
» కేసీఆర్‌కు ఆహ్వానపత్రిక

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట క్షేత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సందర్శించనున్నారు. ఆ రోజు ఉదయం 11:54 గంటలకు ప్రధానాలయంలో స్వామివారి బంగారు విమాన గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో రేవంత్ పాల్గొంటారు. 50.5 అడుగుల ఎత్తయిన పంచతల స్వర్ణ శోభిత రాజగోపురాన్ని ఆవిష్కరిస్తారు. స్వర్ణ విమాన రాజగోపురం వద్దకు సీఎం చేరుకునేందుకు ఆలయ దక్షిణ తిరువీధుల్లో రెండు వైపులా మెట్లను ఏర్పాటు చేశారు. కాగా ఆదివారం యాదగిరిగుట్టలో జరిగే స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమం కోసం మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం వెళ్లింది. సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్‌కు శుక్రవారం ఆలయ కార్యనిర్వాహక అధికారులతో కలిసి పూజారులు వెళ్లారు. కేసీఆర్‌కు ఆహ్వానపత్రిక అందజేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు కూడా రావాలని ఆయన్ను ఆహ్వానించారు. కాగా ఆదివారం యాదగిరిగుట్టలో ప్రత్యేక కార్యక్రమం దృష్ట్యా ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంటల వరకు దర్శనాలను రద్దు చేశారు.



కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న యాదగిరిగుట్ట క్షేత్ర ప్రధానార్చకుడు, డిప్యూటీ ఈవో

రాజలింగమూర్తి ఫిర్యాదుకు కాలం చెల్లింది

ఆయనే మరణించినప్పుడు కాళేశ్వరంపై విచారణ అసాధ్యం

హైకోర్టు అభిప్రాయం.. భారీగా ప్రజాధనం వృథా అయింది

ఫిర్యాదుదారు లేకున్నా ప్రొసీడింగ్స్ కొనసాగించవచ్చు

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు.. సోమవారానికి వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహా ఇతరులు కారణమని పేర్కొంటూ దాఖలైన వ్యాజ్యంపై శుక్రవారం హైకోర్టులో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ ఫిర్యాదుకు కాలం చెల్లిందని హైకోర్టు అభిప్రాయపడగా, విచారణ కొనసాగించవచ్చని ప్రభుత్వం వాదించింది. దీనిని దాఖలు చేసిన నాగవెల్లి రాజలింగమూర్తి మరణించడంతో ఆయన భూపాలపల్లి జిల్లా కోర్టులో దాఖలు చేసిన ప్రైవేటు ఫిర్యాదుకు కాలంచెల్లిందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఫిర్యాదుదారు చనిపోయినట్లు పత్రికల ద్వారా తెలిసిందని పేర్కొంది. ఫిర్యాదుదారుడే లేనప్పుడు ఆ ప్రైవేట్ కంప్లైంట్‌పై ఇక విచారణ చేపట్టి ప్రయోజనం ఉండదని పేర్కొంది. కాళేశ్వరం అవినీతిపై దాఖలైన ఫిర్యాదుపై వ్యక్తిగతంగా హాజరుకావాలని భూపాలపల్లి జిల్లా కోర్టు జారీచేసిన ఉత్తర్వులను కొట్టేయాలని పేర్కొంటూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ మరోసారి జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. కేసీఆర్, హరీశ్‌రావు తరఫు న్యాయవాది వాదిస్తూ.. ఇది ప్రైవేట్ కంప్లైంట్ కాబట్టి ఫిర్యాదుదారు చనిపోయినందున ఇక విచారించడానికి ఏమీ లేదని తెలిపారు. రాజలింగమూర్తి తరఫు న్యాయవాది అభినవ్ వాదించడానికి ప్రయత్నించగా చనిపోయిన వ్యక్తి తరఫున ఎలా ప్రాతినిధ్యం వహిస్తారని ధర్మాసనం ప్రశ్నించింది. చనిపోయిన వ్యక్తి మీకు ఏ సూచనలు ఇవ్వగలరని అడిగింది. ప్రభుత్వం తరఫున పీపీ పల్లె నాగేశ్వర్‌రావు వాదిస్తూ.. ఫిర్యాదుదారు లేకపోయినా ప్రైవేటు కంప్లైంట్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను దిగువ కోర్టులో కొనసాగించవచ్చని పేర్కొన్నారు. ధర్మాసనం పిటిషన్‌ను ముగిస్తామని ఆదేశాలు ఇవ్వబోతుండగా.. తనకు కొంత సమయం ఇవ్వాలని కోరారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు, కర్ణాటక హైకోర్టు తీర్పులను సమర్పిస్తామని పేర్కొన్నారు. కాళేశ్వరం అంశం చాలా ముఖ్యమైనదని.. భారీ ప్రజాధనంతో ముడిపడిన అంశమని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. తాము కేసు మెరిట్స్ గురించి మాట్లాడటం లేదంది. చనిపోయిన వ్యక్తి దాఖలు చేసిన ప్రైవేట్ కంప్లైంట్‌పై కేసు కొనసాగించవచ్చా? లేదా? అనే సాంకేతిక అంశంపై వాదనలు వింటున్నామని పేర్కొంది. ఆయన పదే పదే కాళేశ్వరం అవినీతిపై వాదనలు వినిపించడాన్ని అడ్డుకుంది. సోమవారం వరకు సమయం అడగడంతో విచారణను వాయిదా వేసింది.

అంబేడ్కర్ వర్సిటీ ఎంబీఏ ప్రవేశ పరీక్ష వాయిదా

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): డా. బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎంబీఏ(హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్) పరీక్ష వాయిదా పడింది. మార్చి 2వ తేదీన జరగాల్సిన ఈ పరీక్షను సాంకేతిక సమస్యల కారణంగా మార్చి 9వ తేదీకి వాయిదా వేసినట్లు విద్యార్థి సేవల విభాగ డైరెక్టర్ డా.వై.వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 4వ తేదీ వరకు అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు.

పెరుగుతున్న ఎండ తీవ్రత

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ వ్యాప్తంగా ఎండ తీవ్రత పెరిగింది. మహాశివరాత్రి పండుగ ఇంకా రాక ముందే ఎండలు మండుతున్నాయి. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ 36-38 డిగ్రీల మధ్య పగటిపూట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేటలో అత్యధికంగా 38.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. జగిత్యాల జిల్లా బీర్‌పూర్, నిర్మల్ జిల్లా కడ్డం పెద్దూర్, నిజామాబాద్ జిల్లా మక్లూర్‌లలో 38.1 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా భీమారం, నాగర్ కర్నూల్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

వైభవంగా కాకతీయుల వారసుడి కల్యాణం

- **నాగోడ్ యువరాణిని పెళ్లాడిన కమల్‌చంద్ర భంజ్ దేవ్**
- **2022లో మొదటిసారి ఓరుగల్లుకు వచ్చిన కమల్‌చంద్ర**

హనుమకొండ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కాకతీయుల రాజవంశంలో 22వ తరం వారసుడైన కమల్ చంద్ర భంజ్ దేవ్ కల్యాణం శుక్రవారం ఖజురహోలో అంగరంగ వైభవంగా జరిగింది. బస్తర్ మహరాజు అయిన భంజ్ దేవ్.. నాగోడ్ యువరాణి భువనేశ్వరిని వివాహమాడారు. ఈ వేడుకకు దేశంలోని వివిధ రాజవంశాల ప్రముఖులు హాజరయ్యారు. కల్యాణ వేడుకల్లో భాగంగా అక్కడి సంప్రదాయం ప్రకారం మాతా దంతేశ్వరి అమ్మవారికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మహిళా పోలీసు దళం తుపాకీ పేల్చి గౌరవ వందనం సమర్పించింది. ఇక కాకతీయ వారసుడి వివాహం కోసం ప్రత్యేకంగా మూడు విమానాలు, రెండు హెలీకాప్టర్లు ఏర్పాటు చేశారు. ఏనుగు అంబారీ, ఒంటెల ప్రదర్శన, గిరిజనుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారం రోజులుగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పేరొందిన కళాకారులు తమ ప్రదర్శనలు ఇచ్చారు. శనివారం వరంగల్‌కు చెందిన గజ్జెల రంజిత్ బృందం ఆధ్వర్యంలో పేరిణి నృత్యప్రదర్శన జరగనుండగా.. వరంగల్‌కు చెందిన చరిత్రకారుడు, టార్చ్ సంస్థ కార్యదర్శి అరవింద్ ఆర్యా ఈ వివాహ వేడుకల్లో పాల్గొంటున్నారు. 700 ఏళ్ల తర్వాత కాకతీయుల రాజవంశం నుంచి 22వ తరం వారసుడిగా తమ పూర్వీకులు ఏలిన ఓరుగల్లు గడ్డపై కమల్‌చంద్ర భంజ్ దేవ్ 2022 జూలై 7న మొదటిసారి అడుగుపెట్టారు. కాకతీయ వైభవ సప్తాహం ఉత్సవాల్లో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా ఆయన వచ్చారు. ఆయనకు ఓరుగల్లు వాసులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



పెళ్లికుమారుడు కమల్ చంద్ర భంజ్ దేవ్

బీటెక్.. హైటెక్!

(మొదటిపేజీ తరువాయి)

యూనివర్సిటీల్లో ప్రొఫెసర్లుగా సేవలందించవచ్చు. ఇలా ఇంజనీరింగ్ విద్యలో సమూల మార్పులు రాబోతున్నాయి. బీటెక్ పూర్తి చేసిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగం కల్పించాలన్న సీఎం రేవంత్ ఆదేశాలకనుగుణంగా బీటెక్ విద్యా విధానం వచ్చే విద్యా సంవత్సరం నుంచి మారబోతోంది. ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ ఉన్నత విద్యామండలి వివిధ రంగాల నిపుణులతో నియమించిన ఐదుగురు సభ్యుల కమిటీ తన నివేదిక శుక్రవారం సమర్పించింది. వీటిని వచ్చే విద్యా సంవత్సరం నుంచి యథాతథంగా అమలు చేయాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది.

మైనర్, ఆనర్స్ డిగ్రీ ప్రోగ్రాం..

బీటెక్‌లో ప్రతీ సెమిస్టర్‌కు 20 క్రెడిట్స్ చొప్పున ప్రస్తుతం నాలుగేళ్ల కాలానికి 160 క్రెడిట్స్ ఉన్నాయి. ఇక నుంచి అదనంగా మరో 20 క్రెడిట్స్ కేటాయించనున్నారు. దీనికోసం ప్రత్యేకంగా అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులకు 'మైనర్ డిగ్రీ, ఆనర్స్ డిగ్రీ' ప్రోగ్రాంను అమలు చేస్తారు. ఒక బ్రాంచ్ విద్యార్థులు ఇతర బ్రాంచ్‌ల సబ్జెక్టులను కూడా నేర్చుకునే అవకాశం కల్పించడం దీని ఉద్దేశం. ఉదాహరణకు.. కోర్ ఇంజనీరింగ్ కోర్సులుగా పేర్కొనబడే సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు.. సీఎస్ విద్యార్థులు చదివే ఎమర్జింగ్ టెక్నాలజీ (ఏఐ, ఎంఎల్, డేటా సైన్స్. వంటి)లో మైనర్ డిగ్రీ చేయడం తప్పనిసరి. వారంతా ఇందులోనూ అర్హత సాధించాల్సిందే. దీంతో కోర్ ఇంజనీరింగ్ విద్యార్థులకూ.. సీఎస్‌తో సమానంగా ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. దీని ద్వారా ప్రతీ ఏటా తగ్గిపోతున్న కోర్ ఇంజనీరింగ్ సీట్లను కాపాడుకోవడంతో పాటు.. సీఎస్‌తో పోలిస్తే తమకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయన్న ఆత్మన్యూనతా భావం విద్యార్థుల్లో దూరం అవుతుందని నిపుణుల కమిటీ తెలిపింది. అలాగే సీఎస్ చదువుతున్న వారు ఇతర సబ్జెక్టులు ఎంచుకోవచ్చు. విద్యార్థుల ఆసక్తి ఆధారంగా ఇతర కోర్సులను ఎంచుకునే స్వేచ్ఛ కూడా విద్యార్థులకు మైనర్ డిగ్రీతో లభించనుంది.

వేగంగా నేర్చుకునే వారి కోసం..

ప్రస్తుత ఇంజనీరింగ్‌లో ఉన్న 160 క్రెడిట్స్‌ను సెమిస్టర్ ప్రకారమే పూర్తిచేయాల్సి ఉంటుంది. అయితే దీనిని మూడేళ్లలోనే పూర్తి చేసే అవకాశం కూడా కొత్త విధానంలో ఉంది. వేగంగా నేర్చుకునే విద్యార్థులు ప్రతీ సెమిస్టర్‌లో మరుసటి సెమిస్టర్‌కు సంబంధించి ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ముందుగానే పూర్తి చేసే అవకాశముంటుంది. ఇలా నాలుగేళ్లలో 8 సెమిస్టర్ల 160 క్రెడిట్స్ కొత్తగా ప్రవేశపెట్టనున్న మైనర్ డిగ్రీ 20 క్రెడిట్స్ మూడేళ్లలో 6 సెమిస్టర్లలోనే పూర్తి చేసుకోవచ్చు. చివరి సంవత్సరం అంతా కాలేజీకి రావాల్సిన అవసరం లేకుండా పూర్తిస్థాయి ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఉద్యోగం చేసుకోవచ్చు. ప్రస్తుతం బీటెక్ చివరి సంవత్సరంలో విద్యార్థులు ఇంటర్న్‌షిప్ కోసం కొంత సమయం మాత్రమే కేటాయిస్తున్నారు. కనీసం ఏడాది పాటు పూర్తిస్థాయి ఇంటర్న్‌షిప్ చేయాలని కంపెనీలు కోరుతున్నాయి. నూతన విధానంతో వేగంగా నేర్చుకునే విద్యార్థులు మూడేళ్లలోనే డిగ్రీ పూర్తి చేసుకుని కంపెనీల్లో పూర్తిస్థాయి ఇంటర్న్‌షిప్ ఉద్యోగిగా చేరే అవకాశం లభించనుంది.

అన్ని వర్సిటీల్లో 'ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్..'

వర్సిటీల్లో బోధించే వారే కాకుండా.. కనీసం పదేళ్ల అనుభవమున్న వివిధ పారిశ్రామిక రంగాల నిపుణులనూ ప్రొఫెసర్లుగా నియమించుకోవచ్చని యూజీసీ చెబుతోంది. వీరిని 'ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్'గా అంటారు. అయితే ఈ దిశగా ఉస్మానియాతో పాటు పలు ప్రైవేటు వర్సిటీల్లోనే ఇతర రంగాల నిపుణులున్నారు. ఇక నుంచి అన్ని వర్సిటీల్లో ఇది తప్పనిసరి కానుంది. ఉదాహరణకు.. ఏఐ, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, రోబోటిక్స్ రంగాల్లోలో నిపుణుడిగా ఉన్న ఐటీ ఉద్యోగులను వర్సిటీలు ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్‌గా నియమించుకోవచ్చు. ఇంతవరకు బీటెక్ చివరి ఏడాదిలో రెండు పారిశ్రామిక సందర్శన (ఇండస్ట్రియల్ విజిట్)లు తప్పనిసరిగా ఉండగా.. దీనిని నాలుగుకు పెంచారు. అలాగే ఒక కంపెనీ ఇంటర్న్‌షిప్‌ను రెండుకు పెంచారు. థియరీతో పాటు ప్రాక్టికల్ అనుభవం అధికంగా ఉండాలన్న లక్ష్యంగా కొత్త విధానం అమలుచేయనున్నారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరంలో ఇండస్ట్రియల్ ప్రాజెక్టుల క్రెడిట్స్ తప్పనిసరి చేశారు. జాతీయ, అంతర్జాతీయ మార్పులను గమనించేందుకు యూనివర్సిటీలు, కాలేజీలు ఇతర రాష్ట్రాలతో పాటు విదేశీ వర్సిటీలతో ఒప్పందాలు, విద్యార్థుల మార్పుల కార్యక్రమాలు (స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం) చేసుకునేలా ఉన్నత విద్యామండలి మరింత ప్రోత్సాహం అందించనుంది.

అందరికీ ఉద్యోగావకాశాలే లక్ష్యం..

ఇంజనీరింగ్ కేవలం పట్టాల కోసమే కాకుండా.. ఉద్యోగాలు కల్పించేలా ఉండాలన్న సీఎం రేవంత్ ఆదేశాలకనుగుణంగా కొత్త విధానం తెస్తున్నామని నిపుణుల కమిటీకి నేతృత్వం వహించిన ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ చెప్పారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగావకాశాలు కల్పించడమే కొత్త విధానం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాగా, ఐదుగురు సభ్యుల ఈ కమిటీలో ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజీ డీన్ ఎ.కృష్ణయ్య, జేఎన్‌టీయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె.భాస్కర్, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) ఉపాధ్యక్షుడు సి.శేఖర్ రెడ్డి, నాస్కామ్ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ సీఈఓ శ్రీరాం బిరుదవోలు ఉన్నారు.

పాలేరు ఏరులో చచ్చిన కోళ్లు

నల్లగొండ జిల్లా పెద్దకాపర్తిలో

231 నాటు కోళ్లు మృతి



చనిపోయిన నాటుకోళ్లు (ఫైల్‌ఫొటో)

నేలకొండపల్లి, చిట్యాలరూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్ర జ్యోతి): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధి పైనంపల్లి వద్ద పాలేరు ఏరులో కోళ్ల కళేబరాలు కలకలం రేపాయి. శుక్రవారం ఏటి వైపు ఉన్న తమ పొలాలకు వెళ్లిన రైతులకు ఏరు నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్న కోళ్లు కనిపించడంతో బెంబేలెత్తిపోయారు. బర్డ్‌ఫ్లూతో కోళ్లు మృత్యువాత పడుతున్న తరుణంలో కోళ్ల కళేబరాలు దర్శనమివ్వడం గ్రామస్థులను ఆందోళనకు గురిచేసింది. పైనంపల్లిలో కోళ్లఫారాలు లేవు. మండల పరిధిలోనూ ఎక్కడా పెద్దగా కోళ్ల ఫారాలు లేకపోవడంతో పాలేరు ఏరుపైనున్న గ్రామాల్లో పౌల్ట్రీ ఫారాలున్న వారు చనిపోయిన కోళ్లను ఏరులో పారేసి ఉంటారని, అవే నీటిలో కొట్టుకొచ్చి ఉంటాయని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తిలో ఐదు రోజుల వ్యవధిలో 231 నాటుకోళ్లు మృతిచెందాయి. గ్రామానికి చెందిన నీలకంఠం లింగస్వామి పెంచుతున్న కోళ్లలో శుక్రవారం ఐదు మృతిచెందడంతో విషయం వెలుగుచూసింది. ఐదు రోజుల్లో ఈయన పెంచుతున్న 15 కోళ్లు మృతి చెందాయి. కోళ్ల ముక్కు నుంచి రక్తం కారినట్లు గుర్తించటంతో బర్డ్‌ఫ్లూ ఏమోనని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. గ్రామానికి చెందిన తోటకూరి లక్ష్మమ్మ, ఆమె కోడలు 210 నాటు కోళ్లను పెంచుతున్నారు. కొద్ది రోజులుగా కోళ్లు నీరసంగా ఉండగా దాణా, మందులు ఇచ్చినా ఫలితంలేక క్రమంగా అన్ని కోళ్లు మృతిచెందాయి. స్థానికంగా ఓ మహిళ పెంచుతున్న ఆరు కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ విషయమై చిట్యాల పశువైద్యాధికారి అభినవ్ మాట్లాడుతూ కోళ్లకు వ్యాధులు సోకినట్లు అనుమానాలుంటే వాటి నమూనాలను సేకరిస్తామని, కోళ్లను పెంచే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: N.Rahul Kumar. Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.